LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,218 | పేజీలు -12 | గురువారం - 03 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

## యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావు!


- యుద్ధభూమిలో ఎలాంటి సమస్యలకు పరిష్కారం లభించదని అన్ని రకాల యుద్ధాలు, వివాదాలను కేవలం చర్చలు మరియు దౌత్య మార్గాల (డిప్లొమసీ) ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.
- కిర్గిజిస్తాన్‌లో మంగళవారం జరిగిన షాంఘై సహకార ఎసంస్థ శిఖరాగ్ర సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు



యుద్ధభూమిలో ఎలాంటి సమస్యలకు పరిష్కారం లభించదని అన్ని రకాల యుద్ధాలు, వివాదాలను కేవలం చర్చలు మరియు దౌత్య మార్గాల మిగతా 2లో


## ఇది సాధారణ ఘటన కాదు: ప్రధాని బాలేంద్ర షా

- నేపాల్‌లోని భోటేకోషి-త్రిశూలి నదుల్లో వరదలు వచ్చి నేటికి ఏడు రోజులు పూర్తయింది.
- ఈ నేపథ్యంలో సహాయక చర్యలు, పునరావాసం, మృతదేహాల నిర్వహణకు సంబంధించిన వివరాలను ప్రధాన మంత్రి బాలేంద్ర షా మీడియాకు వివరించారు.



కఠ్మాండు: నేపాల్‌లోని భోటేకోషి-త్రిశూలి నదుల్లో వరదలు వచ్చి నేటికి ఏడు రోజులు పూర్తయింది. ఈ నేపథ్యంలో సహాయక చర్యలు, పునరావాసం, మిగతా 2లో

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా వంచనే



- రైతులు, నిరుద్యోగులకు ద్రోహం
- ఉద్యోగులు, విద్యార్థుల రోదన
- డిక్లరేషన్ల పేరుతో మోసం

రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకున్న వెయ్యి రోజుల పాలన ప్రజా పాలన కాదని, అది ముమ్మాటికీ ప్రజా వంచన పాలన అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గాంధీనగర్ పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను, గ్యారెంటీలను విస్మరించి రాష్ట్ర ప్రజలను దయనీయ స్థితిలోకి నెట్టారని విమర్శించారు. క్షేత్రస్థాయిలో ఈ రోజుల వెయ్యి పాలన ప్రజలకు ఏమి ఇచ్చిందో పరిశీలిస్తే నేడు తెలంగాణ అత్యంత ఆందోళనకరమైన, మిగతా 2లో

## హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ★ హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- ★ రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.
- ★ హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి 'నాలెడ్జ్ హబ్' (జ్ఞాన కేంద్రం)గా మార్చాలన్న రాష్ట్ర లక్ష్య సాధనలో ఇది ఒక కీలక ముందడుగు అని ముఖ్యమంత్రి ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.
- ★ హైదరాబాద్‌లోని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ఈ విషయాన్ని మంగళవారం ప్రకటించింది.
- ★ హార్వర్డ్ యూనివర్సిటీ మరియు దాని అనుబంధ విద్యా సంస్థలు కూడా తెలంగాణలో కొన్ని ప్రత్యేక విద్యా కార్యక్రమాలు, కోర్సులను అందించడానికి ఆసక్తి చూపుతున్నాయని ఆయన వెల్లడించారు.

**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కృషి విజయవంతం అవుతుంది**



హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. మిగతా 2లో

## చొక్కా పట్టుకుని కొట్టారు.. విజయసాయిపై సజ్జల దాడి నిజమే



- ❊ విజయసాయిరెడ్డిపై సజ్జల దాడి నిజమేనని ధ్రువీకరించిన కోటంరెడ్డి
- ❊ మంగళగిరి ప్లీనరీలో స్టేజీ పక్కన ఘటన జరిగిందని వెల్లడి
- ❊ చొక్కా పట్టుకుని సజ్జల కొట్టారని సంచలన విషయాల వెల్లడి
- ❊ ఈ దాడి గురించి జగన్‌కు తెలిసినా ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారని ఆరోపణ

తనపై భౌతిక దాడి జరిగిందంటూ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణలు నిజమేనని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధ్రువీకరించారు. 2022లో మంగళగిరిలో జరిగిన వైసీపీ ప్లీనరీ సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి తనపై దాడి చేశారని, ఈ విషయం అధినేత జగన్‌కు తెలిసినా ఆయన ప్రేక్షకపాత్ర వహించారని మిగతా 2లో

## ప్రపంచం తడబడుతున్నా.. భారత్ దూసుకెళ్తోంది

**తొలి త్రైమాసికంలో భారత్ జీడీపీ 7.8% వృద్ధి**

- వృద్ధి దేశ ఆర్థిక బలానికి నిదర్శనమన్న పవన్
- ప్రపంచ అనిశ్చితిపై భారత్ స్థైర్యం చాటిందని వెల్లడి
- మోదీ నాయకత్వాన్ని ప్రశంసించిన పవన్ కల్యాణ్
- డిజిటల్ రంగం, మౌలిక వసతుల్లో పురోగతి ఉందని వ్యాఖ్య



భారత్ జీడీపీ 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ ఆర్థిక స్థైర్యం, విశ్వాసానికి నిదర్శనమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మిగతా 2లో

## ఫీజు' బకాయిలు తక్షణం విడుదల చేయాలి



నంది ఎవరో, పంది ఎవరో ప్రజలకు తెలుసు

అసెంబ్లీని స్తంభింపజేస్తాంద

ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలలు గడుస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ఒక ప్రకటనలో మండిపడ్డారు.

ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలలు గడుస్తున్నా మిగతా 2లో

## పులివెందులలో జగన్ కు ఘనస్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు


**శ్రీ వైయస్ జగన్ పులివెందుల పర్యటన**

- రెండు రోజుల పర్యటన నిమిత్తం పులివెందుల చేరుకున్న జగన్
- తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన వైసీపీ అధినేత
- వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొననున్న జగన్



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ పులివెందుల పర్యటనలో భాగంగా భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిగతా 2లో

## ఇంత దౌర్జన్యమా? పుష్పశ్రీవాణి కన్నీళ్లు



- ❖ మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారు.
- ❖ గిరిజన మహిళ అని కూడా చూడకుండా చీర లాగి అనుచితంగా ప్రవర్తించారు. గిరిజన విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులు దౌర్జన్యానికి దిగారు.

మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారు. గిరిజన మహిళ అని కూడా చూడకుండా చీర లాగి అనుచితంగా ప్రవర్తించారు. మిగతా 2లో

## మూడు పోలవరాలు కట్టేంత మొత్తాన్ని పెన్షన్లకు ఖర్చు చేశాం

- ➤ ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమికి తిరుగులేదు.. అందుకే ఆ పార్టీ భయపడుతోంది: మొగల్తూరులో చంద్రబాబు
- ➤ ప్రజావేదిక సభలో చంద్రబాబు ప్రసంగం
- ➤ స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతో కోర్టుల్లో కేసులు వేస్తున్నారని ఆగ్రహం
- ➤ ఏకగ్రీవాలను ప్రభుత్వమే ప్రోత్సహించిందని వెల్లడి
- ➤ కానీ ఏకగ్రీవం అయితే టికెట్ ఇవ్వబోమని గొడ్డలి పార్టీ బెదిరిస్తోందని విమర్శలు
- ➤ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ఎన్డీఏ కూటమికి తిరుగులేదని, అందుకే 'గొడ్డలి పార్టీ' ఓటమి భయంతో వణికిపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.
- ➤ స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**మొగల్తూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం**




రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ఎన్డీఏ కూటమికి తిరుగులేదని, అందుకే 'గొడ్డలి పార్టీ' ఓటమి భయంతో వణికిపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరులో మంగళవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లబ్ధిదారులకు పింఛన్లు మిగతా 2లో

## ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలి



- ▸▸ వెయ్యి రోజుల పాలనలో ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు: మంత్రి పొన్నం
- ▸▸ సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మిగతా 2లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావు!

(దిప్లొమసీ) ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కిర్గిజిస్తాన్‌లో మంగళవారం జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారుమధ్యప్రాచ్యంలో సాగుతున్న యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన సరఫరాలు, పలు దేశాల ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా ప్రభావితమైన వేళ ఈ ప్రాంతీయ కూటమి సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమక్షంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని మనం ఒక్కటై గొంతు విప్పాలి అని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా ఉన్న అదే సభా ప్రాంగణంలో మోదీ వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి సంబంధించిన నిధుల సరఫరా, నియామకాలు, తీవ్రవాద వ్యాప్తి మరియు సురక్షిత స్థావరాలతో (ఝుటవ ష్తుజవఅం) కూడిన మొత్తం వ్యవస్థను మనం పూర్తిగా మట్టుబెట్టాలి అని పునరుద్ఘాటించారు. భారత్‌పై దాడులకు ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇచ్చే పాకిస్తాన్ విధానాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. గతేడాది జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పర్యాటకులపై జరిపిన దాడికి నిరసనగా భారత్ 'ఆపరేషన్ సింధూర్' ద్వారా తీవ్రమైన తిరుగుబాటు దాడులు చేసింది. భారతీయ క్రూయిజ్ క్షిపణులు మరియు డ్రోన్లు పాకిస్తాన్ భూభాగంలో ఉన్న ఉగ్రవాద శిక్షణ శిబిరాలను, సైనిక స్థావరాలను ధ్వంసం చేసిన విషయం విదితమేయుద్ధభూమిలో ఎలాంటి సమస్యలకు పరిష్కారం లభించదని అన్ని రకాల యుద్ధాలు, వివాదాలను కేవలం చర్చలు మరియు దౌత్య మార్గాల (దిప్లొమసీ) ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కిర్గిజిస్తాన్‌లో మంగళవారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ూజూ) శిఖరాగ్ర సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఇది సాధారణ ఘటన కాదు: ప్రధాని బాలేంద్ర షా

మృతదేహాల నిర్వహణకు సంబంధించిన వివరాలను ప్రధాన మంత్రి బాలేంద్ర షా మీడియాకు వివరించారు. టిబెట్ సరిహద్దులో బుధవారం సంభవించిన భీకర వరద సాధారణ సంఘటన కాదని, ఇది పూర్తిగా వాతావరణ మార్పుల వల్ల సంభవించినదని ఆయన పేర్కొన్నారు. ఒక సోషల్ మీడియాలో పోస్ట్‌లో ఆయన.. అంతర్జాతీయ స్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిమాలయ ప్రాంతంలో మంచు, హిమపాతం కారణంగా సంభవించిన అతిపెద్ద ప్రకృతి వైపరీత్యాల్లో ఇది ఒకటని ఆయన అభివర్ణించారు. కాగా జలవిద్యుత్ ప్రాజెక్టుల సొరంగాల్లో వందలాది మంది కార్మికులు చిక్కుకుని ఉండవచ్చనే అనుమానంతో రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం చేశారని ప్రధాని తెలిపారు. ఈ సహాయక చర్యల్లో కొందరు విదేశీ నిపుణులు కూడా భాగస్వాములవుతున్నారన్నారు. వరదల కారణంగా నేపాల్‌లో ఇప్పటివరకు 900 మందికి పైగా మరణించినట్లు అధికారికంగా నిర్ధారణ అయింది. సుమారు 4,000 మంది ఆచూకీ గల్లంతైంది. రసువాలో ఏర్పడిన ఒక హిమ సరస్సు పరిమాణం క్రమంగా పెరుగుతుండటంతో అధికారులు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వం ప్రస్తుతం సహాయక చర్యలపైనే పూర్తి దృష్టి సారించిందని ప్రధాన వెల్లడించారు. నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ మంగళవారం ఉదయం అందించిన సమాచారం ప్రకారం, భోటేకోషి వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య 987కి చేరింది. ఇంకా 3,916 మంది ఆచూకీ గల్లంతైనట్లు ప్రవక్త శాంతి మహత్ తెలిపారు. సోమవారం ఉదయం వరకు 2,500 మందికి పైగా గల్లంతయినట్లు చూపిన గణాంకాలు, మధ్యాహ్నానికి అకస్మాత్తుగా 4,200 దాటాయి. క్షేత్రస్థాయి నుంచి సమాచారం అందడంలో ఆలస్యం కావడం వల్లే ఈ హెచ్చుతగ్గులు ఏర్పడ్డాయని అధికారులు స్పష్టం చేశారు. మృతదేహాలు దొరికినప్పటికీ చాలా వరకు ఇంకా గుర్తింపు (సనాఖత్) కాలేదని, దీనివల్ల మృతులు మరియు గల్లంతైన వారి సంఖ్యలో కొన్నిసార్లు పునరావృతం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా వంచనే

దయనీయమైన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది అన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలు, గ్యారెంటీలలో ఇప్పటివరకు అమలైనవి ఎన్ని నెరవేర్చిన హామీలు ఏవి అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని నిలదీశారు. రుణమాఫీకి 40,000 కోట్లు అవసరమైతే కేవలం 18,000 కోట్లతో చేతులు దులుపుకున్నారని, రైతు భరోసాను 15,000 నుంచి 12,000 కు తగ్గించి బకాయిలు పెట్టారని మండిపడ్డారు. కౌలు రైతుల సమస్యలు పట్టించుకోలేదని, 500 ధాన్యం బోనస్ హామీ అమల్లోకి రాలేదని పేర్కొన్నారు. మొదటి 100 రోజుల్లో లక్షలాది ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 16,000 ఉద్యోగాలతో యువతను మోసం చేశారని రామచందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత స్కూటర్లు, మహిళలకు 2,500 సాయం, పసిడి హామీలు ఎటు పోయాయని ప్రశ్నించారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు, పెన్షన్లు ఇవ్వకపోగా, పీఆర్సీ అమలును నిర్లక్ష్యం చేశారన్నారు. సుమారు 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో పెట్టడంతో 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమం అన్నారు, ఎస్సీ డిక్లరేషన్ అన్నారు, రైతు డిక్లరేషన్ అన్నారు.. సమాజంలోని అన్ని వర్గాలకు కొండంత ఆశలు చూపించారు. ఆ డిక్లరేషన్లు, కమిట్‌మెంట్లు ఇప్పుడు ఎక్కడికి పోయాయని నిలదీశారు. ఈ 1,000 రోజుల్లో ప్రజలకు మీరు చెప్పింది 1,000 అబద్ధాలు మాత్రమే. ఇది ప్రజా పాలనః కాదు.. ముమ్మాటికీ ప్రజా వంచన పాలన అని అన్నారు. నగర ప్రజలను భయాందోళనలకు గురిచేయడానికి హైడ్రా, అనిశ్చితికి హిల్ట్, కొత్త పన్నుల వసూళ్లకు క్యూర్ తీసుకువచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరవైందని, ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఎమర్జెన్సీ వాతావరణాన్ని గుర్తు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకే నాణేనికి రెండు ముఖాలని అభివర్ణించిన ఆయన తమపై అక్రమ కేసులు పెట్టినా, జైళ్లకు పంపినా, అరెస్టులు చేసినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ దాడుల సంస్కృతికి భిన్నంగా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని, ప్రజలను ఏకం చేసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ నిరంతరం పోరాటం సాగిస్తుందని రామచందర్‌రావు స్పష్టం చేశారు.

## చొక్కా పట్టుకుని కొట్టారు.. విజయసాయిపై సజ్జల దాడి నిజమే

విజయసాయిరెడ్డి ఇటీవల ఓ బహిరంగ లేఖలో ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై సజ్జల నేరుగా స్పందించనప్పటికీ, అప్పట్లో వైసీపీలో ఉన్న కోటంరెడ్డి ఈ ఘటనపై స్పందించి కీలక విషయాలు బయటపెట్టారు. మంగళగిరి ప్లీనరీలో వేదికపై ఎవరితో మాట్లాడించాలనే అంశంపై విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిందని కోటంరెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే స్టేజీ పక్కన ఉన్న రెస్టరూమ్‌లోకి విజయసాయిరెడ్డిని తీసుకెళ్లిన సజ్జల, ఆయన చొక్కా పట్టుకుని కొట్టారని కోటంరెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అయితే, విజయసాయిరెడ్డి ఎందుకో తిరిగి దాడి చేయలేదని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనతో విజయసాయిరెడ్డి ఆరోపణలకు బలం చేకూరినట్లయింది. విలేకరుల సమావేశంలో మాట్లాడిన కోటంరెడ్డి, విజయసాయిరెడ్డి పేర్కొన్నట్లుగానే ఈ దాడి జరిగిందని స్పష్టం చేశారు. వైసీపీలో తనకు 72 అవమానాలు జరిగాయని విజయసాయిరెడ్డి చెబుతున్నారని, తనకు తెలిసి మరో అవమానం కూడా జరిగిందని కోటంరెడ్డి గుర్తుచేశారు. విజయసాయిరెడ్డి ఒకసారి తాళ్లపూడికి వచ్చినప్పుడు, కాకుపల్లి సెంటర్‌లో ఆయనకు వాహనాలతో ఘనస్వాగతం పలికారని, ఈ విషయం తెలుసుకున్న సజ్జల ఆయన్ను ఫోన్‌లో తీవ్ర పదజాలంతో దూషించారని కూడా కోటంరెడ్డి వివరించారు. ఈ పరిణామాలు పార్టీలో విజయసాయిరెడ్డి ప్రాధాన్యాన్ని తగ్గించేందుకు సజ్జల వర్గం ప్రయత్నించిందన్న వాదనలకు బలం చేకూరుస్తున్నాయి. 2019లో వైసీపీ తరపున నెల్లూరు రూరల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకత్వంతో విభేదించి 2023లో వైసీపీని వీడారు. అనంతరం టీడీపీలో చేరి, 2024 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. వైసీపీలో అంతర్గతంగా జరిగిన విషయాలు తెలిసిన వ్యక్తిగా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. విజయసాయిరెడ్డి లేఖతో మొదలైన ఈ వివాదం, కోటంరెడ్డి ధ్రువీకరణతో మరింత ముదిరి, వైసీపీ నాయకత్వాన్ని ఇరుకున పెట్టేలా మారింది.

# ఇంత దౌర్జన్యమా? పుష్పశ్రీవాణి కన్నీళ్లు

గిరిజన విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులు దౌర్జన్యానికి దిగారు. పోలీసుల వ్యవహరించిన తీరుపై మాజీ డిప్యూటీ సీఎం కన్నీరు పెట్టుకున్నారు. విశాఖ జిల్లా మారికవలస గురుకులం దగ్గర ఆందోళన కొనసాగుతోంది. తల్లిదండ్రులకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రులు పుష్పశ్రీవాణి, బాలరాజు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. పుష్పశ్రీవాణి, బాలరాజును అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శ్రీవాణి అరెస్టు సమయంలో మాజీ డిప్యూటీ సీఎం అనే గౌరవం లేకుండా పోలీసులు వ్యవహరించారు. వాహనం ఎక్కించే సమయంలో పోలీసులు.. చీర పట్టుకొని లాగారు. పోలీసులు తీరుపై పుష్పశ్రీవాణి మండిపడ్డారు. మర్యాద లేకుండా వ్యవహరించవద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ తరలింపు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని గిరిజన హాస్టల్ వద్ద నిరసనలు కొనసాగుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు వైఎస్సార్‌సీపీ నేతల మద్దతు ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ నేతలు కుంభా రవిబాబు, శోభా స్వాతి రోడ్డుపై బైఠాయించారు. గిరిజన హాస్టల్‌కు వచ్చే అన్ని మార్గాలో పోలీసులు బారికేడ్లు పెట్టి వాహనాలను అడ్డుకుంటున్నారు.

# ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలి

ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని.. ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంపై చర్చించినట్లు చెప్పారు. సామూహిక ఉత్సవాలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణేశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, చేనేత కండువాలు వాడాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితిని కోరామన్నారు. మట్టి వినాయకులను వాడి... పర్యావరణాన్ని కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాల సమయంలో మంచి వర్షాలు కురవాలని అన్ని ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు. వినాయక మండపాల్లో ఎల్‌నినో కష్టాల నుంచి గట్టెక్కించి.. మంచి వర్షాలు కురవాలని పూజలు చేయాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితికి ప్రభుత్వం నుంచి సూచించామన్నారు. కోర్టులను గౌరవిస్తూనే ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. వెయ్యి రోజుల పాలలో ఆర్టీసీలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇవాల బస్ భవన్?లో మీడియాతో మాట్లాడిన మంత్రి.. ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులకు సమ ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రయాణికులకు వసతులు, ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

# హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరించారు. ూదీూ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తోనూ సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపారు. **MIT**, అమెరికాలోని ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాలతోనూ చర్చలు ఫలప్రదమయ్యా యని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంయుక్త పరిశోధనలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఓ ప్రణాళిక రచిస్తున్నామని అన్నారు. ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ విద్యా శక్తికేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయనున్నాయి. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి 'నాలెడ్జ్ హబ్' (జ్ఞాన కేంద్రం)గా మార్చాలన్న రాష్ట్ర లక్ష్య సాధనలో ఇది ఒక కీలక ముందడుగు అని ముఖ్యమంత్రి ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ఈ విషయాన్ని మంగళవారం ప్రకటించింది. హార్వర్డ్ యూనివర్సిటీ మరియు దాని అనుబంధ విద్యా సంస్థలు కూడా తెలంగాణలో కొన్ని ప్రత్యేక విద్యా కార్యక్రమాలు, కోర్సులను అందించడానికి ఆసక్తి చూపుతున్నాయని ఆయన వెల్లడించారు. విద్యా కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు, ఉమ్మడి పరిశోధనలు, 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు మరియు వివిధ రంగాల నిపుణుల కోసం ప్రత్యేక కార్యక్రమాల ద్వారా, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి విద్యా కేంద్రంగా మార్చడంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కృషి విజయవంతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేయాలన్న మా లక్ష్యానికి ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థల మద్దతు లభించడం, అవి భాగస్వామ్యం వహించడానికి ముందుకు రావడం పట్ల నేను గర్వపడుతున్నాను మరియు సంతోషిస్తున్నాను," అని ముఖ్యమంత్రి అన్నారు. యువతకు నైపుణ్యాలు, క్రీడలు మరియు విద్యను అందించడం ద్వారా వారిని ఏ ప్రపంచ స్థాయి సవాలునైనా ఎదుర్కొనేలా అత్యుత్తమ అర్హత కలిగిన వారిగా తీర్చిదిద్దడమే తన ప్రధాన ఆశయం మరియు కృషి అని ఆయన పేర్కొన్నారు. గత నెలలో యూకే లో పర్యటించిన ముఖ్యమంత్రి నేతృత్వంలోని బృందం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, (లండన్), ఇంపీరియల్ కాలేజ్, లండన్ బిజినెస్ స్కూల్ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రతినిధులతో జరిపిన సమావేశాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. "అదేవిధంగా, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు ఇతర ప్రముఖ 'ఐవీ లీగ్' అలాగే అమెరికన్ విద్యాసంస్థలతో మా సమావేశాలు సానుకూలంగా సాగాయి. దీనివల్ల మన యువతకు ఇక్కడే హైదరాబాద్‌లో అటువంటి ప్రపంచ స్థాయి అత్యుత్తమ విద్యాసంస్థల నుండి విద్యను పొందే అవకాశం లభిస్తుంది," అని ఆయన అన్నారు. అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 24న యూకే నుండి తిరిగి వచ్చారు. అయితే, ఆయనతో వెళ్లిన ప్రతినిధి బృందం మాత్రం అమెరికా పర్యటనను కొనసాగించింది. ప్రముఖ విశ్వవిద్యాలయాలు మరియు క్రీడా అకాడమీలతో సహకారాన్ని పెంపొందించుకోవడం, అలాగే పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా యూకే మరియు అమెరికా దేశాలలో తన పర్యటన సాగిందని ఆయన పేర్కొన్నారు. డిసెంబర్ 7, 8 మరియు 9 తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్' కు పెట్టుబడిదారులను ఆహ్వానించడం కూడా ఈ పర్యటన ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెయ్యి రోజుల్లో తాను ఒక్క క్షణం కూడా విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తున్నానని ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి చెప్పారు. కానీ ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ ఈ వెయ్యి రోజుల్లో కనీసం ఒక్క గంటైనా పేదల కోసం పని చేశారా? అని ఆయన ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని మూసారాంబాగ్ హైలెవల్ వంతెనను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అనంతరం నిర్వహించిన సభలో కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల సొమ్ముతో ఫాంహౌస్‌లో పడుకుంటే సరిపోతుందా అని మండిపడ్డారు. తొమ్మిదిన్నరేళ్లపాటు సీఎంగా ఉన్న కేసీఆర్.. కొడుకు, అల్లుడు, కుటుంబ సభ్యులను మంత్రులు, ఎంపీలుగా చేసుకున్నారని విమర్శించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో తన కుటుంబం నుంచి ఒక్కరైనా ఉన్నారా అని నిలదీశారు. కేసీఆర్ పాలనలో కొందరు కలిసి రూ. లక్ష కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌కు ఈ వెయ్యి రోజుల్లో వేతనంగా రూ. 1.24 కోట్లు, వాహనాలు, సెక్యూరిటీ, ఇతర మౌలిక సదుపాయాల కోసం మరో రూ. 21 కోట్లు ఖర్చు చేశామని సీఎం వివరించారు.

# మూడు పోలవరాలు కట్టేంత మొత్తాన్ని పెన్షన్లకు ఖర్చు చేశాం

అందజేసి ప్రసంగించారు. చిత్తుచిత్తుగా ఓడిపోతామనే భయంతోనే గొడ్డలి పార్టీ కోర్టుల్లో కేసులు వేస్తూ ఎన్నికలను అడ్డుకోవాలని చూస్తోందని ఆరోపించారు. స్థానిక ప్రభుత్వాలు ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అవి లేకపోతే కేంద్రం నుంచి నిధులు కూడా రావని చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు సర్పంచులు, వార్డు సభ్యులు ఉండటం ప్రజాస్వామ్యానికి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో గొడవలు కాదని, ఐకమత్యమే ముఖ్యమని, అందుకే ఏకగ్రీవాలను తమ ప్రభుత్వం ప్రోత్సహించిందని గుర్తుచేశారు. కానీ గొడ్డలి పార్టీ నాయకులు మాత్రం ఏకగ్రీవం అయితే ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వమని బెదిరిస్తున్నారని విమర్శించారు. బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి తగ్గించిన ఆ పార్టీ, ఇప్పుడు తాము తిరిగి రిజర్వేషన్లు అమలు చేస్తుంటే కోర్టులకు వెళ్లి అడ్డుపడిందని మండిపడ్డారు. ఓటర్ల జాబితా సవరణ పూర్తయ్యే వరకు ఎన్నికలు వద్దంటూ కేసులు వేయడమే వారి ఓటమి భయానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆయారాం-గయారాం రాజకీయాలకు తెరదించుతూ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో చైర్మన్, మేయర్ల ఎన్నికను ప్రత్యక్ష పద్ధతిలో ఐదేళ్ల కాలానికి తాము తీసుకొచ్చామని వివరించారు. 31 ఏళ్ల క్రితం ఇదే రోజున తాను తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశానని గుర్తు చేసుకున్న చంద్రబాబు, అప్పటి నుంచి ప్రజా చైతన్యం కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తూనే ఉన్నానని తెలిపారు. 2019 తర్వాత విధ్వంసమైన రాష్ట్రాన్ని, మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని, కేంద్ర సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్‌గా సమర్థవంతమైన పాలన అందిస్తున్నామని చెప్పారు. కేవలం రెండేళ్లలో సంక్షేమం కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని, ఎన్టీఆర్ భరోసా కింద రూ.73,507 కోట్లను పేదలకు అందించామని తెలిపారు. బటన్ నొక్కడం కాదని, ఇంటింటికీ వెళ్లి గౌరవంగా పెన్షన్ అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని, డ్వాక్రా సంఘాలతో పొదుపు ఉద్యమానికి నాంది పలికి వారిని ఎంఎస్‌ఎంఈలుగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. దీపం 2.0 ద్వారా ఏటా మూడు ఉచిత సిలిండర్లు, స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. వడ్డెర్లకు మైనింగ్‌లో, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దశాబ్దాల కలకు సాకారం చేశామని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలోనూ తమ ప్రభుత్వం పరుగులు పెడుతోందని చంద్రబాబు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరవు నేలకు నీరందించామని, నల్లమల కొండల్లో సొరంగాలు తవ్వి మార్కాపురం చెన్నకేశవ స్వామి పాదాలకు శ్రీశైలం జలాలు చేర్చడం తన జీవితంలో మర్చిపోలేని అనుభూతినిచ్చిందని తెలిపారు. త్వరలో గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించి ఆ ప్రాంత చరిత్రను మార్చబోతున్నామని, నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి కష్టాలు తీరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇస్తుంటే, గొడ్డలి పార్టీ 350 కేసులు వేసి అడ్డుకుందని ఆరోపించారు. గత పాలకులు పరిశ్రమలను తరిమికొట్టి యువత భవిష్యత్తును నాశనం చేశారని, అందుకే తాము పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని చెప్పారు. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించి, ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, గొడ్డలి పార్టీ లాంటి కలుషిత రాజకీయాలను ప్రజలు కడిగేయాలని ఆయన పిలుపునిచ్చారు. 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నోసార్లు నరసాపురం వచ్చానని.. అనేక పాలనా సంస్కరణలకు నాంది పలికామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మొగల్తూరులో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదిక సభలో సీఎం మాట్లాడుతూ.. తనకు మొగల్తూరు కొత్తేమీ కాదన్నారు. ప్రజా కార్యక్రమాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కోలుకోలేని విధ్వంసం జరిగిందని విమర్శించారు. అటువంటి పరిస్థితి నుంచి 94 శాతం సీట్లలో, 54 శాతం ఓట్లతో కూటమిని ప్రజలు గెలిపించారని అన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి డ్వాక్రా సంఘాలను స్థాపించామని సీఎం తెలిపారు. తన తల్లికి వచ్చిన కష్టం ఎవరికీ రాకూడదని దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. ప్రస్తుతం మగవారితో సమానంగా ఆడవారు ఎదిగారని అన్నారు. భవిష్యత్తులో మగవారిని మించిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెప్పుకొచ్చారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు ఇస్తూ ఆదుకుంటున్నామన్నారు. దేశంలో నాలుగు వేలు, ఆరువేలు, పదివేలు, పదిహేను వేలు పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఏపీనే అని అన్నారు. ఇప్పటి వరకూ 75 వేల 503 కోట్ల రూపాయలను పెన్షన్లు ఇచ్చామని.. ఆ డబ్బుతో మూడు పోలవరం ప్రాజెక్టులు కట్టవచ్చన్నారు. ఆర్థిక అసమానతలు పోవాలని.. అందరికీ సంక్షేమం అందాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. కొన్ని రోజుల్లో ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయని.. వాటిని మహిళలు నడపాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. డ్వాక్రా ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అయ్యేలా చూస్తామని చెప్పారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఆర్థిక సహాయాన్ని ఇవ్వడాన్ని తానే ప్రారంభించానని తెలిపారు. ఎలాంటి మంచి పనులు చేసినా అడ్డుపడుతున్నారని ప్రతిపక్షంపై మండిపడ్డారు. ఏజెన్సీలోని పిల్లలకు మెరుగైన విద్య అందిస్తే, ప్రపంచంలోనే మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. వాటన్నింటికీ గొడ్డలి పార్టీ అడ్డుపడుతోందని విమర్శించారు. 'ఎంత అడ్డుపడినా నా ఆశయాన్ని ఆపలేరు' అని స్పష్టం చేశారు. డీఎస్సీని అడ్డుకోవడానికి 350 పిటిషన్లు వేశారని.. పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తే, కోడిగుడ్డుకు ఈకలు పీకుతున్నట్లు వ్యవహరిస్తున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రపంచం తడబడుతున్నా.. భారత్ దూసుకెళ్తోంది

ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, భౌగోళిక ఉద్రిక్తతలు, చమురు ధరల్లో హెచ్చుతగ్గులు, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు కొనసాగుతున్నా భారత్ తన బలాన్ని చాటుకుందని పేర్కొన్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ మంగళవారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. జీడీపీ వృద్ధి కేవలం ఒక సంఖ్య కాదని, దేశ ప్రజల సమష్టి శక్తిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో సవాళ్లను అవకాశాలుగా మార్చుకుంటూ దేశం ముందుకు సాగుతోందన్నారు. 2014 నుంచి భారత్ ఆర్థికంగా మరింత బలపడిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. స్వయం సమృద్ధి, డిజిటల్ రంగం, మౌలిక వసతుల అభివృద్ధిలో గణనీయమైన మార్పులు వచ్చాయని తెలిపారు. యువత పెద్ద కలలు కనడంతో పాటు ఆవిష్కరణలు, వ్యాపారాలు, సాంకేతిక రంగంలో ముందుకు సాగేందుకు అవకాశాలు పెరిగాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు ఉన్నా భారత్ అభివృద్ధి పథంలో కొనసాగుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచ వేదికపై దేశానికి విశ్వసనీయత, ప్రాధాన్యం పెరిగిందని పేర్కొన్నారు. బలమైన, స్వయం సమృద్ధి, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనే దేశంగా 'వికసిత్ భారత్' దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు.. దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమవుతుందన్న గాంధీజీ మాటలను ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి చేతల్లో చూపిస్తున్నారు. గోదావరి తీర ప్రాంతంలోని గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఇప్పటికే ఏపీపీసీబీ ద్వారా రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించిన పవన్.. ఇప్పుడు మరో రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. మొత్తం నిధులలో రూ.90 కోట్ల నిధులను పంచాయతీరాజ్ శాఖ మంజూరు చేయగా, రూ.10 కోట్లను ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి మంజూరు చేయించారు. ఈ నిధులను గోదావరి తీర ప్రాంతంలోని ఏడు నియోజకవర్గాల అభివృద్ధికి కేటాయించనున్నారు. మొత్తం రూ.100 కోట్లలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రూ.90 కోట్లను కేటాయించనున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ తెలిపారు. మిగిలిన రూ.10 కోట్లలతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలను కల్పిస్తామని ఆయన తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు చరిత్ర చాలా స్పష్టం.. శిలాఫలకం మాత్రమే మీది.. సంకల్పం, సమగ్ర నిర్మాణం వైఎస్సార్ గారిది.. కీలక జంట సొరంగాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.. ఇప్పుడు జరుగుతున్నది మీ క్రెడిట్ చోరీ' అంటూ సీఎం చంద్రబాబుపై ధ్వజమెత్తారు. మీరు, మీ అనుకూల మీడియా ఎంతగా చరిత్రను వక్రీకరించినా వాస్తవాలు మారవు.. మీ మీడియాలో మీకు భజన చేయించుకున్నంత మాత్రాన నిజాలను దాచలేరంటూ సీఎం చంద్రబాబుకు చురకలంటించారు. నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రచార ఆర్భాటాన్ని పక్కన పెట్టి.. నల్లమలసాగర్‌ను నింపి.. రైతులకు సాగునీరు, ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు రక్షిత మంచినీరు అందించాలని హితవు పలికారు. పెద్దదోర్నాల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# పులివెందులలో జగన్ కు ఘనస్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు

ప్రజలు వైయస్ జగన్ ను కలిశారువైసీపీ అధినేత జగన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం పులివెందులకు చేరుకున్నారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో సాగనున్న ఈ పర్యటనలో భాగంగా ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు ఆయన పులివెందుల చేరుకోగా... హెలిప్యాడ్ వద్ద పార్టీ నాయకులు, స్థానిక శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా జగన్ భాకరాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహించారు. సొంత నియోజకవర్గం పులివెందులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ రాత్రికి ఆయన పులివెందులలోని తన స్వగృహంలోనే బస చేయనున్నారురేపు ఉదయం 7.45 గంటలకు జగన్ ఇడుపులపాయకు బయల్దేరి వెళతారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, నివాళులు అర్పిస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన తాడేపల్లికి తిరుగు ప్రయాణం కానున్నారు. భాకరాపురం క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్నారు. క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు. రాత్రికి పులివెందులలోని తన నివాసంలో బసచేస్తారు. రెండో తేదీ ఉదయం 7.45కు ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ వైఎస్సార్ ఘాట్ వద్ద తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పిస్తారు. అనంతరం వైఎస్ జగన్ అక్కడి నుంచి తిరుగు ప్రయాణమవుతారు. ఇప్పుడు తెలుగుదేశం, వైసీపీల మధ్య తీవ్ర రాజకీయ వివాదానికి కేంద్రంగా మారింది. మంత్రి నారా లోకేశ్.. వైసీపీ అధినేత జగన్ ను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు చేశారు. ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడం తెలిసిందే. నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో, "ఆ విజువల్స్‌ను దగ్గరగా చూడండి" అంటూ కొన్ని ఫోటోలను పోస్ట్ చేశారు. "2024లో వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు. నీళ్లు లేని ఒక నీటిపారుదల ప్రాజెక్టును ప్రారంభించారు. ఇలాంటి ఫేక్ ప్రారంభోత్సవం వైసీపీకే సాధ్యం!" అని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం 2024 మార్చిలో సొరంగాలు పూర్తి చేసిన సందర్భంగా నీటి ప్రవాహం లేకుండానే ప్రారంభోత్సవం జరిపిందని, ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం నిజంగా నీటిని విడుదల చేసిందని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. కాగా, జగన్ నిన్న ఒక సుదీర్ఘ పోస్ట్‌లో వెలిగొండ ప్రాజెక్టు ఘనత తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డిది, తన ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కీలకమైన సొరంగాల పనులను తమ ప్రభుత్వమే పూర్తి చేసిందని, టీడీపీ హయాంలో పనులు నెమ్మదిగా సాగాయని విమర్శించారు. ఈ పోస్టుకు కౌంటర్‌గానే లోకేశ్ తాజా విమర్శలు చేశారు. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించి, నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలను విడుదల చేశారు. తొలి విడతగా 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయడంతో, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు చెందిన సుమారు 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. ఆంధ్రప్రదేశ్ వైద్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ఆసియాలోనే ప్రసిద్ధి గాంచిన ఏఐజీ (ఏఐజీ) హాస్పిటల్స్ ఇప్పుడు విశాఖపట్నంలో కొలువుదీరనుంది.

# ఫీజు' బకాయిలు తక్షణం విడుదల చేయాలి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీశ్‌రావు ఒక ప్రకటనలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గత రెండున్నరేళ్లుగా నిధులు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో 960గా ఉన్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సంఖ్య ప్రస్తుతం 650కి పడిపోయిందని, ఇప్పటికే సుమారు 310 కళాశాలలు మూతపడ్డాయని తెలిపారు. అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బందికి 5 నుంచి 10 నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ డిగ్రీ ఞ పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు తమను కలసి వినతిపత్రం అందజేశారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆయన హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు, కరోనా కష్టకాలంలోనూ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆపలేదని, తొమ్మిదిన్నరేళ్లలో రూ.19,500 కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో పాత బకాయిలు పూర్తిగా చెల్లిస్తామని చెప్పి మూడు బడ్జెట్లు మారినా ఇప్పటికీ దాదాపు రూ.10,000 కోట్ల బకాయిలు పెండింగ్‌లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, ప్రతీ విద్యాసంవత్సరం నిర్ణీత గడువులోగా నిధులు విడుదల చేసేలా శాశ్వత విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల చేయకపోతే వచ్చే అసెంబ్లీ సమావేశాలను స్తంభింపజేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. 'రేవంత్‌రెడ్డీ.. ఎవరు మాట ఇచ్చి నిలబెట్టుకున్నారో, ఎవరు నమ్మించి నయవంచన చేశారో రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. నువ్వు మాట్లాడిన నంది ఎవరో.. పంది ఎవరో వారికి తెలుసు.. నువ్వు అన్న మాటలకు సమాధానం నీ వెయ్యి రోజుల పాలనే తేటతెల్లం' అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మైక్ దొరికిన ప్రతిసారీ కేసీఆర్‌పై అక్కసు వెళ్లగక్కడం దుర్మార్గం అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పదేండ్లపాటు సాగునీరు, నిరంతర విద్యుత్, రైతుబంధు, సంక్షేమం, సమగ్ర మౌలిక వసతులతో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు కేసీఆర్ లాంటి మహానేతపై నోరుపారేసుకోవడం సీఎం రేవంత్‌కు సులభమే కావచ్చు, కానీ ఆయనలా తెలంగాణ కోసం నిబద్ధతతో పనిచేయడం, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడుపడం వెయ్యి జన్మలెత్తినా అతడి వల్ల కాదని తేల్చిచెప్పారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

## బీజేపీ కార్యాలయాలు, నాయకులపై దాడులను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే

నల్గొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్రెడ్డి నివాసంపై దాడి హేయమైన చర్య



**అదిలాబాద్ సెప్టెంబర్ 2 (లోకల్ గైడ్):** ప్రజాస్వామ్యంలో రాజకీయ భేదాభిప్రాయాలు సహజమేనని, అయి తే రాజకీయ ప్రత్యర్థుల కార్యాలయాలపై దాడులు చేయడం, ఆస్తులను ధ్వంసం చేయడం, వ్యక్తులపై దాడులకు పాల్ప డటం, మహనీయుల చిత్రాలను అవమానించడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ అన్నా రు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాల యం, నల్గొండ జిల్లా బీజేపీ కార్యాల యం, నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ ఘట నలపై సమగ్రంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ నేతల అరెస్టులు ఖండనీయం

దాడులకు గురైన బీజేపీ నాయకులు, కార్యకర్తలకు సంఘీభావం, మద్దతు తెలిపేందుకు వెళ్లేందుకు సిద్ధమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి, ఎమ్మె ల్సీ అంజిరెడ్డి తదితర నాయకులను అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నా మని పాయల్ శంకర్ అన్నా రు. దాడులకు గురైన తమ పార్టీ నా యకులు, కార్యకర్తలకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న నాయకులను ఆ రెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమే. అసలు దాడులకుపాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, బాధితులకు మద్దతుగా నిలిచేందుకు వెళ్తున్న బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం సరికాదు అని పాయల్ శంకర్ అన్నారు. ఈ నేపథ్యంలో మంగళ వారం సాయంత్రం డీజీపీ కార్యాలయానికి వెళ్లి, రాష్ట్ర బీజేపీ నాయకులతో కలిసి జరిగిన ఘటనలపై సమగ్ర దర్యాప్తు జరి పి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ డీజీపీకి వినతిపత్రం అందించినట్లు పాయల్ శంకర్ తెలిపారు. న ల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంపై ను మారు 50 మంది దాడికి పాల్పడినట్లు, అలాగే జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై దాడి చేసి వస్తువు లను ధ్వంసం చేసినట్లు, ఆయన తల్లిపై దాడి చేసి గాయపరిచినట్లు వచ్చిన ఆరోపణలపై ప్రత్యేకంగా దర్యాప్తు చేయాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా సంత్ రవిదాస్ జీ చిత్రాన్ని అవ మానించిన ఘటనపై కూడా ప్రత్యేక దర్యాప్తు జరిపి, దర్యాప్తులో నేరం నిర్ధారణ అయితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానమే. రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలి. దాడులకు పాల్పడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి.. బీజేపీ నాయకులు, కార్యకర్తలకు తగిన భద్రత కల్పించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా నిలుస్తుంది. అని పాయల్ శంకర్ స్పష్టం చేశారు.

## సం త్ సిరువమని గురు రవిదాస్ మహారాజుని కాంగ్రెస్ గుండాలు అవమానించడం హేయమైన చర్య.....

బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ కిరణ్



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :** బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాంతి కిరణ్ సూచన ప్రకారం నిన్న (31/08/26) వ తేదీ శ్రీ సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ గారి చిత్రపటంపై కాంగ్రెస్ గుండాలు నల్ల రంగు పూయడం అత్యంత దారుణమైన దుచ్చర్య. బీజేపీ కార్యాలయం వద్ద సంత్ గురు రవిదాస్ మహారాజ్ గారి చిత్రపటాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించేలా నల్ల రంగు పూసిన ఘటనను బీజేపీ ఎస్సీ మోర్చా తెలంగాణ తీవ్రంగా ఖండిస్తోంది.సంత్ గురు రవిదాస్ మహారాజ్ గారు సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువలకు ప్రతీక. ఆయనను అవమానించే చర్యలు యావత్ తెలంగాణ ఎస్సీ సమాజం యొక్క మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసాయి. ఈ ఘటనకు పాల్పడిన యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి ఎస్సీ/ఎస్టీ (అట్రాసిటీస్) చట్టంలోని నిబంధనతో సహా కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ తో రేపు అనగా 02/09/26 వ తేదీన తెలంగాణ అన్ని జిల్లాల్లో రోడ్డు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునివ్వడం జరిగింది! ఈ కార్యక్రమం బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో జరుగుతుంది! ఈ కార్యక్రమంలో రాష్ట్ర పదాధికారులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్స్ కో కన్వీనర్స్, ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలని మనవి! మీరు చేసిన నిరసన కార్యక్రమ ఫోటోలను తప్పనిసరిగా రాష్ట్ర కార్యాలయానికి పంపించాలి! సోషల్ మీడియాలో విస్తృతంగా ఈ కార్యక్రమం కోసం ప్రచారం చేయాలి మీ మీ జిల్లాల్లో ఉన్న మోచి సమాజం వారిని, బిజెపి నాయకులను ఈ నిరసనల్లో భాగస్వామ్యం చేయాలి! ధన్యవాదములు! బిజెపి ఎస్సీ మోర్చా డిమాండ్స్ బాధ్యులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి ఎస్సీ సమాజం ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి! ఎస్సీ సమాజ ఆత్మగౌరవాన్ని అవమానించే చర్యలను బిజెపి ఎస్సీ మోర్చా సహించేది లేదు! బిజెపి కార్యాలయం పై యువజన కాంగ్రెస్ గూండాగిరిని తీవ్రమైన దుశ్చర్యగా పరిగణిస్తుంది.

## ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర.. మహానేత వైఎస్సార్

ఆమనగల్లు లో ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి

సంక్షేమ పాలనకు వైఎస్సార్ ప్రతీక.. ఆయన ఆశయాలే కాంగ్రెస్‌కు మార్గదర్శకం



**లోకల్ గైడ్ఆమనగల్లు, సెప్టెంబర్ 2 :** పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. వైఎస్సార్ 17వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఆమనగల్లులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.

కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహానేతను స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల మనసుల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ముఖ్యంగా రైతులు, పేదల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు.

ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పనిచేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, సీనియర్ నాయకులు దావా ధనుంజయ, కొండల్‌రెడ్డి, దాస్ నాయక్, కాలే మల్లయ్య, ఖాదర్ ఖాద్రి, గాజుల శ్రీను, ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, శేఖర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, నాయకులు బాబా, అండేకర్ రాజు, రహీం, కరీం, మల్లేష్ నాయక్, వస్పుల శ్రీకాంత్, ఎండీ ఫరీద్, దేవరశెట్టి మహేష్, శ్రీధర్ నాయక్, గోపాల్ నాయక్, నాజర్, మహేష్, దుద్దు కృష్ణయాదవ్, బొబ్బిలి, హరిలాల్, పూసల పరమేష్, అంజాత్ తదితరులు పాల్గొన్నారు.

# అడవుల్లో చెట్లను రంపంతో కోసి..

టేకు దుంగలను ఇతర ప్రాంతాలకు తరలించిన స్మగ్లర్లు..

కవ్వాల సెక్షన్ బంగారుతాండ అడవుల్లో ఘటన..

విచారించిన రాష్ట్ర అటవీ శాఖ విజిలెన్స్ బృందం..

కవ్వాల సెక్షనులోని బంగారుతాండ అడవుల్లో ఘటన..

విచారించిన రాష్ట్ర అటవీ విజిలెన్స్ బృందం..

నాలుగు టేకు చెట్లను రంపంతో కోసి.దుంగల తరలింపు..

రూ.1.2 లక్షల కలప..

టేకు దుంగలను ఇతర ప్రాంతాలకు తరలించిన స్మగ్లర్లు..



**ఆదిలాబాద్ సెప్టెంబర్ 2 (లోకల్ గైడ్):** కవ్వాల అడవుల్లో కలప స్మగ్లర్లు రంపంతో 4 టేకు చెట్లను కోసి, దుంగలుగా తయారు చేసి ఇతర ప్రాంతాలకు తరలించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర అటవీశాఖ విజిలెన్స్ బృందం మంగళవారం మధ్యాహ్నం ఆ ప్రాంతానికి వచ్చి విచారించారు. ఉమ్మడి జిల్లాలోని కవ్వాల టైగర్ రిజర్వ్, జన్నారం అటవీ డివిజనల్, ఇందనపల్లి రేంజు, కవ్వాల ఫారెస్ట్ సెక్షను బంగారుతాండ ఫారెస్ట్ బీటు అడవుల్లో 4 టేకు చెట్లనురంపంతో స్మగ్లర్లు కోసివేశారు. కవ్వాల అడవుల్లో కలప స్మగర్లు రంపంతో 4 టేకు చెట్లను కోసి, దుంగలుగా తయారు చేసి ఇతర ప్రాంతాలకు తరలించారు.ఆ కలప విలువ రూ.ఒక లక్ష 20వేల వరకు ఉంటు ందని ఓ ఆటవీ అధికారి చెప్పారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర అటవీశాఖ విజిలెన్స్ బృందం మంగళవారం మధ్యాహ్నం ఆ ప్రాంతానికి వచ్చి విచారించారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని కవ్వాల టైగర్ రిజర్వ్, జన్నారం అటవీ డివిజనల్, ఇందనపల్లి రేంజు, కవ్వాల ఫారెస్ట్ సెక్షనులోని బంగారు తాండ ఫారెస్ట్ బీటు అడవుల్లో 4 టేకు చెట్లను రంపముతో స్మగ్లర్లు కోసివేశారు. ఆ తర్వాత రంపంతో దుంగలుగా తయారు చేసి స్మగ్లర్లు ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకున్నారు. ఈ వ్యవహారాన్ని రాష్ట్ర అటవీ శాఖ విజిలెన్స్ ఉన్నతాధికారులకు ఓ ఆపరిచితుడు ఫిర్యాదు చేయడంతో రాష్ట్ర ఆటవీశాఖ విజిలెన్స్ డీఎఫ్ఎ శివయ్య ఆదేశాల మేరకు హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఆటవీ శాఖ విజిలెన్స్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మురళిమనోహర్ బృందం మంగళవారం అడవుల్లోకి వచ్చి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆ విజిలెన్స్ రేంజర్ సాయం త్రం మాట్లాడుతూ.. అడవుల్లోకి వెళ్లి విచార ణ జరిపిన్నారు. 4 దృఢమైన టేకు చెట్లను రంపంతో కోసి, దుంగలుగా తయారుచేసి ఇతర ప్రాంతాలకు తరలించినట్లు గుర్తించా మని ఆయన తెలిపారు. ఆ కలప విలువ రూ. 1.2 లక్షలు ఉంటుందని ఆయన చెప్పారు. ఆ ఘటన విచారణ నివేదికనుఅడవుల్లో కోసిన చెట్టు కొలతలు తీస్తున్న విజిలెన్స్ బృందం ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆ టేకు కలప విలువ సుమారు రూ.ఒక లక్ష వరకు ఉంటుందని జన్నారం ఎఫ్ఎర్, ఇందనపల్లి ఇన్చార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాబా ఖాదర్ వలీ సాయంత్రం తెలిపారు. ఈ ఘటనపై స్థానిక ఎస్టీఓ రామ్మోహన్ ను సంప్రదించగా, విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఆటవీ అధికార్ల నిర్లక్ష్యం....



అటవీశాఖ కొందరి అధికార్ల నిర్లక్ష్యంలోని బంగారుతాండ అడవుల్లో కొందరు కలప స్మగ్లర్లు నాలుగు టేకు చెట్లను రంపంతో కోసి, దుంగలుగా తయారుచేసి, ఇతర ప్రాం తాలకు తరలించి సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే కలప స్మగ్లర్లు టేకు చెట్లను రంపంతో కోసి వేస్తూ తరలిస్తూ సొమ్ము చేసుకున్నారనే బోగట్ట కొంతమంది ఆటవీ అధికారులు స్మగర్లతో మిలాఖత్ కావడంతోనే విలువైన టేకు చెట్లను రంపముతో కోసి వేస్తూ, దుంగలుగా తయారు చేసుకొని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ డబ్బులు గడిస్తూ విలాసాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. అపరిచితులు రాష్ట్ర ఆటవీ శాఖ విజిలెన్స్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, ఆ విజిలెన్సబృందం అధికారులు ఇక్కడికి వచ్చి విచారణ జరిపేంతవరకు ఘటన ఇక్కడి అటవీశాఖ ఉన్నతాధికారులకు తెలియక పోవడం శోచనీయం.ఆటవీ శాఖ ఉన్నతాధి కారులు తీరుపై ఈ మధ్యకాలంలో పలు నిమ ర్శలు వస్తున్నాయి. ఈ వ్యవహారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది

## వాగ్దానాలను నెరవేరుస్తూ సంక్షేమం, అభివృద్ధిలో ముందుకు సాగుతున్న ప్రజాప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రో జుల పాలన అత్యంత అద్భుతం

మాజీ ఎంపీ సోయం బాపూ రావు

**అదిలాబాద్ , సెప్టెం బర్ 2, (లోకల్ గైడ్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రాష్ట్రంలోని పేదలు, రైతులు, మహిళలు, యువత, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూ రావు అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన అనే క హామీలు అమలు కాలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళు ,, రైతుల సంక్షేమం, నిరుద్యోగ భృతి వంటి అంశాల్లో ప్రజలను బీ ఆర్ ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. అందుకే ప్రజలు బీఆర్ఎస్ ను తిరస్కరించి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అవకాశం కల్పించారని తెలిపారు. కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళల సాధికారత, విద్య, గృహ నిర్మాణం వంటి రంగాలకు అత్యంత ప్రాధా న్యత ఇస్తోం దీని సోయం బాపూరావు పేర్కొన్నారు. సొంత ఇళ్లులేని నిరుపేద కుటుంబాలకు అండగాని లుస్తూ, ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమా రు 4.5 లక్షల ఇళ్లను మం జూరు చేసిందని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డుల సమస్య ను పరిష్కరిస్తూ, అర్హులైన పేద కుటుంబాలకు పెద్ద ఎత్తున కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని చెప్పారు. రైతుల సంక్షేమానికి అత్యం త ప్రాధాన్యత ఇస్తూ, అర్హులైన రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ అమలు చేసి రైతులకు ఆర్థిక భరోసా కల్పించామని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, రైతు భరోసా తదితర కార్యక్ర మాలకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించిందన్నారు.మహిళలకు ఆర్థిక స్వావలంబన, ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిం చేందుకు మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం దేశంలోనే ఆదర్శంగా నిలిచిం దని సోయం బాపూ రావు అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల పై విద్యుత్ భారం తగ్గించేందుకు 200 యూనిట్ల వరకు ఉచి త విద్యుత్ అందిస్తూ ప్రజల ఇళ్లలో వెలుగులు నింపు తున్నామని తెలి పారు, మహిళలు, పేద కుటుంబాలకు ఉపశమనం కల్పించేలా గ్యా స్ సిలిండర్ను సబ్సి డీపై రూ.500కే అందించే పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. పేద ప్రజలు కూడా నాణ్య మైన ఆహారం తీసుకోవాలనే లక్ష్యంతో అర్హులైనకు టుంబాలకు ఉచితంగా సన్న బియ్యం అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంద న్నారు. విద్యా రంగంలో ప్రభుత్వం చేపడు తున్న సంస్కరణలు, ప్రత్యే క కార్యక్రమాల ఫలితంగా తెలంగాణ విద్యాశాఖ జాతీయ స్థాయిలో మెరుగైన స్థానానికి చేరుకుందని సోయం బాపూరావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నప్పటికీ రైతు లు, మహిళలు, యువత, పేదలు, బల హీన వర్గాల సంక్షేమం విష యంలో రాజీ పడకుండా ముందుకు సాగుతోందని సోయం బాపూ రావు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు కేవలం అసత్య ప్రచా రాలు మాత్రమేనని ఆయన కొట్టిపారేశారు. బీ ఆర్ ఎస్, బీజేపీ నాయ కులు ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు వాటిని నమ్మే పరిస్థితి లో లేరని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల ఆశీర్వాదంతోకాంగ్రెస్ ప్రభుత్వం మరింత బలంగా ముందుకు సాగు తుందని, మరో రెండు పర్యా యాలు కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వమే అధికారంలో ఉండటం ఖాయమని సోయం బాపూరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మాజీ డీసీసీ బీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతి నిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి, ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్, మాజీ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, మాజీ జెడ్పీటీసీ గణేష్ రెడ్డి, ఎస్సీ సెల్ చైర్మన్ పరమేశ్వ ర్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు మునిగేల సర్సింగ్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు బండి దేవదాస్ చారి, అక్తర్ అలీ, లక్ష్మారెడ్డి, ధర్మపురి చంద్రశేఖర్, మందా కిని, ఓబీసీసెల్ జిల్లా అధ్య క్షులు అంబకంటి ఆశోక్, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి హిమాభిషేక్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీలు ఇమ్రాన్ బేగ్, సి రాజ్, కాడే సంతోష్, సమో సాలు ఆదిలాబాద్ రూరల్ మండల అధ్యక్షుడు వెంకట్ సిరికొండ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ లో నర్సరీ నారుతో.. రైతులు తస్మాత్ జాగ్రత్త..!

మొక్క నారు మాటున లాభాల దందా..!

నర్సరీలు పదులు, పర్యవేక్షణ పది..

**నిర్మల్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :** వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న రైతులు నర్సరీ నారు విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. నిర్మల్ జిల్లా పరిధిలోని నిర్మల్ ,భైంసా, ఖానాపూర్, నర్సాపూర్ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా నర్సరీలు వెలుస్తుండగా, వాటిలో నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నారా..? లేదా అన్నదానిపై చర్చ జరుగుతోంది. నారు విక్రయానికి సంబంధిత అనుమతులు, లైసెన్స్ తదితర అంశాలను రైతులు పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్, నర్సాపూర్ పరిధిలో ఇప్పటికే 10 దాటి నర్సరీలు ఏర్పాటైనట్లు తెలుస్తోంది. రైతులకు అవసరమైన వివిధ రకాల మొక్కల నారును అందిస్తున్న నిర్వాహకులు నాణ్యత, ధర విషయంలో స్పష్టత పాటించాల్సిన అవసరం ఉంది. అయితే కొన్నిచోట్ల నారు ధరలను పెంచి రైతుల పై అదనపు భారం మోపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెట్టుబడులు పెరుగుతున్న నేపథ్యంలో నారు ధరలు కూడా పెరగడంతో రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.లైసెన్స్ ఉందా..? ముందుగా పరిశీలించాలి. నర్సరీ నుంచి నారు కొనుగోలు చేసే సమయంలో రైతులు సంబంధిత నర్సరీకి అనుమతులు, లైసెన్స్ ఉన్నాయా లేదా అన్నది తెలుసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. లైసెన్స్ లేకుండా నారు బయటకు విక్రయించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటున్నారు. నారు నాణ్యత, రకం, ధర తదితర వివరాలను తెలుసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని చెబుతున్నారు.

### నాణ్యతపై రైతుల ఆందోళన

నారు నాణ్యతలో తేడా ఉంటే పొలంలో నాటిన తర్వాత మొక్కలు సరిగా ఎదగకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. ఒకవైపు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులుపెరుగుతుండగా.. మరోవైపు నారు ధరలు కూడా పెరగడం రైతులకు భారంగా మారుతోంది. నారు కొనుగోలు సమయంలోనే రశీదు తీసుకోవాలని, అనుమతులు ఉన్న నర్సరీల నుంచే నారు కొనుగోలు చేయాలని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు.

### అధికారుల పర్యవేక్షణ ఏది..

నిర్మల్ జిల్లాలోని నిర్మల్ , భైంసా, ఖానాపూర్, నర్సాపూర్ ప్రాంతాలలో నర్సరీల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నర్సరీల అనుమతులు, లైసెన్సులు, నారు నాణ్యత, విక్రయ ధరలను పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న నర్సరీలపై చర్యలు తీసుకోవాలని, రైతులకు నష్టం కలగకుండా పర్యవేక్షణను మరింత పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని అధిక ధరలకు నారు విక్రయించే పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలని, అనుమతులు లేని నర్సరీలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా రైతులు కోరుతున్నారు. నారు విక్రయాల్లో నిబంధనలు పాటించాలి. నిర్మల్ జిల్లా పరిధిలో నర్సరీలు పెరుగుతున్న నేపథ్యంలో నారు విక్రయాలు, నర్సరీల లైసెన్స్ లేకుండా నర్సరీలు నిర్వహిస్తూ నారు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నారు విక్రయాల సమయంలో నర్సరీల నిర్వాహకులు సంబంధిత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. లైసెన్స్ లేకుండా నర్సరీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామని తదుపరి చర్యలు తీసుకుంటామని ఉద్యానాధికారి తెలపడం విశేషం. నర్సరీ నిర్వహణ, నారు ఉత్పత్తి, విక్రయాల విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించి తీరాల్సిందేనని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా నర్సరీలను నిర్వహించడం, నిబంధనలకు విరుద్ధంగా నారు విక్రయించడం వంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నర్సరీల నిర్వాహకులు నిబంధనలు పాటించకపోతే రూ.50 వేలు జరిమానా, జైలు కూడా విధించే అవకాశాలు ఉన్నాయి.

# గణపతి నవరాత్రి ఉత్సవాలను

ప్రశాంతంగా నిర్వహించాలి

మండపాల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

డీజే లకు అనుమతులు లేవు

సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు

ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :** తెలంగాణలో ఆదిలాబాద్ జిల్లా గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. మంగళవారం స్థానిక తానిషా గార్డెన్లో గణపతి మండప నిర్వహణ కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, స్థానిక కౌన్సిలర్లు, నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మండప నిర్వహణ కమిటీలు, సభ్యులకు పలు సూచనలు చేశారు.

ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2

తెలంగాణలో ఆదిలాబాద్ జిల్లా గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా గణపతి మండప నిర్వహ కమిటీ సభ్యులు మరి యు హిందూ ఉత్సవ సమితి సభ్యులతో, స్థానిక కౌన్సిలర్లు, నాయకులచే సమన్వ య సమావేశాన్ని జిల్లా పోలీసు యం త్రాంగం ఈరోజు ఉదయం స్థానిక పట్ట ణంలోని తానిషా గార్డెన్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. మొదటగా వేద పం డితుల ఆధ్వర్యంలో గణపతి స్తోత్రాన్ని పటిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతి థిగా పాల్గొని మండప నిర్వహణ కమిటీ లు సభ్యులకు పలు సూచనలు చేయడం జరిగింది. సంస్కృతిని, సాంప్రదాయా న్ని కాపాడుతూ, దానిని భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా గణపతిన వరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈగణపతివి గ్రహాల ఏర్పాటు అనే పండుగ, ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ కలిసిమె లిసి నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారా లు అందిస్తుందని తెలిపారు. పోలీసు యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని మండప నిర్వహణ కమిటీ సభ్యులను ఉద్దేశించి పలు సూచనలు చేయడం జరిగింది. త్వరలో ఆన్లైన్లో వచ్చే లింకు ద్వా రా ప్రతి ఒక్క గణపతి మండపం రిజిస్ట్రే షన్ ఏర్పాటు చేసుకోవాలని, దీని ద్వారా గణపతి నవరాత్రి ఉత్సవాలలో చేయవ లసిన బందోబస్తు కేటాయించవలసిన పోలీసుసిబ్బంది నిమర్జనం ఏర్పాట్లకుప జలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఏర్పాట్లను పూ ర్తి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలోసా ధ్యమైనంతవరకు ఒకే గణపతి మండ పం ఏర్పాటు చేసే విధంగా ప్రజలందరూ కలిసికట్టుగా ఉన్న భావాన్ని తెలియజే యాలన్నారు. గతంలో ఏర్పాటు చేసిన గ ణపతి మండపాలకు మాత్రమే అనుమ తులు ఉన్నాయని, నూతనంగా ఏర్పాటు చేసే వారికి అనుమతులు లేవని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ప ట్టణంలో మరియు జిల్లా వ్యాప్తంగా అ న్ని మండలాలలో ఏర్పాటు చేయనున్న గణపతి మండప నిర్వాహక కమిటీ స భ్యులు దాదాపు 1000 మంది పాల్గొన డం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్ర మంలో ఉట్నూర్ ఎఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బం డారి అనూష, స్థానిక కౌన్సిలర్లు, ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్ర వర్ధన్, పట్టణ సిఐ లు బి సునీల్ కుమార్, కె నాగరాజు, బీడీ ప్రేమ్ కుమార్. సర్కిల్ ఇన్స్పెక్టర్లు జి శ్రా వణ్, సిహెచ్ రమేష్, కే నరేష్, ఎం ప్ర సాద్. డి గురుస్వామి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఎస్సైలు సిబ్బంది, హిందు ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు బొంపల్లి హనుమన్లు, నూతన అధ్యక్షుడు, హిందూ ఉత్సవ స మితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసేవారికి ఆదిలాబాద్ జిల్లా పోలీసుల సూచనలు గణేశుని మండపాల వద్ద 24 గంటలు కనీసం ముగ్గురు వాలంటీర్లు విగ్రహంతో పాటు ఉండాలి. జంతువులు మరియు కోతులు లోనికి రాకుండా చూసుకోవాలి. గణేశుని మండపాల నిర్వాహకులు త ప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసు కునేలా చూడాలి. విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టరాదు. వినా యక మండపం ఏర్పాటులో, నిర్మా ణంలో అన్ని మన్నికగావున్న వస్తువులనే వాడాలి. ప్రజల తాకిడి, వర్షం పడితే నీళ్లు నిలవడం. గాలి వీచినపుడు ఇబ్బంది కలగడం, కూలిపోకుండా చూడటం వంటి బాధ్యతను కమిటీ సభ్యులు చూసుకోవాలి. ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. విద్యుత్ శాఖ నుండి పవర్ సప్లయ్ మరియు రక్షణకు సంబంధించిన సూచనలు తీసుకోవాలి. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. మండపాల పైభాగంలో నీరు పడినా కిందకు జారిపోయే పట్టాలతో కప్పాలి. ప్రజలకు ఇబ్బంది కలిగే విధముగా దారిలో మండపాలు ఏర్పాటు చేయరాదు. రాత్రి 10 గంటల తరువాత మైక్, సౌండ్ సిస్టమ్ ఉపయోగించి ప్రజలకు, ఇతరులకు ఇబ్బందులు చేయకూడదు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలునిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు. గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి.

మండపాల వద్ద ఎలాంటి టపాసులు కాల్చరాదు..

పెద్దపెద్ద శబ్దాలతో డిజెలు ఏర్పాటు చేయకూడదు అత్యవసరం అయితే డయల్ 100, 112 కు కాల్ చేయాలి. వినాయకుని ఉత్సవాలను అందరూ భక్తి శ్రద్ధలతో సమైక్యంగా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ప్రతీ గణ పతి మండపం వద్ద అగ్ని ఆర్పడానికి కా వాల్సిన నీరు, ఇసుక లాంటివి ఏర్పాటు చేయాలి. రంగురంగుల పేపర్లను చల్లే పరికరాలకు వాటికి అనుమతులు లేవని తెలిపారు. గణపతి ఏర్పాటు పేరుతో జరిగే చట్టవ్య తిరేక కార్యకలాపాలు జరగకుండా ఉండాలి. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు, ఇలాంటి సమాచారం కైన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని అన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## శిశుగృహంలోని ఇద్దరు కవలల దత్తత ప్రక్రియ పూర్తి: కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2:** నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న దంపతులకు పారదర్శక విధానంలో చిన్నారులను దత్తత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం స్థానిక విద్యానగర్‌లోని జిల్లా శిశుగృహం సంరక్షణలో ఉన్న 4 ఏళ్ల కవల పిల్లలను కలెక్టర్ తన చేతుల మీదుగా తమిళనాడు రాష్ట్రం, కోయంబత్తూరుకు చెందిన ఎస్. సెంథిల్ కుమార్– విజయలక్ష్మి దంపతులకు చట్టబద్ధంగా అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ (జూా=ూా) పోర్టల్ ద్వారా ఎస్. సెంథిల్ కుమార్, శబరీష విజయలక్ష్మి దంపతులు దత్తత కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. దరఖాస్తు పరిశీలన, ప్రభుత్వ విధివిధానాల ప్రకారం అన్ని అర్హతలు, నిబంధనలు సంతృప్తికరంగా పూర్తి కావడంతో చిన్నారులను స్వయంగా ఆ దంపతుల చేతులకు అందజేసినట్లు వివరించారు. దత్తత తీసుకున్న పిల్లలను ప్రేమతో, బాధ్యతాయుతంగా పెంచి ఉత్తమ భవిష్యత్తును అందించాలని దంపతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్, శిశుగృహ మేనేజర్ విజయలక్ష్మి, లీగల్ అధికారి రమేష్, సోషల్ వర్కర్, ఆయాలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాత ఎల్లాపూర్‌లో ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :** ఖానాపూర్: ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సేవలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అత్యవసర సమయంలో ఉపయోగపడేలా ఉచిత అంబులెన్స్ సేవలను ఏర్పాటు చేసిన సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డిని అభినందించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 1000 రోజుల్లోనే ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నబియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం మానుకుని ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని గుర్తించాలని సూచించారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :** జిల్లాలో పారదర్శకమైన, తప్పులులేని ఓటర్ల జాబితా తయారీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా కోరారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సార్)పై ఆయన సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం నో-మ్యాపింగ్, వ్యత్యాసాలు ఉన్న సందర్భాల్లో నోటీసులు జారీ చేసి ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ విచారణకు ఓటరే స్వయంగా హాజరు కావాల్సిన తప్పనిసరి నిబంధన లేదని, వారు రాలేని పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు లేదా బంధువులు సైతం హాజరు కావచ్చని స్పష్టం చేశారు. విచారణకు వచ్చేవారు కుల, జనన ధ్రువీకరణ, పాస్‌పోర్టు, శాశ్వత నివాస పత్రం, మెట్రిక్యులేషన్, అటవీ హక్కుల పత్రం లేదా ప్రభుత్వ ఇళ్ల పట్టాలు లాంటి గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదాని ఒరిజినల్ సర్టిఫికెట్‌తో పాటు ఒక సెట్ జిరాక్స్ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. నిర్దేశిత తేదీల్లో విచారణకు హాజరు కాలేకపోయిన వారికి తదుపరి ఏడు రోజుల వ్యవధిలో విచారణకు హాజరయ్యే వెసులుబాటు కల్పించినట్లు వెల్లడించారు. అలాగే, 2026 అక్టోబరు 1 నాటికి అర్హత సాధించేవారు, జాబితాలో పేర్లు లేనివారు లేదా తప్పుల సవరణ కోరే వారి కోసం సెప్టెంబరు 5, 6, 12, 13 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. కొత్తగా పేరు నమోదుకు ఫారం-6, మార్పులు-చేర్పులు లేదా అభ్యంతరాలకు ఫారం-8తో పాటు డిక్లరేషన్ ఫారమ్‌లను పూర్తి చేసి ఆయా పోలింగ్ కేంద్రాల్లోని బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో జగదీశ్వర్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలందప్రియ, తహశీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సారథి వైఎస్సార్.. ప్రజల గుండెల్లో చిరస్థాయి!

### భాగ్యనగర్ తండాలో ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 2, లోకల్ గైడ్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని భాగ్యనగర్ తండాలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ బీముడు నాయక్ మాట్లాడుతూ.. పేదలు, రైతులు, విద్యార్థుల సంక్షేమానికి వైఎస్సార్ విశేష కృషి చేశారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర వైద్య సేవలు, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. ఆయన అందించిన సేవలు తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, వార్డు సభ్యులు వాంకుడోత్ గాంధీ, సీనియర్ నాయకులు వాంకుడోత్ హాతీయ, భూక్యా సక్రియ, గుగులోత్ మోతిలాల్, గుగులోత్ గాంధీ, మహిళా నాయకురాలు గుగులోత్ నాగవేణి, మాజీ వార్డు సభ్యురాలు నీలా తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ రాజర్షిషా





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :** ప్రజల భాగస్వామ్యంతోనే క్షయ (టీబీ) రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 'ప్రతి ఒక్కరిపై దృష్టి.. టీబీ రహిత తెలంగాణకై కృషి' నినాదంతో కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యాధి ముందస్తు గుర్తింపు, నివారణ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు మానసిక, పోషకాహార భరోసా కల్పించడంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు ముందుకు రావాలని కోరారు. లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దనీ, కేవలం దగ్గు మాత్రమే కాకుండా తెమడలో రక్తం పడటం, తరచూ జ్వరం, ఛాతీ నొప్పి, నీరసం, బరువు తగ్గడం, రాత్రి వేళల్లో చెమటలు పట్టడం, శరీరంలో వాపులు/గుల్లలు రావడం టీబీ లక్షణాలేనని స్పష్టం చేశారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ఆశా కార్యకర్తలను సంప్రదించి ఉచిత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వివరాలు, సలహాల కోసం 'ని-క్షయ్' టోల్‌ఫ్రీ నంబరు 1800-11-6666 ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో డా.సాధన, జిల్లా క్షయ నియంత్రణ అధికారి సుమలత, డీఆర్‌డీవో రవీందర్ రాథోడ్, జడ్పీ సీఈవో రవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఇతర అధికారులు, సిబ్బంది, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై చర్యలేవి?

### విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్న వాహనాలు.....

### పట్టించుకోని అధికారులు....



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** వాహనం రోడ్డుపైకి రావాలంటే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నంబర్ ఉండాలి.వాహనం ముందు,వెనుక భాగాల్లో నిబంధనలకు అనుగుణంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలి.అయితే మంచిర్యాల జిల్లాలోని పలు పట్టణాల్లో ఈ నిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నంబర్ ప్లేట్లు లేకుండా,స్పష్టంగా కనిపించని నంబర్ ప్లేట్లతో వాహనాలు విచ్చలవిడిగా రోడ్లపై సంచరిస్తున్నా సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.జిల్లాలోని పలు పట్టణాలలో ప్రధాన రహదారులు,మార్కెట్ ప్రాంతాలు,రద్దీ కూడళ్లలో నంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలు,ఇతర వాహనాలు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.కొందరు వాహనదారులు తమది ఈ శాఖ అని ఆ శాఖ అని ఆ సంస్థ ఈ సంస్థ అధికారులం అంటు నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోకుండానే వాహనాలను నడుపుతున్నప్పటికీ తనిఖీ చేసే అధికారుల దృష్టికి అవి ఎందుకు రావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్,రిజిస్ట్రేషన్,ఇన్సూరెన్స్,పొల్యూషన్,త్రిబుల్ రైడింగ్,రాంగ్ రూట్లు అంటు జరిమానాలు విధించే సంబంధిత అధికారులకు ఇలాంటి వాహనాలు కనిపించడం లేదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

నంబర్ ప్లేట్ లేకుండా వాహనం ఎలా రోడ్డుపైకి

వాహనం కొనుగోలు చేసిన అనంతరం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయి నిబంధనలకు అనుగుణంగా నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకున్న తర్వాతే వాహనాన్ని రహదారిపై వినియోగించాల్సి ఉంటుంది.కానీ కొంతమంది వాహనదారులు నంబర్ ప్లేట్లు లేకుండానే వాహనాలను రోడ్లపైకి తీసుకువస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.కొత్త వాహనాల విషయంలోను తాత్కాలిక రిజిస్ట్రేషన్ లేదా సంబంధిత నిబంధనలను పాటించకుండా తిరుగుతున్న వాహనాలను అధికారులు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.కానీ ఆయా పట్టణాల్లో పరిస్థితి చూస్తే తనిఖీలు ఎంతవరకు జరుగుతున్నాయనే సందేహాలు తలెత్తుతున్నాయి.నేరాల నియంత్రణలో నంబర్ ప్లేట్ కీలకం వాహనానికి సంబంధించిన నంబర్ ప్లేట్ కేవలం గుర్తింపు కోసం మాత్రమే కాదు,అనేక సందర్భాల్లో నేరాల నియంత్రణలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది.రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వాహనాన్ని గుర్తించడానికి,వాహనం దొంగతనానికి గురైనప్పుడు ఆచూకీ తెలుసుకోవడానికి,నేరాలకు వాహనాన్ని ఉపయోగించినప్పుడు దర్యాప్తు చేయడానికి రిజిస్ట్రేషన్ నంబర్ ఎంతో ఉపయోగపడుతుంది.ఇలాంటి పరిస్థితుల్లో నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు తిరగడం వల్ల వాహనాన్ని గుర్తించడం పోలీసులకు సైతం కష్టతరంగా మారే అవకాశం ఉంది.ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు చేసి వాహనాన్ని ఆపకుండా వెళ్లిపోయే ఘటనల్లో నంబర్ ప్లేట్ లేకపోవడం దర్యాప్తుకు మరింత ఇబ్బందిగా మారుతుందని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిది?

నంబర్ ప్లేట్ లేని వాహనం ప్రమాదానికి కారణమైతే ఆ వాహనాన్ని గుర్తించడం ఎలా,ప్రమాద బాధితులకు న్యాయం ఎలా జరుగుతుంది అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఒకవైపు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెబుతున్నప్పటికీ,మరోవైపు నంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్లపై తిరుగుతున్నా చర్యలు తీసుకోకపోతే ఆ కార్యక్రమాల ఉద్దేశమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కొరడా ఝుళిపించాలి హెల్మెట్,సీటు బెల్ట్,డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై అధికారులు తనిఖీలు నిర్వహించడం ఎంత ముఖ్యమో.. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమని ప్రజలు వాపోతున్నారు.వాహనం నంబర్ స్పష్టంగా కనిపించేలా ఉండాలి.నంబర్ ప్లేట్‌ను వంకరగా, అస్పష్టంగా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకున్నా అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తనిఖీలు ఎక్కడ...

జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిబ్బంది,పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ నంబర్ ప్లేట్ లేని వాహనాలు వారి కంటపడకపోవడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.తనిఖీలు కేవలం హెల్మెట్,ఇతర చిన్నపాటి ఉల్లంఘనలకే పరిమితం కాకుండా వాహనం పూర్తి పత్రాలు,రిజిస్ట్రేషన్,నంబర్ ప్లేట్ తదితర అంశాలను కూడా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.నిబంధనలు అందరికీ సమానంగా ఉండాలి చట్టం ముందు అందరు సమానమే,సాధారణ వాహనదారుడు చిన్న తప్పు చేసినా జరిమానా విధించే అధికారులు నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాల విషయంలోను అదే కఠినత్వాన్ని ప్రదర్శించాలని ప్రజలు కోరుతున్నారు.ఎవరైనా సరే నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని,పదేపదే ఉల్లంఘించే వారిపై మరింత కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

సీసీ కెమెరాలతో గుర్తించాలి...

పట్టణాలలోని ప్రధాన కూడళ్లు,రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించే విధానాన్ని అధికారులు పరిశీలించాలని ప్రజలు సూచిస్తున్నారు.ట్రాఫిక్ ఉల్లంఘనలను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి చర్యలు తీసుకుంటే నిబంధనలు ఉల్లంఘించే వాహనదారుల్లో భయం ఏర్పడుతుందని అంటున్నారు.నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు తిరగడం సాధారణ విషయంగా మారితే భవిష్యత్తులో ఇది మరింత పెద్ద సమస్యగా మారే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాహనాల రాకపోకలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ట్రాఫిక్ నిబంధనల అమలుపై అధికారులు మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.నంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్లపై తిరుగుతుంటే వాటిని ఎవరు నియంత్రించాలి,తనిఖీ చేయాల్సిన అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు,నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులపై ఎన్ని కేసులు నమోదు చేశారు,ఎన్ని వాహనాలపై జరిమానాలు విధించారు అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.ప్రజల భద్రత,నేరాల నియంత్రణ,రోడ్డు ప్రమాదాల నివారణను దృష్టిలో పెట్టుకుని నంబర్ ప్లేట్ లేని,నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి రహదారులపై నంబర్ ప్లేట్ లేని వాహనాలకు అడ్డుకట్ట వేస్తారా,లేక ఈ ఉల్లంఘనలు ఇలాగే కొనసాగుతాయా అనేది వేచి చూడాలి.

## వైఎస్సార్ సేవలకు మరణం లేదు.. పేదల గుండెల్లో చిరస్థాయి... ఎమ్మెల్యే రాందాస్ నాయక్

### వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**వైరా : సెప్టెంబర్ 2, లోకల్ గైడ్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర వైద్య సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి అనేక సంక్షేమ పథకాలతో కోట్లాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసిన వైఎస్సార్ ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రజా సంక్షేమ పథకాల రూపంలో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం వైఎస్సార్ చూపిన బాటలో నడవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## సింగరేణిలో ఘనంగా పవన్ బర్త్‌డే వేడుకలు

### కేక్ కట్ చేసి జనసేనాని పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన శ్రేణులు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 2, లోకల్ గైడ్ న్యూస్ :** సింగరేణి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం ఆయనకు కలగాలని నాయకులు కోరుకున్నారు. జనసేనాని జన్మదిన వేడుకలను మండలంలోని పార్టీ శ్రేణులు, అభిమానులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దారావత్ కళ్యాణ్, భరోత్ కళ్యాణ్, బడుగుల శ్రీను, మొగిలిచర్ల రాంబాబు, పురం రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి ని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఘనంగా జరిపారు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 2( లోకల్ గైడ్ ) :** దివంగత మహానేత, పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడుతూ ఆరోగ్యం, విద్య, రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు, ఏఎంసి డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిరీష హత్య నిందితుడిని వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలి... గుమ్మడి సందీప్

### హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి: సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్



**కారేపల్లి (సింగరేణి) : లోకల్ గైడ్ న్యూస్, సెప్టెంబర్ 2 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చేవిటిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ యువతి ఊకే శిరీషను అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన ఘటనపై సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. శిరీష హత్యకు పాల్పడిన నిందితుడిని వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టేకులగూడెం గ్రామంలో మాస్‌లైన్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గొగ్గల రాము ఆధ్వర్యంలో మహిళలతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మడి సందీప్ మాట్లాడుతూ.. ఆదివాసీ బిడ్డ శిరీషను అతి దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి సంపూర్ణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి, ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా దళిత, గిరిజన మహిళలకు పూర్తి రక్షణ కల్పించాలని అన్నారు. ఆదివాసీ సమాజానికి చెందిన అమాయక యువతి ప్రాణాలు కోల్పోయినప్పటికీ ఘటనకు సంబంధించిన పూర్తి నిజాలు వెలుగులోకి రాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. దళిత, గిరిజన మహిళలపై అత్యాచారాలు, హత్యలు, వేధింపులు పెరుగుతున్నాయని, రాజ్యాంగం కల్పించిన హక్కులు ఉన్నప్పటికీ వారి ప్రాణాలు, గౌరవం, భద్రతకు తగిన రక్షణ లేకపోవడం బాధాకరమన్నారు. బాధిత శిరీష కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 10 ఎకరాల సాగుభూమి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. శిరీష కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్కసాని భాస్కరరావు, వార్డు సభ్యులు దోమల సీత, కోడెం రమణ, గ్రామ పెద్దలు గుమ్మడి ఎర్రయ్య, రామారావు, కోడెం సీతారాములు, జోగా రవి, స్వర్ణభాక అనసూయ, దోమల సుజాత, దోమల కోటమ్మ, మోకాళ్ల కోటమ్మ, గుగ్గల ఉమాదేవి, గుమ్మడి శిరీషతో పాటు అధిక సంఖ్యలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## బైరంపల్లి గ్రామ సభలో వికసిత్ భారత్ రాంజీ గ్రామ్ స్వరాజ్ యోజన పై సమీక్ష..

### నీరు మీరు ..వనము మనము..

### మన ఆరోగ్యం. మన చేతులలో ఉంది...

### గ్రామ పారిశుధ్యానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా నడుము బిగించాలి

### గ్రామ సర్పంచ్ పెద్దింటి జంగమ్మ శ్రీకాంత్..ఉప సర్పంచ్ కుంట్‌ట్రోళ్ళ నరేష్..





**లోకల్ గైడ్ న్యూస్ 02 కొందుర్గ్.. :** రంగారెడ్డి జిల్లా.కొందుర్గ్ మండలంలోని బైరశీపల్లి గ్రామంలో నేడు వికసిత్ భారత్ రాంజీ గ్రామ స్వరాజ్ యోజన ఉపాధి పథకంపై గ్రామ సభ నిర్వహించారు గ్రామ సబ సర్పంచ్ పెద్దింటి జంగమ్మ ఆధ్వర్యంలో వివిధ గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రచించారు గ్రామంలో త్రాగు నీరు సమస్యలు ఏర్పడకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని గ్రామ పరిసరాలు ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉండేలా మరి ముక్యంగా వ్యక్తి గత పరిశుభ్రత చాలా ముఖ్యమని సర్పంచ్ తెలిపారు ఈ సభకు ఏ పి ఓ నర్సింగ్ రావు హాజరై గ్రామ అభివృద్ధికి ఉపాధిహామీ పథకంలో ప్రణాళికను తయారు చేసి పనులు ప్రారంభించాలని ఆయన గ్రామపంచాయతీ కార్యవర్గాన్ని కోరారు గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో రోడ్లు మురుగు కాలువలు భవనాలు నిర్మించుకోవాలని,సమృద్ధిగా.వనరులను ఏర్పాటు చేసుకోవచ్చునని గ్రామాల్లో వర్షాలు కురుస్తున్న నందున పెద్ద మొత్తంలో మొక్కలు నాటే కార్యక్రమైన వన మహోత్సవం నిర్వహించాలని ,గ్రామాల్లో నీటి సామర్థ్యం పెంచే ఇంకుడు గుంతలు ప్రతిఒకరు నేర్పాటు చేసుకోవాలని దాని వల్ల గ్రామంలో నేటి నిల్వ సామర్థ్యం పెరిగి భవిష్యత్ అవసరాలకు నీటి కొరత ఏర్పడకుండా ఉంటుందని తెలిపారు. గ్రామానికి ఉపయోగపడే అబివృద్ధి పనులను వి బి జీ రామ్ జీ యాక్ట్ ద్వారా పూర్తిచేసుకోవాలని మండల ఉపాధి హామీ అధికారి నర్సింగ్ రావు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ రాణి గ్రామ సర్పంచ్ పెద్దింటి జంగమ్మ తనయుడు శ్రీకాంత్ ఉపసర్పంచ్ కుంట్‌ట్రోళ్ళ నరేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిన్న బొక్కి ప్రసాద్ వార్డ్ సభ్యులు బీర్లా రాణి కృష్ణ, మహమ్మద్ జహంగీర్, మంజుల మల్లేష్, కందివనం రమేష్ కంటే,మల్లేష్ గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతిర్మయి , వీ ఓ ఏ శిరీష , ఆశా వర్కర్ జ్యోతి. జంగయ్య రమేష్ సురేష్.. పాల్గొన్నారు....

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# రైతాంగ సమస్యలపై సమరశంఖం.. ఏఐకేఎంఎస్ మహాసభలను జయప్రదం చేయండి

### పేరుపల్లిలో వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ.. ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్ పిలుపు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 2, లోకల్ గైడ్ న్యూస్:** ఈ నెల 8, 9 తేదీల్లో మంచిర్యాలలో నిర్వహించనున్న అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్ పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై. ప్రకాష్ మాట్లాడుతూ.. దేశంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, రైతులు, కూలీలకు అనుకూలమైన విధానాలను ప్రభుత్వాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను, నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయడంతో పాటు సీ2050 శాతం ప్రకారం పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, విద్యుత్ సంస్కరణల బిల్లును రద్దు చేయాలని కోరారు. రైతాంగ పోరాటాల్లో వందలాది మంది ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాలను ప్రభుత్వం విస్మరించరాదన్నారు. అటవీ హక్కుల చట్టం--2006, పీసా చట్టం, వన్ ఆఫ్ సెవెంటీ వంటి చట్టాలను పరిరక్షించాలని, ఆదివాసీల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. భూములు, అడవులు, ఖనిజ సంపదను ప్రైవేటు, బహుళజాతి సంస్థలకు అప్పగించే విధానాలను వ్యతిరేకిస్తూ రైతాంగం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు జరిగే రాష్ట్ర మహాసభల్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. మహాసభలను రైతులు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, అల్లం గురవయ్య, చంద్రయ్య, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై. జానకి, సుగుణ, కోటమ్మ, మంగమ్మ, నిరోషా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొస్తాం: ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2, :** ఖానాపూర్ : ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి ఇప్పటికే గౌరవ మంత్రులతో చర్చలు జరిపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్యులు, సిబ్బంది నియామకంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి, సేవల అమలు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామన్నారు. ఆసుపత్రి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం పలు సమావేశాలు నిర్వహించి సమస్యలను గుర్తించినట్లు చెప్పారు. వైద్యుల నియామకం, రోగులకు అవసరమైన అపాయింట్‌మెంట్లు, ఇతర సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే కొత్తగా కొంతమంది వైద్యులు నియమితులై విధుల్లో చేరారని, మిగిలిన ఖాళీలను కూడా భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధిలో ప్రధానంగా భూమికి సంబంధించిన సమస్యలు, అంతర్గత మౌలిక వసతులు, మరమ్మతులు వంటి అంశాలను పరిష్కరించాల్సి ఉందన్నారు. అవసరమైన పనులకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ సెంటర్‌కు సంబంధించిన సమస్యలు, విద్యుత్ కొరత తదితర అంశాలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. డయాగ్నస్టిక్ సెంటర్‌కు సంబంధించి సుమారు రూ.39 లక్షల నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రజలకు 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆసుపత్రిని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. ఆసుపత్రికి అవసరమైన ఏ అంశమైనా తన దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గారి ఘన నివాళులు



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :** ఖానాపూర్: దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా నేడు ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రజలకు అందించిన సేవలను, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గారు స్మరించుకున్నారు. ప్రజల హృదయాల్లో వైఎస్సార్ గారు చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిలో

### వైద్య పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం..... ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్





**ఖమ్మం, సెప్టెంబర్-02: లోకల్ గైడ్: :** ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మంలో కాంట్రాక్టు పద్ధతిలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయడానికి ప్రకటన జారీ చేసినట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి సెప్టెంబర్ 3 నుంచి సెప్టెంబర్ 7 సాయంత్రం 4:00 గంటల వరకు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు సెప్టెంబర్ 8న ఉదయం 10:00 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించి పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీఏఎస్ స్పెషలిస్ట్ తదితర పోస్టులతో పాటు అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ, పాథాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, డివిఎల్., సైకియాట్రీ, పీడియాట్రిక్స్, ఆప్తాల్మాలజీ, ఈఎన్‌టీ, రేడియో డయాగ్నోసిస్, ఫోరెన్సిక్ మెడిసిన్, అనస్థీషియా, జనరల్ మెడిసిన్ విభాగాల్లో పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పోస్టుల వారీగా విద్యార్హతలు, అనుభవం, నియమ నిబంధనలు, దరఖాస్తు విధానం తదితర పూర్తి వివరాలు ఖమ్మం జిల్లా అధికారిక https://khammam.telangana.gov.in/ ప్రభుత్వ వైద్య కళాశాల వెబ్‌సైట్ https://gmckhammam.org/ నందు ప్రకటనలో పొందుపరిచినట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్లను సందర్శించి పూర్తి వివరాలను పరిశీలించి, నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సత్తుపల్లి , సెప్టెంబర్ 2 లోకల్ గైడ్:.

- నూతన ప్రభుత్వ ఆసుపత్రి లో - సత్తుపల్లి హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన.... సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .... ఆసుపత్రి సూపరిడెంట్ సురేష్ నాయక్ గారితో, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీతో కలిసి గతంలో సిణి ఆధ్వర్యంలో అందించిన ఆసుపత్రి వైద్య పరీక్ష పరికరాలను పరిశీలించారు.... సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అన్ని విధాల మెరుగైన వైద్యం అందించాలని, అందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, వైద్య శాఖ మంత్రివర్యులు ఆధ్వర్యంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే రాగమయి గారు తెలిపారు.... ఆసుపత్రిలోని రోగులకు పుష్టికరమైన, పోషక ఆహారం అందించాలని, క్వాలిటీ క్వాంటిటీ పెంచాలని కాంట్రాక్టర్కు మరియు సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియజేశారు.... ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని వారికి వైద్య సహాయకారాలు అందించాలని డాక్టర్స్ కు తెలియజేశారు.... సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులను కలుసుకొని , వారితో ప్రత్యేకంగా రాగమయి మాట్లాడటం జరిగింది.... ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు వైద్య శాఖ మంత్రివర్యులకు సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి గురించి మెరుగైన వైద్య సహాయం కొరకు ఇంకా మరెన్నో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని, ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లి త్వరలోనే ఇంకా అభివృద్ధి జరిగేలా చూస్తామని తెలియజేశారు.

# గారిబోళ్ల ఇల్లులే టార్గెట్ గా సిఎంసి కమిషనర్ కూల్చివేతలు

### అయ్యప్ప సొసైటీ లోని అక్రమ కట్టడాలు కనిపించడం లేదా మిద్దెల



**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:** రూపాయి రూపాయి సంపాదించి పల్లెటూర్లలోని తమ భూములను ఇల్లుల స్థలాలను అమ్ముకొని పట్నం వలస వచ్చి తెలిసో తెలియకనో 40 50 60 70 గజాల పాత ఇల్లులు స్థలాలు ఇల్లులు కొనుక్కొని ఇల్లు కట్టుకుంటే కట్టుకునేటప్పుడు తమరి అధికారులు వచ్చి స్లాబ్ కి ఇంత ఫ్లోర్ కి ఇంత అని తీసుకొని ఏమి అనలేక ఇప్పుడు మాత్రం కట్టిన ఇల్లులను కులగోడుతున్నారు ఇది ఎంతవరకు సబబు తమరికి గరీబోళ్లే కనిపిస్తున్నారా మరి అయ్యప్ప సొసైటీలో ఎలాంటి అనుమాత్రులు లేకుండా దాదాపు 4 వేల గజములలో 11 అంతస్తుల భవనములు నిర్మిస్తున్నారు వారిని మాత్రం ఏమీ అనటం లేదు ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి తమరు భయపడుతున్నారా లేదా రాజకీయ నాయకుల వత్తిళ్లకు భయపడుతున్నారని మేము మీడియా ద్వారా తమరిని కోరుచున్నాము గతంలో తెలిసో తెలియకను ఇల్లులను నిర్మించుకున్నారు తమరు తీసుకున్న నిర్ణయం మేము స్వాగతిస్తున్నాం కానీ ఇప్పటినుండి 75 గజముల లోపు స్థలాలలో మూడు అంతస్తులకే పరిమితం చేసి తమరు పత్రిక ముఖంగా ప్రకటన చేసి ప్రజలకు తెలియపరిచి వారి రక్తం మాంసాలతో నిర్మించుకున్న ఇల్లులను కుల కొట్టకుండా వారికి ముందే తెలియజేసినచో అంతే నిర్మించుకొని జీవిస్తారు కావున వెంటనే తమరి నిర్ణయాన్ని ఒకసారి ఆలోచించి గరీబోళ్ల జోలికి రాకుండా ఎవరైతే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించి అమ్ముతున్నారో అంటే వ్యాపారం చేస్తున్నారు వారికి ఎలాంటి హెచ్చరికలు లేకుండా వెంటనే కులగోట్టాలని పత్రిక ముఖంగా తమరికి మనవి చేస్తున్నాను దయచేసి గారిబోళ్లను బతకనీయండి అని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మీ మిద్దెల మల్లారెడ్డి కోరుచున్నాడు

# శిరీష కుటుంబానికి కోటి పరిహారం ఇవ్వాలి

### నిందితుడిని కఠినంగా శిక్షించాలి : ప్రగతిశీల మహిళా సంఘం



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 2, లోకల్ గైడ్ న్యూస్ :** ఆదివాసీ గిరిజన నర్సింగ్ విద్యార్థిని ఊకే శిరీష హత్య ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, నిందితుడిని అరెస్టు చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు భాగ్యక్క డిమాండ్ చేశారు. కారేపల్లి మండల కేంద్రంలోని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శిరీష కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం, ప్రభుత్వ ఉద్యోగం, వ్యవసాయ భూమి అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. విద్యార్థులు, మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. మద్యం, గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలను అరికట్టి మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. శిరీష కుటుంబానికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంతక్క, కోటక్క, రాధా, సుశీల, బంగారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టును ఒడిడిపట్టాలి

### సర్పంచ్ లక్ష్మణ్ నాయక్



**నారాయణపేట సెప్టెంబర్ 2:** ప్రతి వర్షపు నీటి బొట్టు ను ఒడిడిపట్టాలనీ నారా యణపేట మండలం బోయి న్ పల్లి తండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ,పంచాయి తీ కార్యదర్శి ఆంజనేయులు అన్నారు.బుధవారం వి బి జి రాంజీ గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామసభలో "ఇంటింటికి ఇంకుడు గుంత -- ప్రతి పొలానికి పంట గుంట -- ఊరుకు ఊట కుంట" అనే లక్ష్యంతో గ్రామంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల,వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామ ప్రజల భాగస్వామ్యంతో నీటి వనరులను సంరక్షించి, బోయిన్ పల్లి తండాను జలసంరక్షణలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ నాయ క్. వార్డు సభ్యులు దేవమ్మ .పిత్య నాయక్. కృష్ణ నాయక్ . మాజీ వార్డు సభ్యులు.వెంకటేష్.తూల్యా నాయక్. గోపాల్ నాయక్. సీత్య నాయక్. గోపాల్ నాయక్. హేమ్లు నాయక్.రవి నాయక్. మొత్య నాయక్. చందర్ నాయక్ సొమ్లు నాయక్.. రమేష్ నాయక్. మహిళ లు.బాధ్యమ్మ .బుగమ్మ. సీతమ్మ.భామనమ్మ.దేవమ్మ.తదితరులుపాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:1.సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి ఆంజనేయులు

# పదోన్నతి పొందిన ఎస్ టి ఓ కు ఘన సన్మానం



**నారాయణపేట సెప్టెంబర్ 2:** నారాయణపేట జిల్లా ఎస్ టి ఓ గా పనిచేస్తున్న రాజగోపాల చారి ఏటీవో గా ప్రమోషన్ పొందడం పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ రాజగోపాలచారినీ బుధవారం కార్యాలయ సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఏటీవో గా పదోన్నతి పొందిన రాజగోపాలాచారి మాట్లాడుతూ తనకు ఇచ్చిన పదోన్నతి అవకాశాన్ని సద్వినియోగం చేసి అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

ఫోటో రైట్ అప్:2.రాజగోపాల చారి నీ సన్మానించిన సిబ్బంది

# శ్రీ కృష్ణాష్టమి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**నారాయణపేట సెప్టెంబర్ 2:** నారాయణపేట చౌక్ బజార్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ కృష్ణాష్టమి వేడుకల పోస్టర్ ను బుధవారం నిర్వాహకులు ఆవిష్కరించారు.ఈనెల 5వ తేది శనివారం ఉదయం 10:30నింషా లకు శ్రీకృష్ణ పరమాత్ముని ఉత్సవమూర్తి విగ్రహనికి పూజకార్యక్రమం, సాయం త్రం 5గంటలనుండి చౌక్ బజార్ లో కృష్ణాష్టమి వేడు కలు ఉట్టి కొట్టే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు చౌక్ బజార్ మిత్ర మండలి కన్వీనర్ హరి నారాయణ్ బట్టడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో వైభవంగా జరిగే కృష్ణాష్టమి వేడుకల్లో వేశా దారణ తో సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొనే చిన్నా రులు సిద్ధం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలొ చౌక్ బజార్ మిత్రమండలి సభ్యులు సిద్ది వెంకట్ రాములు,వాళ్వేకర్ ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:3.పోస్టర్ ఆవిష్కరించిన మిత్ర మండలి సభ్యులు

# మార్కెట్ యార్డులో లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 2 :** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం 63వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మ దినం సందర్భంగా ఆయన అభిమాన సంఘం అన్నదా నాన్ని స్పాన్సర్ చేసి మార్కె ట్ యార్డులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం, సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ భట్టా డ్ ,శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు హమ్మేష్ చారి, గోపినాథ్,అనంత రావు, శేషు,మురళీధర్ ,వినోద్ ,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:4.అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

# ధరల మంటతో సామాన్యుడి బతుకు బుగ్గి!

### నిత్యావసర ధరలు తగ్గించాలి.. కార్పొరేట్ నిల్వలపై చర్యలు తీసుకోవాలి

### మాస్ లైన్ ఆధ్వర్యంలో కారేపల్లిలో భారీ నిరసన --- మోదీ సర్కార్‌పై ఆవుల అశోక్ ధ్వజం




**కారేపల్లి(సింగరేణి ): సెప్టెంబర్ 2 , లోకల్ గైడ్ న్యూస్ :** నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతూ సామాన్యుడి వంటింటిపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా బుధవారం కారేపల్లి సెంటర్‌లో మాస్ లైన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వంట నూనె, చక్కెర, బియ్యం, ఉప్పు, పప్పులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయని, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగిందన్నారు. ధరల నియంత్రణలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

కార్పొరేట్ నిల్వలపై చర్యలు తీసుకోవాలి

ఎల్‌నినో, పంట దిగుబడులు తగ్గడం వంటి కారణాలను చూపుతూ ధరల పెరుగుదలను సమర్థించడం సరికాదన్నారు. కార్పొరేట్ సంస్థలు భారీగా ధాన్యాలను నిల్వ ఉంచి కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయనే ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విదేశాల నుంచి సుంకాలు లేకుండా దిగుమతులు చేసుకునే విధానంతో సామాన్య రైతులు, వినియోగదారులకు నష్టం జరుగుతోందని అన్నారు.

స్థానిక సమస్యలపై కూడా గళం

కారేపల్లి మండలంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని, పంటలను నాశనం చేయడంతో పాటు ఇళ్లలోకి చొరబడి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. కోతుల నియంత్రణకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లను నిర్ణీత సమయంలో పూర్తి చేసిన లబ్ధిదారులకు ఫైనల్ బిల్లులు పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గుగులోత్ తేజ నాయక్, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి రాకేష్, అనుసూర్య, సత్తిరెడ్డి, దోమల సీత, శ్రీను, సక్రు, రావుల నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బుచ్చయ్య, గుమ్మడి ఎర్రయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

### ఇవ్వకపోతే కాంగ్రెస్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేస్తావా? సీఎం రేవంత్‌కు జోగు రామన్న సవాల్




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :**ఆదిలాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన రూ.500 గ్యాస్ సిలిండర్ హామీని రాష్ట్రంలో ఏ ఒక్కరికైనా అమలు చేసి చూపిస్తే మాజీ మంత్రిగా తాను రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. అదే విధంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించలేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయించే బాధ్యత తీసుకుంటావా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వారం రోజుల పాటు చేపట్టిన 'కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై బీఆర్ఎస్ పోరుబాట' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆదిలాబాద్ నియోజకవర్గ కేంద్రంలో భారీ నిరసన చేపట్టారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి '420 అడుగుల కాంగ్రెస్ 420 హామీలు' అనే ఫ్లెక్సీతో భారీ ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడని అన్నారు. అలాంటి ఉద్యమ నాయకుడిపై దొంగ సీఎం రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. కేసీఆర్‌ను అవమానించేలా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని జోగు రామన్న విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు పెన్షన్లు, విద్యార్థులకు స్కూటీలు, రూ.4 వేల పెన్షన్, వికలాంగుల పెన్షన్లు తదితర హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 13 గ్యారెంటీలు, ఇతర హామీల అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతున్నారని విమర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో పాటు ఆదిలాబాద్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను జోగు రామన్న వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ప్రశ్నిస్తూ, హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ కార్యక్రమంలో రౌతు మనోహర్, యాసం నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు అజయ్, సాజి తోద్దీన్, యూనిస్ అక్బాని, వసంత్ అన్నెలా, ప్రమోద్ రెడ్డి, బోడగం మమత, పర్వీన్ నిఖిలేష్, సేవ్వా జగదీష్, ఫెరోజ్, దమ్మపాల్ వెంకటేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపే లక్ష్యం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :** విద్యార్థులకు బోధనతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు విభిన్న కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు 'మై సెల్ఫ్' కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో మై సెల్ఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ స్పైర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ ఏంఓయూ కుదుర్చుకొని, సంబంధిత పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వృత్తి నైపుణ్యాలను తీర్చిదిద్దడమే ధ్యేయంగా ఈ మై సెల్ఫ్ కార్యక్రమాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలోని ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. బాల వికాస్ ఫౌండేషన్, కీ-స్టోన్ సంస్థల సహకారంతో పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు, ఫర్నిచర్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. సాధారణంగా విద్యార్థులు ఇంజనీరింగ్, మెడిసిన్ రంగాల వైపే మొగ్గు చూపుతారని, అయితే 'మై సెల్ఫ్' ప్రాజెక్ట్ ద్వారా సైబర్ సెక్యూరిటీ, ఫ్యాషన్ టెక్నాలజీ వంటి అనేక నూతన వృత్తి నిపుణ మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారి ఆసక్తులకు తగినట్లు ప్రోత్సహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని, ఉపాధ్యాయులను 'మై సెల్ఫ్' మెంటర్లుగా తీర్చిదిద్దడానికి త్వరలో ప్రత్యేక ఓరియంటేషన్ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి మాధవి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీ లక్ష్మీ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చేతికి రాఖీ కట్టిన ఆత్మీయత చాటుకు న్న కౌన్సిలర్ కాకర్ల



**నారాయణపేట సెప్టెంబర్ 2:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవా రం మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి చేతికి మూడో వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ రాఖీ కట్టి మిఠాయిని తినిపించి ఆత్మీయత చాటారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మమాట్లాడుతూ మీ అండదండలతో మూడో వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. గతం లో ఎమ్మెల్యేగా ఉన్న ఎస్ రాజేందర్ రెడ్డి హయాంలో రెండో వార్డులోని ప్రజల సమస్యలను పరిష్కరించా మని అన్నారు. మూడవ వార్డును కూడా అలాగే అభివృద్ధి చేసేందుకు మీ సహాయ సహకారాలు ఎప్ప టికీ నాపై ఉండాలని కోరారు.వార్డు సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మీ అండ కూడా మాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరారు.

ఫోటో రైట్ అప్:5.ఎస్ ఆర్ రెడ్డి కి రాఖీ కడుతున్న కౌన్సిలర్ కాకర్ల

## డ్రగ్స్,మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు: రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి



**,నారాయణపేట సెప్టెంబర్ 2:**డ్రగ్స్, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి అన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మత్తు పదార్థాల నిర్మూల నకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా బుధ వారం నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చినట్లు రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బస్ స్టాండ్ పాన్ షాపులు, కిరణం తది తర ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను విని యోగిస్తున్నా, రవాణా చేస్తున్నా లేదా సరఫరా చేస్తున్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయ ల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టే బుల్ వెంకటేష్, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ పరమేశ్ , తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:6.తనిఖీలు చేస్తున్న పోలీసులు

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

### చర్లలో ఘనంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు



**చర్ల, సెప్టెంబర్ 2(రన్ న్యూస్) :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గాప్రసాద్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆయన చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ కుంజా చంటి, మెడబత్తిన వాసు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మచ్చ రాజా, పూజారి రమణయ్య, మునిగేలా వెంకన్న, గూడపాటి రంజిత్, చెన్నం పవన్, పాలెం నవీన్ కుమార్, కాయం శ్రీను, కేదారి వంశీ, బొల్లా వినోద్, పరవా శంకర్, సున్నం గంగరాజు, గద్దం నాగరాజు, పోగల్ల సత్తిబాబు, సిద్ధి సత్యనాధం, రజినీకాంత్, నాగరాజు, సుధాకర్, బిక్షపతి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెయ్యి రోజుల్లో అంతా మోసమే.. హామీల అమలు శూన్యం

### కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్



**నారాయణపేట సెప్టెంబర్ 2:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సి ఎం రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల పాల నలో ప్రజలను మోసమే చేశారని హామీల అమలు శూన్యం అని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు.ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను నమ్మించి ఓట్లు పొంది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపిం చారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీ ఏమైం దనీ ప్రశ్నించారు.బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి, బీసీలకు న్యాయం చేయడంలో మాత్రం ప్రభు త్వం విఫలమైందని అన్నా రు.42 శాతం రిజర్వేషన్లు ఎప్పుడు అమలు చేస్తారో స్పష్టం చేయాలనిడిమాండ్ చేశారు.రైతులు, మహిళ లు, యువతకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయనీ మహిళలకు నెలకు 2,500, రైతులకు 15,000 రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు12,000, నిరు ద్యోగులకుఉద్యోగాలు--భృతి హామీలపై ప్రభుత్వం ప్రజ లకు పూర్తి లెక్కలు చెప్పాల ని డిమాండ్ చేశారు.1000 రోజుల పాల నపై శ్వేత పత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి రావ చ్చు కానీ ప్రజల సమ స్యల నుంచి తప్పించుకో లేరనీ ప్రజలు బుద్ధి చెప్ప డం ఖాయమని హెచ్చరించారు.

ఫోటో రైట్ అప్:7.రఘువీర్ యాదవ్


# మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు

### కరకగూడెంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం




**కరకగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. వైఎస్సార్ పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక కార్యక్రమాలు చేపట్టిన గొప్ప ప్రజానాయకుడని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలు, ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గొండ్వాన సంక్షేమ పరిషత్ 48 గంటల దీక్షకు తుడుందెబ్బ సంపూర్ణ మద్దతు



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన 48 గంటల దీక్షకు ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. చర్ల మండల కేంద్రంలోని కొమరం భీమ్ సెంటర్‌లోని తుడుందెబ్బ కార్యాలయంలో దీక్షకు మద్దతు తెలిపిన అనంతరం తుడుందెబ్బ సీనియర్ నాయకుడు తాటి రామకృష్ణ మాట్లాడారు. షెడ్యూల్డ్ ఏరియాలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని, పరిస్థితులను చూస్తే అది స్పష్టమవుతోందని అన్నారు. గిరిజనుల హక్కులకు సంబంధించిన జీవో నంబర్ 3 రద్దు కావడం వల్ల ఆదివాసీ సమాజానికి తీరని నష్టం జరిగిందన్నారు. జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యేక జీవోను తీసుకువచ్చే దిశగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చర్ల మండల కేంద్రంలో గిరిజనేతరులు ప్రభుత్వ, గ్రామకంఠం భూములను ఆక్రమిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 1/70 చట్టం ఉల్లంఘనలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీ మహిళ ఉయిక శిరీష మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ఆమె పేరుతో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ఆదివాసీ మహిళలకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారం నరేష్, పురిటి ప్రశాంత్, పూనెం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న100పడకల సామాజిక ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణం,రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని తెలిపారు.ఆసుపత్రి ప్రహరీ గోడను అనుకొని ఏర్పాటుచేసిన టేలాను వెంటనే తొలగించాలని,అనుమతి లేకుండా టేలా ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి,పనులు త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తో కలిసి సందర్శించి పాఠశాలలోని సిబ్బంది హాజరు పట్టిక,తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందు తున్న సౌకర్యాలు,పాఠశాల నిర్వహణ అంశాలను పరిశీలించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతు,విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి,మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని,విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు.పాఠశాలలో విద్యారుల సంఖ్య పెంపొందించాలని,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులతో ఒక వాట్సాప్ గ్రూప్ తయారుచేసి విద్యార్థులు,ఉపాధ్యాయుల హాజరు,గైర్హాజరు,సంబంధిత అంశాలను ప్రతిరోజు అందించాలని తెలిపారు.మండలంలోని కత్తరశాల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ,ఓటర్లు సమర్పించిన వివరాల పరిశీలన అంశాలను పరిశీలించారు.మ్యాపింగ్ కాని,అనమలిస్ జాబితాలో ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి వారు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.గ్రామంలో నిర్మిస్తున్న వీఓ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.గ్రామంలో నెలకొన్న ఇసుక కొరత సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం మండలంలోని సోమనపల్లిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించారు.నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని,పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలు అందేలా పనులను చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.



# వైఎస్సార్.. ప్రజల గుండెల్లో చిరస్థాయి!

### కారేపల్లిలో ఘనంగా వర్ధంతి నివాళులు.. సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ శ్రేణులు



**కారేపల్లి(సింగరేణి ): లోకల్ గైడ్ న్యూస్, సెప్టెంబర్ 2 :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదలు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బుధవారం కారేపల్లిలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పలు కార్యక్రమాలను గుర్తుచేసుకున్నారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు వైఎస్సార్ ఇచ్చిన ప్రాధాన్యతతో పేద, సామాన్య ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వారి సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రజానాయకుడని కొనియాడారు. రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, బడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదన్నారు. వైఎస్సార్ ఆశయాలు కాంగ్రెస్ శ్రేణులకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, ప్రజలకు అండగా నిలిచి సంక్షేమం కోసం పనిచేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని రాంబాబు అన్నారు. వైఎస్సార్ చూపిన ప్రజాసేవా మార్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బానోత్ హీరాలాల్ నాయక్, మేదరి వీర ప్రతాప్, ఆంగోత్ మత్రు నాయక్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు పోలగాని శ్రీనివాసరావు, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య, సురేందర్ మనియార్, భీముడు నాయక్, మల్లెల నాగేశ్వరరావు, యాకూబ్ అలీ, వినోద్ నాయక్, తాజుద్దీన్, హనీఫ్, నాగులు, మజీద్ పాషా (షేర్), షఫీ, జగ్గయ్య, అదెర్ల రాములు, తొగర శ్రీను, రవి నాయక్, మల్లేష్ యాదవ్, దేవ్ సింగ్ తదితరులు, కాంగ్రెస్ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సంక్షేమ పథకాలు చిరస్మరణీయం.

- వైఎస్సార్ బాటలో ప్రజా పాలన నడుస్తోంది.
- డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్ జాధవ్.
- పెద్దెముల్లో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు.




**లోకల్ గైడ్/తాండూర్:** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయని డిసిసి అధ్యక్షులు దారాసింగ్ జాదవ్ తెలిపారు. బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను గ్రామ కమిటీ అధ్యక్షుడు సాయిలు అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్ జాధవ్ హాజరయ్యారు. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్ జాదవ్, పలువురు నాయకులు మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేశారని తెలిపారు. రేషన్ బియ్యం, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, గుండె ఆపరేషన్లకు వైద్య సహాయం, పింఛన్లు తదితర అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు.వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయని ధారాసింగ్ అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందని తెలిపారు. వైఎస్సార్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా మాటలకే పరిమితమైందని విమర్శించారు. కొంతమంది పని పాట లేని వ్యక్తులు అక్కడక్కడ దుష్ప్రచారాలు చేస్తూ కాలక్షేపం చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఎన్నికల బరిలోకి వెళ్లి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి నసీర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డి, ప్రవీణ్ కుమార్, ఆనందచారి, రియాజ్, రవిశంకర్, గోపాలకృష్ణ, పెంటప్ప, రాజు, డివై నరసింహులు, విద్యాసాగర్, శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్ మల్లప్ప, షబ్బీర్, ఫయాజ్, నహీం, ఇక్బాల్, సాయిబాబా, కార్యకర్తలు రహీం, మేరాజ్, మినహాజ్, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ -2026 నోటీసుల ప్రక్షాళన, పరిష్కార ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి -- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి.

### రాజేంద్ర నగర్ జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సార్ ప్రక్రియ ను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి పి. సుదర్శన్ రెడ్డి.





రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): ఎస్ ఐ ఆర్ నోటీసుల ప్రక్షాళన, పరిష్కార ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి పి సుదర్శన్ రెడ్డి తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్ పరిధిలోని బండ్లగూడ, హైదర్ షాకోట్, శివరాంపల్లి ప్రాంతాల్లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి నారాయణ రెడ్డి స్థానిక అధికారులతో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. నోటీసుల హియరింగ్ ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా...? ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పనిచేస్తున్న సిబ్బంది అధికారులు పారదర్శకంగా పనిచేస్తున్నారా అని ఆయన పరిశీలించారు. ఈ ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని బండ్లగూడ, హైదర్‌షాకోట్, శివరాంపల్లి ప్రాంతాల్లో స్వయంగా పరిశీలిస్తూ ఏమైనా సమస్యలు తన దృష్టికి తేవాలన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఎస్ ఐ ఆర్ హియరింగ్ ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను ఈ సందర్భంగా సీఈఓ ఆదేశించారు. జిల్లాలో నో మ్యాపింగ్ కేటగిరీలకు సంబంధించిన రికార్డులు, దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. హియరింగ్‌కు హాజరయ్యే అభ్యర్థుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధృవీకరించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు తగినంత మంది సిబ్బందిని నియమించి, రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనులను కొనసాగించాలని సూచించారు. సంబంధిత పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయి సహాయం, రికార్డుల పరిశీలన మరియు ధృవీకరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శేరిలింగంపల్లి జోన్‌లో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు. హియరింగ్ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# అభిమానం చాటుకున్న అంద విద్యార్థి

### ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను అంద విద్యార్థులతో జరిపాడు

### అంద విద్యార్థి దాంతోజు సుఖిత్





ఇబ్రహీంపట్నం సెప్టెంబర్2( లోకల్ గైడ్) ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వినోబా నగర్ లో గల స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ లో ఈరోజు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువు కొనే అయన అభిమాని అయినా అంద విద్యార్థి దాంతోజు సుకిత్ తను నెలవారి ఆసరా పెన్షన్ జమ చేసుకొని అందులకు అన్నదానం ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ మన అభిమాన హీరో ని రెండు కళ్ళతో తన మోహాన్ని చూడకపోయినా కేవలం తన గొంతు వింటే తనకు ఎంతో సంతోషం అని తెలియజేసాడు. తన అభిమాన హీరో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని వేడుకుంటున్నాను అని తన రాజకీయ జీవితం ఇంకా అత్యున్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

## వట్టినాగులపల్లిలో అక్రమంగా వ్యర్థాలను తరలిస్తున్న వాహనాలపై జరిమానా




**గండిపేట్, సెప్టెంబర్ 02 లోకల్ గైడ్:** నార్సింగి సర్కిల్ గండిపేట్ డివిజన్ వట్టి నాగులపల్లి లో భవన నిర్మాణాల వ్యర్థాలను అక్రమంగా తరలిస్తున్న వాహనాలను మంగళవారం రాత్రి నార్సింగ్ సర్కిల్ కార్పొరేషన్ అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టి వ్యర్థాలను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు, టిప్పర్ వాహనాలను పట్టుకొని మున్సిపల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని వాహనదారులపై 45 వేల రూపాయలను జరిమానా విధించారు. ఈ సందర్భంగా అక్రమంగా వ్యర్థాలను తరలించడం, అనధికార ప్రదేశాల్లో డంపింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి హెచ్చరించారు. సర్కిల్ పరిధిలో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి శానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై సమగ్ర సమీక్ష

పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో షాద్‌నగర్ డివిజన్‌కు సంబంధించిన వివిధ రెవెన్యూ అంశాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ రెవెన్యూ అంశాలు, సర్వే సంబంధిత పనుల పురోగతి తదితర అంశాలను సమీక్షించారు. పెండింగ్ పనులను ప్రాధాన్యతతో చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు సత్వరంగా అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో షాద్‌నగర్ ఆర్డీఓతో పాటు సంబంధిత డివిజనల్ తహసీల్దార్లు, ఏడిఎస్‌ఎల్‌ఆర్, డీసీఎస్ఓ , డిఎంసిఎస్ , మండల సర్వేయర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి

రంగారెడ్డి జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ

తనకిలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి



**( లోకల్ గైడ్ షాద్ నగర్ )** : రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి బుధవారం షాద్నగర్ నియోజకవర్గం లోని కొందుర్గ్ మరియు చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, రోగుల హాజరు, సిబ్బంది విధుల నిర్వహణ, మందుల నిల్వలు, ల్యాబొరేటరీ సేవలు, ప్రసవ సేవలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆసుపత్రిలో పారిశుద్ధ్య ప్రమాణాలను పాటించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ స్వర్ణ కుమారి సూచించారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు

అభినందించిన ప్రిన్సిపాల్ నాగ తులసి వైస్ ప్రిన్సిపల్ వెంకటకృష్ణ

కరాటే మాస్టర్ సాయినాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎంపిక



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** సెప్టెంబర్ 6 న మహారాష్ట్రలోని మై హెయిర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు షాద్ నగర్ పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ కరాటే మాస్టర్ సాయినాథ్ యాదవ్ మీడియాకు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఢిల్లీ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగ తులసి, వైస్ ప్రిన్సిపాల్ వెంకట్ కృష్ణ స్కూల్ కరాటే మాస్టర్ సాయినాథ్ యాదవ్ అభినందించారు. విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి తమ గెలుపుతో పాఠశాలకు కరాటే మాస్టర్ కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు కరాటే మాస్టర్ తదితరులు పాల్గొన్నారు

## జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ.

క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి.

సర్పంచ్ డి. మల్లేశం.




**లోకల్ గైడ్/బంట్వారం:** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని బంట్వారం గ్రామ సర్పంచ్ డి. మల్లేశం అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ... విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైనదని అన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి ప్రవర్తన అలవర్చుకుని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనతో పాటు వారి విద్యాభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూనిఫాంల పంపిణీతో విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వినాయక విగ్రహాల విక్రయం, రవాణాలో విద్యుత్ భద్రతపై టీజీఎన్‌పీడీసీఎల్ సూచనలు

**ఖమ్మం: లోకల్ గైడ్:** ఈ నెల 14న వినాయక చవితి సందర్భంగా ఖమ్మం నగరంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వినాయక విగ్రహాల విక్రయం మరియు రవాణా జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని టీజీఎన్‌పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి సూచించారు. భారీ వినాయక విగ్రహాలను విక్రయించే నిర్వాహకులు, రవాణా చేసే వారు విగ్రహం ఎత్తు విద్యుత్ వైర్లకు తగలకుండా, తగిన సురక్షిత దూరం ఉండేలా ముందుగానే పరిశీలించుకోవాలని సూచించారు. విగ్రహాలను తరలించే మార్గంలో ఎక్కడైనా విద్యుత్ వైర్లకు విగ్రహం తగిలే అవకాశం ఉన్నట్లు గుర్తించినా, విద్యుత్ వైర్లతో తాకే పరిస్థితి ఉన్నా వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.విగ్రహాల రవాణా సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా సంబంధిత ఆపరేషన్ డివిజన్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. అలాగే విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్, బ్రాడ్‌బ్యాండ్ వైర్లు సరైన ఎత్తులో, సక్రమంగా కట్టివేయాలని సంబంధిత కేబుల్ మరియు బ్రాడ్‌బ్యాండ్ ఆపరేటర్లకు సూచించారు.వినాయక విగ్రహాల విక్రేతలు, నిర్వాహకులు మరియు రవాణా సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు పాటించి, విద్యుత్ వైర్లకు సురక్షిత దూరం ఉండేలా చూసుకోవడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి కోరారు.

విద్యుత్ సంబంధిత సమస్యలు లేదా అత్యవసర పరిస్థితులపై సమాచారం కోసం:
టోల్‌ఫ్రీ నంబర్: 1912
కంట్రోల్ రూమ్ నంబర్: 8712483490

## చర్ల విద్యార్థినికి గిన్నిస్ వరల్డ్ రికార్డు

ప్రపంచ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ.. లేక్ష్మశ్రీకి ఘన సన్మానం



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** చర్ల మండలానికి చెందిన చిన్నారి నంబూరి లేక్ష్మశ్రీ అరుదైన ప్రతిభతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించింది. హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన ప్రపంచ స్థాయి కరాటే పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం 6వ తరగతి విద్యార్థిని లేక్ష్మశ్రీని బుధవారం సాయంత్రం మండల ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లేక్ష్మశ్రీతో పాటు కరాటే శిక్షకులు యు. ముత్తు, తల్లిదండ్రులు నంబూరి శ్రీనివాసరావు, అశ్వినిలను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాహుల్ విద్యాలయం ఉపాధ్యాయ బృందం, 'మీకోసం మేమున్నాం' టీం ఛైర్మన్ లయన్ నీలి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చిన్న వయసులోనే కరాటేలో ప్రతిభ కనబరిచి చర్ల పేరును ప్రపంచ రికార్డుల్లో నిలిపిన లేక్ష్మశ్రీని అభినందించారు. ఆమె ప్రతిభను జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లాలని, తద్వారా మండలంలోని విద్యార్థులకు మరింత స్ఫూర్తి కలుగుతుందని అన్నారు.

# మా వెయ్యి రోజుల అభివృద్ధి లెక్క ఇదిగో.!! మీ

పదేళ్ల లెక్క ఏమిటో చెప్పండి.!?

మీ పదేళ్ల పాలనాభివృద్ధిపై చర్చకు సిద్దమా.!!?

విపక్షాలకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 2: :** మా కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనాభివృద్ధి లెక్క ఇదిగో .! మీ పదేళ్ల బీ ఆర్ ఎస్ పాలన లెక్కేమిటో చెప్పాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రశ్నించారు. బుదవారం వనపర్తి జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనుల పై విపక్షాలు చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. రూ.2,389 కోట్ల అభివృద్ధి శ్వేతపత్రంతో లెక్క చెబుతామని ఆయన ఉద్వేగభరితంగా చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.2,389 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, ఆరు గ్యారంటీల అమలుకు సుమారు రూ.1,000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, తమ ప్రభుత్వం 1000 రోజుల్లో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా.? అంటూ ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, తమ ప్రభుత్వంపై విమర్శలు చేసే వారు గత పదేళ్లలో ఏం చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. “మా 1000 రోజుల అభివృద్ధి లెక్క ఇదిగో.. మీ పదేళ్ల లెక్క ఏమిటో చెప్పండి” అంటూ ప్రతిపక్ష నేతలను నిలదీశారు.

కేఎల్‌ఐపై ఎవరి వాటా ఎంత.!?

కల్వకుర్తి ఎత్తిపోతల పథకంపై కాంగ్రెస్ ఏమీ చేయలేదంటూ చేస్తున్న విమర్శలను ఎమ్మెల్యే తిప్పికొట్టారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి హయాంలో డీ-5, డీ-8, బుద్ధారం ప్రాంతాల్లో వేల ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించేందుకు పనులు జరిగాయన్నారు. కర్నెతండా, బుద్ధారం, ఖిల్లాఘణపురం బ్రాంచ్ కెనాల్‌కు సంబంధించి సుమారు 45 వేల ఎకరాలకు నీరందించే పనులకు టెండర్లు పూర్తయ్యాయని, 50 శాతం పనులు గతంలో జరిగితే మిగిలిన పనులను తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తామే ప్రారంభించి పూర్తి చేశామని చెప్పుకోవడం సరికాదని, గతంలో చేసిన పనులకు ఇప్పుడు రాజకీయ రంగు పులుముతున్నారని విమర్శించారు. కేఎల్‌ఐలో 90 శాతం




పనులు పూర్తయిన తర్వాత మిగిలిన 10 శాతం పనులు చేసి మొత్తం తామే పూర్తి చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

నా డబ్బులు తిన్నాలేదు అంటే వెంకటేశ్వరస్వామి గుడికి రండి...

తనపై వస్తున్న వ్యక్తిగత ఆరోపణలపైనా ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. “నేను కూలీని.. నా డబ్బులు పందికొక్కులు తిన్నారో లేదో తేల్చుకుందాం. వెంకటేశ్వరస్వామి గుడికి రండి.. నేను వస్తా.. మీరు సిద్ధమా?” అంటూ సవాల్ విసిరారు.తాను భూమి కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనని, ఆ వ్యవహారానికి జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి సాక్షిగా ఉన్నారని చెప్పారు. 39 గుంటల భూమిని ఎవరి పేరున రాసి ఇవ్వమన్నా ఇస్తాన న్నారు. దీనిపై రఘుపతిరెడ్డి మీడియా సమావేశం పెట్టి వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

వెలిగొండపై పదేళ్లలో ఏం చేశారు..?

వెలిగొండ ప్రాజెక్టును అడ్డుకోవాలని కోరుతూ గత పదేళ్లలో ఏం చేశారో ప్రతిపక్ష నేతలు సమాధానం చెప్పాలని మేఘారెడ్డి ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి, వెలిగొండ, కేఎల్‌ఐ ప్రాజెక్టుల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు.నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణకు రూ.182 కోట్లు చెల్లించామని, అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందని తెలిపారు.

“ప్రధాన నాయకుడు ఎక్కడ..?”

బీఆర్‌ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే.. “1000 రోజుల్లో 22 కోట్ల జీతం ఇచ్చాం.. 22 రూపాయల పని చేశారా?” అంటూ ప్రశ్నించారు. తమ ప్రభుత్వం లోటుపాట్లను సరిచేస్తూ 76 వేల ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో వేలాది పాఠశాలలు మూతప డ్డాయని ఆరోపించారు.పింఛన్ల విషయం లోనూ గత ప్రభుత్వాన్ని నిలదీశా రు.వయస్సు పరిమితిని 58 నుంచి 61 సంవత్సరా లకు పెంచింది ఎవరి ప్రభుత్వ మో ప్రజలకు తెలుసన్నారు. ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని వారు ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శిం చడం హాస్యాస్పదమన్నారు.

“ప్రజల ముందే లెక్కలు తేల్చుకుందాం”..

డీసీసీ జిల్లా అధ్యక్షుడు శివసేనారెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలు ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. మేధావులమని చెప్పుకునే నాయకులు ప్రజలకు ఎలాంటి దారి చూపుతున్నారో ఆలోచించుకోవాల న్నారు.“మీకన్నా మేము మూడు ఆకులు ఎక్కువే చదువుకున్నాం. బూట్లు నాకే వ్యవస్థ ఎవరిదో ప్రజలకు తెలుసు” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో అప్పుల చెల్లింపులకు భారీగా నిధులు వెచ్చిస్తూ, ఇరిగేషన్ రంగానికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.పాలమూరు-రంగారెడ్డి, కేఎల్ఐ ప్రాజెక్టులను తామే ప్రారంభించి పూర్తి చేశామని చెప్పుకునే ముందు గత పదేళ్ల లెక్క చెప్పాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. వనపర్తి నియోజకవర్గంలో తమ ప్రభుత్వం చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిని ప్రజల ముందుంచుతా మని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్. మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, లక్కాకుల సతీష్ జి ల్లా పార్టీ కార్యవర్గం, కౌన్సిలర్లు, సర్పంచు లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలి...

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** నేషనల్ హైవే 63బాధిత రైతులంతా కలిసి బిజెపి ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఏఓ రమేష్ కు భూ సేకరణ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు తుల మధుసూదన్ రావు మాట్లాడుతు నేషనల్ హైవే 63రోడ్డు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఆర్మూర్ నుండి మంచిర్యాల వరకు ప్రణాళికలు సిద్ధం చేయగా 2018లో గ్రీన్ ఫీల్డ్ హైవేగా సర్వే చేశారు.సర్వే రిపోర్ట్ ఆధారంగా కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బడా పెట్టుబడిదారులు వారి ఆస్తులు భూములు కాపాడుకునేందుకు మంచిర్యాల జిల్లాకు చెందిన ఒక రాష్ట్ర స్థాయి నాయకుడిగా చెప్పుకొని తిరిగే దళారి ద్వారా,సర్వే చేసిన అలైన్మెంట్ రోడ్డును సర్వే లోనే మూసి వేసారని ఆరోపించారు.తర్వాత కేంద్ర ప్రభుత్వం మరొక అలైన్మెంట్ కోరగా స్థానిక అధికారులు ఇప్పటికే అందుబాటులో ఉండి ప్రజలు ఉపయోగించుకుంటున్న మంచిర్యాల లక్షెటిపేట్ రాయపట్నం రోడ్డును అభివృద్ధి చేసినట్లయితే భూ సేకరణ కోసం ఏ విధమైన నిధులు వెచ్చించవలసిన అవసరం లేదని,ఎవరికి ఎలాంటి ఆస్తి నష్టం జరగడం లేదని,రోడ్డు సైతం సరళరేఖలో ఉందని,గోదావరి నదిపై ఇప్పటికే ఒక వంతెన నిర్మాణం చేసి ఉన్నందున నిర్మాణ వ్యయం కూడా తగ్గించుకోవచ్చని ఆలోచనతో ప్రభుత్వం బ్రౌన్ ఫీల్డ్ గా మార్చి 2023లో గెజిట్ పాస్ చేసిందని అన్నారు.ఈ విషయంలో కూడా రాజకీయ దళారి అవినీతిపరుడైన ఒక రాజకీయ నాయకుడు నాటి మాజీ పార్లమెంట్ సభ్యుడైన వివేక్ వెంకటస్వామితో చేతులు కలిపి లక్షెటిపేట ప్రాంతంలో గోదావరి నది వెంబడి భూములను కలిగి ఉన్న కార్పొరేట్ శక్తులకు గులాములుగా మారి వారి ఎంగిలిమితులకు ఆశపడి,ఢిల్లీలో ఉన్న



మంత్రి,అధికారులను తప్పుదారి పట్టించి బ్రౌన్ ఫీల్డ్ ని గ్రీన్ ఫీల్డ్ గా మార్చి వందలాది మంది రైతుల భూములు కోల్పోయే విధంగా వీరి స్వార్థ ప్రయోజనాల కోసం రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.చివరికి కోర్టును ఆశ్రయించగా కోర్టు రైతుల పక్షాన నిలబడి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వగా నేషనల్ హైవే అధికారులు కూడా కార్పొరేట్ శక్తులకు తలొగ్గిన సందర్భంలో కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని అన్నారు.చివరికి రైతుల పక్షాన నిలబడ్డ న్యాయవాది కూడా కార్పొరేట్ శక్తుల కుట్రలో ఇరికి కేసును నిర్వీర్యం చేసే పరిస్థితికి తీసుకొచ్చిన సందర్భంలో కోర్టు రైతులకు 4వారాల గడువు సమయం ఇచ్చిందని,రైతులకు అనుకూలంగా ఇచ్చిన తీర్పుపై స్టే విధించిందని,కోర్టు కేవలం స్టే విధించింది కానీ ప్రభుత్వానికి అనుకూలంగా ఎక్కడా కూడా ఆదేశాలు ఇవ్వలేదు,కానీ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కేసు వీగిపోయినట్లుగా కోర్టు ఆదేశాలు ఇచ్చినట్లుగా ఈ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ఆత్రుతతో రైతులు జీవితాలు ఏమైపోయినా తనకు సంబంధం లేదనే విధంగా వ్యవహరిస్తు నోటీసుల ప్రక్రియ వేగవంతం చేస్తు అవార్డులు అందజేయాలని ఆదేశాలు జారీ చేయడం బాహ్యామైన అవినీతి చర్య అని అన్నారు.2014లో ఇదే జిల్లా కలెక్టర్ రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుంది వారికి న్యాయం చేయండి బ్రౌన్ ఫీల్డ్ నే తిరిగి పునరుద్ధరించాలని,గ్రీన్ ఫీల్డ్ విరమించుకోవాలని చెప్పి ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపిన ఆయన ఈరోజు ఎవరికీ తలొగ్గి ఇంత వేగంగా నోటీసుల ప్రక్రియలో రెవెన్యూ శాఖను వేగవంతం చేయడం చూస్తుంటే ఆయన పని తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు.లక్షేపేటలోని కార్పొరేట్ శక్తులే కలెక్టర్ ను కూడా ప్రభావితం చేసాయెమోనని అనుమానం వ్యక్తం అవుతుందని పేర్కొన్నారు.గతంలో ఈ రోడ్డు నిర్మాణం వల్ల గ్రీన్ ఫీల్డ్,బ్రౌన్ ఫీల్డ్ తేడాలపై ప్రభుత్వానికి వచ్చే నష్టం రైతులకు జరుగుతున్న నష్టాలపై స్పష్టంగా రైతుల పక్షాన నిలబడ్డ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు,ప్రస్తుత చెన్నూరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి వివేక్ రైతులకు మీ నియోజకవర్గంలో చేసిన అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.వెంటనే మంచిర్యాల ఎమ్మెల్యే జోక్యం చేసుకొని రైతులకు అండగా నిలబడి ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకునే విధంగా కలెక్టర్ పై ఒత్తిడి తెచ్చి గ్రీన్ ఫీల్డ్ ని బ్రౌన్ ఫీల్డ్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు,కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేసి,బ్రౌన్ ఫీల్డ్ గా నేషనల్ హైవే 63నిర్మాణం జరిగే విధంగా కృషి చేసి,కాంగ్రెస్ పార్టీ రైతుల క్షేమం కోరే పార్టీగా నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాధిత రైతులు లగిశెట్టి రాజమౌళి,జనార్దన్ రెడ్డి,మల్లేష్,ఉస్మాన్ పాష,లింగయ్య,పోచమ్మ,చాంద్ మియా,సుశీల,నల్ల రమేష్,కొమ్ము సత్తయ్య,జి మహేష్,ఎం శ్రీనివాస్,దాస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శిరీష హత్యపై ఐద్వా ఆగ్రహం!

మహిళల రక్షణలో ప్రభుత్వ వైఫల్యం.. నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి డిమాండ్



**కారేపల్లి (సింగరేణి): సెప్టెంబర్ 2, లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన నర్సింగ్ విద్యార్థిని ఉకే శిరీషపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. బుధవారం కారేపల్లిలో సూరపాక ధనమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమావతి మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ ప్రాంతంలో ఉన్న ప్రేమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నర్సుగా పనిచేస్తున్న శిరీష తన గదిలో రాత్రి నిద్రిస్తున్న సమయంలో దారుణ అత్యాచారానికి గురైందని తెలిపారు. మహిళలపై అత్యాచారాలు, హత్యలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతోందని ఉమావతి విమర్శించారు. మహిళా రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేసి, నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. అత్యాచారం, హత్యకు గురైన శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. మహిళలకు పూర్తి భద్రత కల్పించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఉమావతి అన్నారు. ఈ కార్యక్రమంలో కేశగాని నీలిమ, చల్ల మల్లమ్మ, బానోతు సరోజిని, సోమందుల నాగమణి, పాయం వరలక్ష్మి, వజా లక్ష్మి, అజ్మేర జ్యోతి, పోతర్ల సునీత, బొమ్మల ధనమ్మ, సరూపరాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు...

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం...జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 13వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం, సెప్టెంబర్ 2: లోకల్ గైడ్:** ఖమ్మం జిల్లాలో బీసీ మహిళలను ఆర్థికంగా స్వావలంబన కలిగిన మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమశాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఖమ్మం జిల్లాలో ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళలు బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలై ఉండాలని, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలు, అలాగే మేరా/మేరు కమ్యూనిటీకి చెందిన మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షలకు మించకూడదని, తెల్ల రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం క్రింద అవకాశం ఉంటుందని, కుట్టు వృత్తిలో నైపుణ్యం కలిగిన వారికి, అలాగే కనీస ప్రాథమిక అక్షరాస్యత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులను *tgobmms.cgg.gov.in పోర్టల్ ద్వారా సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.

## కేసీఆర్ తీరుకు నిరసనగా కరకగూడెంలో కాంగ్రెస్ బైక్ ర్యాలీ



**కరకగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :** అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురాని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలని కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ, డీసీసీ అధ్యక్షుల పిలుపు మేరకు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో బుధవారం కరకగూడెం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి పెట్రోల్ బంక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్--రాజీవ్ సెంటర్‌లో కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా, ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం కేసీఆర్ బాధ్యత అని అన్నారు. ఎమ్మెల్యే జీతం, భద్రతా సిబ్బంది, బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలు తదితర సౌకర్యాల కోసం ప్రజాధనం ఖర్చవుతున్న నేపథ్యంలో ప్రజల కోసం అసెంబ్లీకి వచ్చి వారి సమస్యలపై పోరాడాలని అన్నారు. ప్రజలపై ప్రేమ, బాధ్యత ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తోందని, మండల కేంద్రాల్లో ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహిస్తూ సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఇక్బాల్ హుస్సేన్ విమర్శించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు, బీసీ బంధు, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్, పోడు భూములకు పట్టాలు, భద్రాచలం రామాలయ అభివృద్ధికి నిధులు తదితర హామీలను ప్రస్తావిస్తూ గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. హామీలను అమలు చేయని కేసీఆర్ ఇప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

# బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ కోసం మెగా హెల్త్ క్యాంప్



**లోకల్ గైడ్ : కరీంనగర్:** వాసుదేవ హాస్పిటల్ మరియు ఔాౕ నూవీజూాజాూ=జు, అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137గా సహకారంతో బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఉదయం వాకింగ్ చేసే వారి కోసం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉదయం 5:00 గంటల నుంచి 9:00 గంటల వరకు జరిగిన ఈ ఆరోగ్య శిబిరంలో పలువురు మార్నింగ్ వాకర్స్ పాల్గొన్నారు. ఈ శిబిరంలో 100 మందికి పైగా వ్యక్తులకు బ్లడ్ షుగర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో ఎక్కువమందికి రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణంగా ఉండగా, కొంతమందిలో స్వల్పంగా షుగర్ స్థాయిలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస ఎలగందుల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా బీపీ, బ్లడ్ షుగర్ మరియు థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శరీర బరువును నియంత్రణలో ఉంచుకుని దీవీ× సాధారణ స్థాయిలో ఉండేలా చూసుకోవాలని, సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు నిత్య వ్యాయామం చేసి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని సూచించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో వాసుదేవ హాస్పిటల్ వైద్య బృందానికి చెందిన డాక్టర్ సౌమ్య ఎలగందుల, డాక్టర్ సాయి మేఘనా, డాక్టర్ ప్రీతమ్, డాక్టర్ తేజస్విని మరియు డాక్టర్ సునీల్ పాల్గొని వాకర్స్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు. అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137గా తరఫున డిస్ట్రిక్ట్ గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి మరియు పులాల శ్యామ్ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించారు. వాసుదేవ హాస్పిటల్ సిబ్బంది కూడా హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించడంలో చురుకుగా పాల్గొన్నారు. ఇలాంటి ఆరోగ్య పరీక్షలు మరియు అవగాహనా కార్యక్రమాల ద్వారా ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడంతో పాటు, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచి, ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రోత్సహించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## రాబోయేరోజులు కాంగ్రెస్ నాయకులకు నిద్రలేని రోజులే

**– నారాయణపేటలో 420 అడుగుల ఫ్లెక్సీతో భారీ నిరసన**

**– హామీలు అమలు చేసే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తాం**

**– మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి**



**నారాయణపేట సెప్టెంబర్ 2:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినప్పటికీ, ఎన్నికల సమయంలో ప్రజ లకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు, 420 హామీల్లో అనేకం ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షు లు, మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎస్. రాజేందర్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వా నికి రాబోయే 800 రోజులు నిద్రలేని రోజులేనని అన్నా రు. గౌరవ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నారాయణ పేట జిల్లా కేంద్రంలో బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో బుధ వారం భారీ నిరసన కార్య క్రమం చేపట్టారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను గుర్తు చేస్తూ 420 హామీలతో రూపొందించిన 420 అడు గుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిం చి, అనంతరం పట్టణంలో పెద్ద ఎత్తున డప్పు, వాయి ద్యాలతో ర్యాలీ నిర్వహిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదా లు చేస్తూ హామీల అమలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా రాజేందర్‌రెడ్డి మాట్లా డుతూ ఎన్నికల సమయం లో రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీ లు ఇచ్చిందన్నారు. అధికా రంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేల సాయం, మహిళలకు హామీ ఇచ్చిన తులం బంగారం, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు వంటి హామీలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు బీమా, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవా లని కోరారు. పేద, మధ్య తరగతి కుటుంబాలపై భారం పెంచకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తాగునీరు, విద్యుత్, రహ దారులు, ఇతర మౌలిక సదుపాయాలను పూర్తిస్థా యిలో కల్పించాలని డిమాండ్ చేశారు. ఆసు పత్రిలో ఇటీవల చోటుచే సుకున్న వరుస మరణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసు కోవాలని కోరారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని ఆయ న స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి ప్రజా సమస్య ను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభు త్వాన్ని ప్రశ్నిస్తామని తెలి పారు. ఎన్నికల సమయం లో ఇచ్చిన ప్రతి హామీని గుర్తుచేస్తూ, ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతర పోరా టం చేస్తుందని, హామీలన్నీ అమలు చేసే వరకు ప్రభు త్వంపై ఒత్తిడి కొనసాగి స్తామనిస్పష్టం చేశారు. రాబోయే 800 రోజులు కాంగ్రెస్ నాయకులకు ప్రజ ల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన నిద్రలేని రోజు లేనని హెచ్చరించారు. తన హాయంలో నారాయణపేట లో ఏర్పాటు చేసిన విద్యు త్ స్తంభాలకు నేడు చెడి పోయిన కొన్ని బల్బులను మార్చలేని దౌర్భాగ్య పరిస్థి తి ఏర్పడడం చాలా బాధా కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకు లు భారీగా పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:8.నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి

## మాదారానికి మహా వరం.. విద్యుత్ సబ్‌స్టేషన్‌కు అడుగులు!

**పొంగులేటి--భట్టి చొరవతో రూ.3.50 కోట్లతో సబ్‌స్టేషన్.. మాదారం సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్**



**కారేపల్లి (సింగరేణి ) : సెప్టెంబర్ 2, లోకల్ గైడ్ న్యూస్ :** సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. నూతనంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్కల చొరవతో సుమారు రూ.3.50 కోట్ల వ్యయంతో సబ్‌స్టేషన్ ఏర్పాటు కానుండటంతో మాదారం, పరిసర గ్రామాల ప్రజలు, రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. బుధవారం వైకుంఠధామం సమీపంలోని డంపింగ్‌యార్డు పక్కన ఎంపిక చేసిన సుమారు 25 గుంటల స్థలాన్ని మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్ ఆధ్వర్యంలో చదును చేయించారు. నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మాదారం సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న లోవోల్టేజీ, విద్యుత్ సరఫరా అంతరాయాలకు సబ్‌స్టేషన్ ఏర్పాటు శాశ్వత పరిష్కారం చూపనుందని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక రైతులు పంట నష్టాలను చవిచూడాల్సి వస్తోందని తెలిపారు. సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే మెరుగైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని పేర్కొన్నారు. త్వరలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక--విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఎంపీల సమక్షంలో సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. అదే కార్యక్రమంలో స్త్రీశక్తి, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు కూడా శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ కోరారు.

## పదోన్నతి పొందిన బీసీ డెవలప్‌మెంట్ అధికారిణి జి.జ్యోతికి కలెక్టర్ దివాకర టిఎస్ అభినందనలు



**ఖమ్మం: లోకల్ గైడ్:** ఖమ్మం జిల్లా బీసీ డెవలప్‌మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తూ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన జి. జ్యోతి బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ దివాకర టి.ఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్కను కలెక్టర్‌కు అందజేశారు. పదోన్నతి పొందిన జ్యోతికి కలెక్టర్ దివాకర టిఎస్ అభినందనలు తెలియజేసి, నూతన బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.

# కేసీఆర్ మాట నిజమైంది...

**కాంగ్రెస్ పార్టీని నమ్మితే ఆగమవుతాం .!!**

**ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన రేవంత్ రెడ్డి పాలన.**

**రాష్ట్రంలో కేసీఆర్ పాలన రావడం కాయం.**

**మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి.**






**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 2:** కాంగ్రెస్ పార్టీని నమ్మితే ఆగమవుతామని చెప్పిన కేసీఆర్ అన్న మాట నిజమైందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.బుధవారం వనపర్తి పట్టణం రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన వైఫల్యంపై బీ ఆర్ ఎస్ నిరసన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన రేవంత్ రెడ్డి ప్రభుత్వా నికి పాలించే నైతికత లేదన్నారు . కేసీఆర్ సంక్షేమ పాలన మళ్ళీ రావడం తథ్యమనీ,రాష్ట్రంలో సుభిక్షంగా పాలన సాగడం ఖాయమన్నారు . ప్రజలు అధైర్యపడ వద్దని, అందుకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దినాలు దగ్గర పడ్డాయి ఖచ్చితంగా చెప్పగలనన్నారు . కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలు,420హామీలు,11డిక్లేషన్లు అమలు చేయలేదన్నారు. తెలంగాణ తెచ్చి అభివృద్ధి నీ అగ్రభాగంలో నిలిపిన కేసీఆర్ ని తూలనాడడం రేవంత్ రెడ్డికి తగదని ఆయన హెచ్చరించారు. 33నెలల పాలనలో 100రోజుల గడువు హామీలు 1000రోజులైనా పూర్తి చేయలేదన్నారు .సిగ్గులేకుండా హెడ్ లైన్ లో పేపర్ ప్రకటనలు ఇస్తున్నారని ఆయన చెప్పారు. ఉద్యోగస్తులు రేవంత్ రెడ్డికి శాపనార్థాలు పెడుతున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలు వారం రోజుల పాటు పిండప్రదానం ద్వారా నిరసన వ్యక్తం చేశారన్నారు. ప్రజలు నమ్మే పరిస్థితిలో కాంగ్రెస్ లేదన్నారు. రైతులు నమ్మి హరిగోస పడుతున్నారని ఆయనతెలిపారు. రెప్పపాటు కరెంట్ కోతలు లేకుండా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. యూరియా కోసం రైతులు రోడ్లపై పడిగాపులు పడాల్సివస్తుం దన్నారు. నికర జలాలు ఆంధ్రావాళ్ళు దోచుకుపోతుంటే రేవంత్ మొద్దు నిద్ర వీడటం లేదన్నారు. చంద్రబాబు మెప్పు కోసం రేవంత్ రైతులను దగా చేస్తున్నారని చెప్పారు. మోదీ, చంద్రబాబు, రేవంత్ ఒక్కటై తెలంగాణ నీటి వాటాను ఆంధ్రకు అందిస్తున్నారని ఆయన విమర్శించారు . వెయ్యి రోజులలో లక్షా అబద్ధాలతో రేవంత్ పాలన కొనసాగిందన్నారు . విదేశీ విద్య కోసం 20లక్షలు కేసీఆర్ అందించారన్నారు . నిరుద్యోగ భృతి ఒక్కొక్కరికి 2లక్షల 30వేలు సర్కార్ బకాయి పడ్డదన్నారు. కేసీఆర్ 2లక్షల 5వేల మందికి ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి 1లక్షా 63వేల ఉద్యోగాలు ఇచ్చి 43వేల ఉద్యోగాలకు సర్వం సిద్ధం చేశారన్నారు.

కేసీఆర్ ఆచరించిన వ్యవసాయ అభివృద్ధి వల్ల రూ: 2.5కోట్ల మందికి ఉపాధి కల్పించారన్నారు.

నూతన పరిశ్రమల వల్ల బీ ఆర్ ఎస్ ప్రభుత్వం16లక్షల యువతకు ఉపాధి కల్పించిందన్నారు . ఇందిరమ్మ ఇండ్లపేరిట ప్రచారానికి వేల కోట్ల ఖర్చు చేశారన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటిశ్రీధర్, రమేష్ గౌడ్, బి.లక్ష్మయ్య, నందిమల్ల అశోక్, లక్ష్మారెడ్డి,కృష్ణా నాయక్, గంధంపరం జ్యోతి,రాజానగరం విజయ్ కుమార్,వెంకట్ సాగర్, కె.మాణిక్యం,వనం.రాములు,రాళ్ళ.కృష్ణయ్య,వెంకటస్వామి,ఏం.తిరుపతయ్య,మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం.తిరుమల్,నాగన్నయాదవ్,బండారుంకృష్ణ,కాగితాల.లక్ష్మీనారాయణ, కౌన్సిలర్స్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్,స్వాతి హరిబాబు,శంకరమ్మ బాబు నాయక్,ఏర్వఅరుణ శ్రీనివాసులు, శిరీష రమేశ్ గౌడ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హక్కులు అణిచివేస్తే సమరశీల ఉద్యమాలు నిర్మిస్తాం - ఎస్ఎఫ్ఐ

**ఇబ్రహీంపట్నం కేంద్రంలో వైష్ణవి ఫంక్షన్ హాల్ జరిగిన సదస్సుకు**

**హాజరైన ఎస్ఎఫ్ఐ ఆలిండియా సహాయ కార్యదర్శి కామ్రేడ్" ఐషి గోష్"**






**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 2 ( లోకల్ గైడ్ ):** విద్యావ్యవస్థను ప్రైవేటీకరిస్తూ, ప్రశ్నించే విద్యార్థుల భవిష్యత్తును వ్యాపార సరుకుగా మారుస్తున్న పాలకుల నిరంకుశ విధానాలపై ఎస్ఎఫ్ఐ అఖిల భారత జాయింట్ సెక్రటరీ, జేఎన్‌యూ విద్యార్థి యూనియన్ మాజీ అధ్యక్షురాలు ఐషీ ఘోష్ నిప్పులు చెరిగారు. హాలు కిటకిటలాడేలా తరలివచ్చిన విద్యార్థి, యువజన లోకంతో సభ మార్మోగగా-ఆద్యంతం అలవోకగా, స్ఫూర్తిదాయకంగా యువతను ఉద్దేశించి ప్రసంగిస్తూ జంతర్ మంతర్ వేదికగా సాగిన చారిత్రాత్మక విద్యార్థి ఉద్యమ విజయం కేవలం కొద్దిమందిది కాదని, స్వాతంత్ర్య సమరయోధుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని రోడ్లపైకి వచ్చిన ఈ తరం మొత్తానిదని ఐషీ ఘోష్ స్పష్టం చేశారు.అధికార పీఠాల్లో కూర్చున్న నిరంకుశ పాలకుల బలం కంటే- వీధుల్లో నిలబడిన ప్రజల ఐక్య శక్తే ఎల్లప్పుడూ మహత్తరమైనదని చరిత్ర నిరూపించింది' అని ఆమె ఉద్ఘాటించారు. 12 ఏళ్ల కడుపుకోత విద్యార్థులను పరాన్నజీవులుగా మార్చిన వ్యవస్థ ఢిల్లీ జంతర్ మంతర్ ఉద్యమం: ఆకస్మికంగా ఊడిపడలేదని, గత 12 ఏళ్లుగా ఈ దేశంలో పాలకుల వినాశకర విధానాల వల్ల కుమిలిపోతున్న యువత ఆక్రోశానికి అది ప్రతిరూపమని ఆమె పేర్కొన్నారు. మే 15న సుప్రీంకోర్టు విచారణలో రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారు విద్యార్థులను 'రక్తపింజరులు', 'పరాన్నజీవులు' అని సంబోధించడాన్ని ఆమె తీవ్రంగా నిరసించారు.శ్రమజీవుల పిల్లలెవరూ పరాన్నజీవులుగా మారాలని కోరుకోలేదని, ఈ దళారీ వ్యవస్థే వారిని వీధుల్లోకి నెట్టిందని ఐషీ ఘోష్ దుయ్యబట్టారు.




నీట్ పేపర్ లీకేజీలు,కన్నీళ్ల వ్యాపారం:

2026లో ఇప్పుడు జరుగుతున్న 'నీట్' ప్రశ్నాపత్రాల లీకేజీలు కొత్తవేమీ కావని, 2024లోనూ ఇదే జాతీయ పరీక్షల సంస్థ(ఎన్టీఏ) హయాంలో పేపర్లు లీకయ్యాయని ఆమె ధ్వజమెత్తారు.రోజుకు 10-12 గంటలు కష్టపడి, ఆటపాటలను త్యాగం చేసి చదువుకుంటున్న విద్యార్థుల జీవితాలతో ఎన్టీఏ ఆడుకుంటోందని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ వ్యాపారులకు తాకట్టు పెడుతోందని ఆరోపించారు.22 మంది విద్యార్థుల బలవన్మరణాలు పోటీ పరీక్షల కుంభకోణాలు, పేపర్ లీకేజీల వల్ల మనోవేదనకు గురై ఆత్మహత్యలు చేసుకున్న ఆ 22 మంది విద్యార్థుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐషీ ఘోష్ నిలదీశారు. అవి ఆత్మహత్యలు కావు, పాలకుల అసంబద్ధ విధానాలు చేసిన దారుణమైన 'ఇన్‌స్టిట్యూషనల్ మర్డర్స్'(సంస్థాగత హత్యలు) అని ఆమె మండిపడ్డారు.గత 7 ఏళ్లలో దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో ఆవుల కొట్టాల్లో, గేదెల పాకల్లో ప్రభుత్వ బడులు నడుస్తున్నాయని పేర్కొన్నారు.ఫ్లెక్సీలకు, విగ్రహాలకు, డీజే పార్టీలకు వందల కోట్లు తగలేసే పాలకులకు-దేశానికి వెన్నుముక లాంటి విద్యావ్యవస్థకు పైసా కేటాయించడానికి మనసు రావడం లేదని విమర్శించారు.జంతర్ మంతర్‌లో తనకు ఎదురైన ఒక యూపీ యువకుడి కథను ఐషీ ఘోష్ గుర్తు చేసుకున్నారు. డిగ్రీ పూర్తి చేసి, నాలుగేళ్లు పోటీ పరీక్షలు రాసినా ప్రశ్నాపత్రాల లీకేజీల దేశ యువశక్తిని ఇలా వీధుల్లో దిక్కులేని వారిగా మార్చడమేనా పాలకుల నవభారత వికాసం? అని ప్రశ్నించారు.స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 ఏళ్లవుతున్నా- ఈ దేశంలో విద్యార్థికి బ్రతకడం కంటే చావడం సులభంగా మారడం మన సామాజిక విఫలత్వానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు.జంతర్ మంతర్ ఉద్యమాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ ఢిల్లీలో 4 కిలోమీటర్ల మేర ఇంటర్నెట్ జామర్లు పెట్టిందని ఐషీ ఘోష్ వెల్లడించారు.అయినా విద్యార్థులు భయపడక, 5 కిలోమీటర్లు నడిచివెళ్లి వైఫై ఉన్న చోట నిరసన వీడియోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసి వచ్చి మరీ పోరాడారని- పాలకుల ఆంక్షలు ఈ తరం ఆక్రోశాన్ని ఆపలేవని రుజువు చేశారని అన్నారు.21 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఢిల్లీ పోలీసులు తెల్లకాగితం మడతబెట్టినట్లు సివిల్ దుస్తుల్లో వచ్చి బలవంతంగా ఈడ్చుకెళ్లారని ఆమె నిరసించారుఒక్క సోనమ్ వాంగ్‌చుక్‌ను అరెస్టు చేయగలిగినా, ఆయన విప్లవాత్మక ఆలోచనలను ప్రభుత్వం ఆపలేకపోయిందని- ఆ ఒక్క ఘటన దేశవ్యాప్తంగా వేలాది జంతర్ మంతర్ ఉద్యమాలకు జన్మనిచ్చిందని పోలీసులు లాఠీ ఛార్జీలు చేస్తూ, బాష్పవాయు గోళాలు ప్రయోగిస్తున్న వేళ జంతర్ మంతర్‌లో విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలాపిస్తూ విద్యార్థులు జరిపిన 37 రోజుల సుదీర్ఘ పోరాట ధాటికి తలొగ్గి నాటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని కత్తి కంటే పెన్ను పదునైనదని, దానితోనే ఈ సమాజంలో విప్లవాత్మక మార్పు సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రజనీకాంత్, టి.నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.కిరణ్ ,రాష్ట్ర గర్ల్ కన్వీనర్ ఎం.మమత ,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే వై. ప్రణయ్, బి.శంకర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బోడ వంశీ, ఎరుప్పుల తారంగ్ ఇబ్రహీంపట్నం మండల్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్,శ్రీకాంత్ ,నాయకులు వేణు, జస్వంత్,అజయ్, సిద్దు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో గర్జించిన గులాబీ దండు

**కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ కదనభేరి..**

**కదం తొక్కిన గులాబీ శ్రేణులు**

**హామీల అమలుకు ప్రజాక్షేత్రంలో సమరశంఖం..**

**సెప్టెంబర్ 5న కల్వకుర్తిలో భారీ సమరభేరికి పిలుపు**





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 2:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ చేపట్టిన కదనభేరి కార్యక్రమం

రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు లో బుధవారం హోరెత్తింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు, 33 నెలలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ, భారీ బహిరంగ సభకు కల్వకుర్తి నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చాయి. దీంతో ఆమనగల్లు పట్టణం గులాబీమయంగా మారింది. కన్యకాపరమేశ్వరి దేవాలయం వద్ద నుంచి ప్రారంభమైన బీఆర్ఎస్ ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా సాగింది. పార్టీ జెండాలు, నినాదాలతో కార్యకర్తలు, మహిళలు, రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో కదం తొక్కడంతో పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది. అనంతరం శ్రీలక్ష్మీ గార్డెన్‌లో తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభకు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడమ సత్యం, ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, రజనీ సాయిచంద్, విజితా రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

హామీల అమలుపై బీఆర్ఎస్ ధ్వజం

సభలో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. రైతు భరోసా, వరికి రూ.500 బోనస్, రైతు కూలీలకు ఉపాధి, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు ఆర్థిక సాయం, పింఛన్ల పెంపు తదితర హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద తులం బంగారం హామీ, విద్యార్థులకు స్కూటీలు తదితర హామీలను కూడా నెరవేర్చాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ 'కాంగ్రెస్ బాకీ' పేరుతో కార్డులను ప్రదర్శించడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

"ప్రజా సమస్యలపై పోరాటం ఆగదు"

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కంటే అరాచకాలు, అక్రమాలు పెరిగాయని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ అనేక రంగాల్లో దేశంలోనే ముందంజలో నిలిచిందని, ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. రైతు భరోసా, రైతు బీమా, యూరియా, విద్యుత్, భూ సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గ్రామం, ప్రతి గడపకు తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని, అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నాయకులు ప్రకటించారు.

కల్వకుర్తిలో సెప్టెంబర్ 5న సమరభేరి

ఆమనగల్లులో ప్రారంభమైన కదనభేరికి కొనసాగింపుగా సెప్టెంబర్ 5న కల్వకుర్తిలో రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, యువతతో భారీ సమరభేరి నిర్వహించనున్నట్లు జైపాల్ యాదవ్, ఉప్పల వెంకటేష్ గుప్తా ప్రకటించారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గం నుంచే ప్రభుత్వంపై ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీసి, ఇచ్చిన హామీలను అమలు చేయించే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. దీంతో ఆమనగల్లులో జరిగిన బీఆర్ఎస్ కదనభేరి కార్యక్రమం నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలయాపన చేయకుండా సమస్యలు పరిష్కరించాలి

**పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులుజనార్దన్ రెడ్డి**




**మీనారాయణపేట సెప్టెంబర్ 2:** ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలనీ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి కోరారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ తదితర పాఠశాలలో సంఘం సభ్యత్వ నమోదు చేసి పాఠశాలలో ఉపాధ్యా యుల ఉద్దేశించి మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం సరైన సమయంలో స్పందించకుండా వారు ఇచ్చిన హామీలను నెర వేర్చకపోవడం కారణంగా నిన్నటి రోజు భారీ స్థాయి లో ధర్నా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ ధర్నా తర్వాత ప్రభుత్వము ఆలోచన చేసి వెంటనే వారి మేనిఫెస్టోలో పెట్టిన విధం గా పిఆర్సి సిపిఎస్ రద్దు పెండింగ్ డీలు 317 జీవో ఒక పరిష్కారము 2008 డీఎస్సీ కాంట్రాక్టు ఉపాధ్యా యులను వెంటనే రెగ్యు లరైజ్ చేయడము ఉద్యోగ ఉపాధ్యాయుల ద్వారా డబ్బులు తీసుకొని నాలు గు నెలలుగా హెల్త్ కార్డులు సరిగ్గా అమలు చేయకపో వడం దుర్మార్గమని దుయ్యబట్టారు వీటన్నిటిని 15 రోజులలో పరిష్కారం చేయ కపోతే ఉద్యోగ ఉపాధ్యా యుల సత్తా ఏమిటో ప్రభు త్వానికి రుచి చూపించాల్సి ఉంటుందని హెచ్చరించారు ప్రభుత్వము బేషజాలకు పోకుండా వెంటనే సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ స్యలు పరిష్కరిస్తే ముఖ్య మంత్రి అనుకున్న విధంగా 2034 వరకు ఆయనని ముఖ్యమంత్రిగా ఉంచే బాధ్యత ఉద్యోగ ఉపాధ్యా యులు తీసుకుంటారని అన్నారు విద్యాశాఖలో రోజుకో కొత్త ప్రయోగము చేయకుండా ఉపాధ్యా యులను బోధన చేయ డానికి పరిమితం చేయా లని సూచించారు అదే విధంగా ఎస్ ఎ 1,ఎస్ ఎ 2 పరీక్ష పేపర్లను మండల వనరుల కేంద్రంలో మూల్యాంకనం చేయడాన్ని పునరాలోచించాలని సూచించారు మండల వనరుల కేంద్రంలో మూల్యాంకనం చేయడం వలన ఉపాధ్యాయులు పాఠశాలకు దూరము కావాల్సి ఉంటుందని అది బోధనపై ప్రభావం చూపు తుందని అన్నారు ఈ కార్యక్రమంలో నారాయ ణపేట మండల అధ్యక్షులు రఘువీర్ నారాయణపేట పట్టణ అధ్యక్షులు వాణిశ్రీ ప్రధాన కార్యదర్శి జైరుద్దీన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేష్ పాఠశాలప్రధానోపాధ్యాయులు నయీమ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:8.సభ్యత్వం చేపట్టిన పి ఆర్ టి యు నాయకులు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


# పార్థివ దేహానికి నివాళులర్పించిన నోపా జిల్లా కన్వీనర్ తక్కెళ్లపల్లి. శ్రీనివాస్



**లోకల్ గైడ్ మహబూబాబాద్, సెప్టెంబర్ 02 :** మహబూబాబాద్ జిల్లా ఈదుల పూసపల్లి గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం కుల పెద్ద జంపాల రామదాస్ మృతి చెందారు. వారి స్వగృహంలో పార్థివదేహాన్ని నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, బాధ్యులు సందర్శించి నివాళులర్పించారు. రామదాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ గజవెల్లి వెంకన్న, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ కార్పొరేటర్ కొమరగిరి సుమన్, నంద్యాల నరసింహారావు, ఖమ్మం శ్రీనివాస్, నిడిగొండ సత్యం, ఉల్లెందుల కనకయ్య, కుమ్మరికుంట నాగన్న, జంపాల దర్గేష్, జంపాల. గోపి, తక్కెళ్లపల్లి .మురళి, ఉబ్బలపల్లి .అంజయ్య, హరీష్, జంపాల. ఉపేందర్, జంపాల. శ్రీను, తోట. కృష్ణ శ్రీనివాస్, తక్కెళ్లపల్లి. శ్రీనివాస్, ఎలమందల.కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 420 హామీల అమలు కోసం బీఆర్ఎస్ సమరభేరి

అక్బర్‌పేట్--భూంపల్లి మండలంలో 'కాంగ్రెస్ హామీలకు బాకీ కార్డు' కార్యక్రమం



**అక్బర్‌పేట్--భూంపల్లి సెప్టెంబర్ 02(లోకల్ గైడ్):** అక్బర్‌పేట్--భూంపల్లి మండల బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 'కాంగ్రెస్ హామీలకు బాకీ కార్డు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలకు బాకీ కార్డులను పంపిణీ చేస్తూ హామీల అమలుపై అవగాహన కల్పించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఇచ్చిన హామీలను ప్రకటనలకే పరిమితం చేయకుండా స్పష్టమైన కార్యాచరణతో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున 25 నెలలకు రూ.62,500, వృద్ధులు, బీడీ కార్మికులకు నెలకు రూ.4,000 చొప్పున 24 నెలలకు రూ.96,000, దివ్యాంగులకు నెలకు రూ.6,000 చొప్పున 24 నెలలకు రూ.1.44 లక్షల బకాయిలు ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.అలాగే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలలో ఆడపిల్లల వివాహానికి తులం బంగారం హామీని అమలు చేయాలని, విద్యార్థినులకు ప్రకటించిన స్కూటీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాలేజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.గ్రామాల వారీగా 'బాకీ కార్డులు' పంపిణీ చేస్తూ ప్రజలను చైతన్యపరచాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకుని, హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా ప్రజలను చైతన్యపరుస్తామని తెలిపారు.'ఇక మాటలు కాదు.. హామీల అమలు కావాలి' అనే నినాదంతో ఇంటింటికీ వెళ్లి ప్రజలను చైతన్యపరచాలని నిర్ణయించారు. గ్రామాల్లో పర్యటించే కాంగ్రెస్ నాయకులను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీల అమలు, బకాయిల చెల్లింపులపై ప్రజలు ప్రశ్నించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.ఇంకా వార్తా పత్రిక స్టైల్లో చిన్నగా, మరింత పవర్‌ఫుల్ హెడ్‌లైన్‌తో కూడా తయారు చేయగలను.

## ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోతన్న కాంగ్రెస్.

మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అమలుకాని 6గ్యారెంటీలు,420హామీలను 100రోజులలోనే అమలుచేస్తామని నమ్మించి మోసపూరితంగా గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం1000రోజులు గడిచినప్పటికీ నేటివరకు వాటిని పూర్తిస్థాయిలో అమలుచేయకుండా వంచించిందని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు.బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ల ఆదేశాల మేరకు కాంగ్రెస్1000రోజుల వంచక దగా పాలన,6గ్యారెంటీలు,420హామీల మోసాలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ కాంటా చౌరస్తాలో ధర్నా నిర్వహించి,కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బాకీపడ్డ బాకీకార్డులు ప్రజలకు పంచి,420అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శించి పార్టీ శ్రేణులతో కలసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బాకీ పడిన 6గ్యారెంటీలు,420 హామీలు ప్రజలకు చేరేవరకు ప్రజల తరపున బిఆర్ఎస్ పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ, రీ సర్వేలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 02 :** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం లో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో రీసర్వేకు ఎంపికైన (70) గ్రామాలలో సర్వే కొనసాగుతుందని, పకడ్బందీగా సర్వేలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, డిస్టిక్ కలెక్టర్ స్నేహ శబరిష్, బుధవారం జిల్లాలోని తొర్రూరు మండల కేంద్రంలో రీ సర్వేకు ఎంపికైన జమిస్తాన్పురం, కానాపురం, వెంకటాపురం, కర్కాల, గోపాలగిరి, మడిపల్లి ( 6) గ్రామాలలో ఈరోజు జమస్తాన్పూర్ లో జరుగుతున్న రీసర్వేలు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు, ఈ సందర్భంగా ఇప్పటివరకు గ్రామంలో (190) ఎకరాల పట్టా భూములను సర్వే చేయడం జరిగిందని, జులై 10 నుండి సర్వే కొనసాగుతుందని, లక్ష్యం లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, అనంతరం తొర్రూరు తహసిల్దార్ కార్యాలయంలో 22ఎ, పై నిషేధిత జాబితాలో వ్యవసాయతర భూముల ను సక్రమంగా గుర్తించాలని, భూ సమస్యలకు సంబంధించి రికార్డులలో ఎక్కడైనా వ్యవసాయ తర భూముల ప్రభుత్వ కార్యాలయాలు స్కూలు సబ్ స్టేషన్ తదితర అంశాలపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలని ప్రభుత్వ సూచించిన ప్రకారం 22 ఏ, ను పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు, కార్యాలయ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను అందించాలని సూచించారు, ఈ పర్యటనలు కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయాలపై దాడులను ఖండిస్తూ జడ్చర్లలో భారీ నిరసన.



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 2 :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బిజెపి కార్యాలయాలపై చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ బిజెపి జడ్చర్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ తీరును తీవ్రంగా ఖండించారు. అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి జడ్చర్ల పట్టణ అధ్యక్షులు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, జడ్చర్ల మండలం అధ్యక్షులు రామకృష్ణ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎంబి. బాలకృష్ణ, మాజీ సర్పంచ్ సీతారాం జోహార్, పట్టణ ప్రధాన కార్యదర్శులు వెంకట్, మల్లేష్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామల నాగరాజు, అసెంబ్లీ ఇంచార్జ్ పొలమోని నర్సింలు, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు శ్రీనాథ్, యువ మోర్చా జిల్లా నాయకులు బత్తుల మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు రమేష్, జి.గుండప్ప,గణేష్,సర్పంచ్ శేఖర్, మరియు బుక్క నవీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మరి కొంతమంది బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని, పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. దాడులకు బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు, దాడులకు భయపడకుండా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుతారని నాయకులు స్పష్టం చేశారు.

# హామీలు 420.. అమలు సున్నా!

గ్యారెంటీల పేరుతో గారడీ..

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై సీపీఎం ఫైర్




**కారేపల్లి (సింగరేణి) : సెప్టెంబర్ 2, లోకల్ గైడ్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి, వెయ్యి రోజుల పాలన పూర్తయినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలను కూడా ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపించారు. బుధవారం సింగరేణి మండల సీపీఎం కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశం పండగ కొండయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, పెన్షన్ల పెంపు, నిరుద్యోగ భృతి వంటి హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలలో ప్రకటించిన పెంపును కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లకు తుది బిల్లులు చెల్లించాలని, రెండో దశ ఇళ్ల హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సింగరేణి మండలానికి సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. భూభారతి ద్వారా 22ఏ పరిధిలోని పేదల భూముల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఫ్యూచర్ సిటీ పేరుతో పెట్టుబడుల కోసం దేశ, విదేశాల్లో పర్యటిస్తూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణాల్లో అవినీతి జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి యథేచ్ఛగా కొనసాగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

ప్రధాన డిమాండ్లు

- రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ భృతి అమలు చేయాలి
- ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించి రెండో దశ ఇళ్లను ప్రారంభించాలి
- సీతారామ ప్రాజెక్టు ద్వారా సింగరేణి మండలానికి సాగునీరు అందించాలి

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే ఎర్రజెండా ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాగేశ్వరరావు హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, కే. ఉమావతి, రేగళ్ల మంగయ్య, అజ్మీర శోభన్‌బాబు, జి. వెంకన్న, ఎం.డి. ఇస్మాయిల్, శాఖ కార్యదర్శులు కురసం శ్రీను, దార్ల బాబు, ఎజ్జు ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.

బాలాపూర్ చౌరస్తాలో లో బీఆర్ఎస్ నేతల భారీ నిరసన ర్యాలీ.





మహేశ్వరం, ( లోకల్ గైడ్ ): ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అట్టర్ ప్లాప్ అయిందని బి ఆర్ ఎస్ యువనేత పట్ల కౌశిక్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ 420 లా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెబుతూ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ఆరు గ్యారెంటీల అమలుపై నిరసన కార్యక్రమాలను చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా బాలాపూర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున టిఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మాత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలతో ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టినట్టు యువ నాయకుడు కౌశిక్ రెడ్డి తెలిపారు. బాలాపూర్ చౌరస్తాలోని విశాల్ మార్ట్ సమీపం నుంచి బాలాపూర్ మండల కార్యాలయం వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు గుప్పించి ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు ఏకంగా 420 హామీలు ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా సరిగ్గా నెరవేర్చలేదన్నారు. హామీలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలు నేడు అష్టకష్టాలు పడుతున్నారని, ప్రజల కష్టాలు ప్రభుత్వానికి పట్టవా..? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ప్రజలకు అరిచేతిలో స్వర్గం చూపించి ఓట్లు దండుకోవడం మాత్రమే కాకుండా, ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు మా ఉద్యమ పోరాటం ఆగదని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 29వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభం...



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు 29వ వార్డులో 5లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో డ్రైన్,బిసి రోడ్డు పనులను బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే సహకారంతో పట్టణంలోని ప్రతి వార్డును అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ప్రతి వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం మురికి కాలువల నిర్మాణం అదేవిధంగా పూర్తిస్థాయిలో వీధిలైట్లు ఏర్పాటు చెయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేడి పున్నం చంద్రు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలసిన రవీందర్ యాదవ్

విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా కలిసిన యువనేత



**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:** విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్‌తో కలసిన సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలను ఆయనకు వివరించినట్లు తెలిపారు. వచ్చే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత దూకుడుగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా పని చేయాలని కేటీఆర్ సూచించినట్లు తెలిపారు.

## మిరుదొడ్డిలో బాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు ప్రారంభం

క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**మిరుదొడ్డి సెప్టెంబర్ 02(లోకల్ గైడ్):** మండలంలో నిర్వహిస్తున్న బాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థినులు ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాల బాలికలకు తమ క్రీడా ప్రతిభను నిరూపించుకునేందుకు ఇలాంటి పోటీలు మంచి వేదికగా నిలుస్తాయని వెంకటయ్య పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, పట్టుదలతో ముందుకు సాగాలని క్రీడాకారిణులకు సూచించారు. వివిధ క్రీడాంశాల్లో పాల్గొంటున్న విద్యార్థినులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సంయుక్త-శ్రీధర్, సీనియర్ నాయకులు తోట కమలాకర్ రెడ్డి, బాలరాజు, అల్వాల సర్పంచ్ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ సాయిలు, చెప్యాల ఉపసర్పంచ్ కంది బాబు, భైరయ్య, నితిన్, రాజేందర్, రంజిత్, సాయి, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా వ్యాప్తంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**నారాయణపేట సెప్టెంబర్ 2:** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మక్తల్ పట్టణం లో మక్తల్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యం లో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ నాయకులు, కార్యక ర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు.మొదట మక్తల్ మండలం పస్పుల గ్రామం లో అనాకులం గోకులం గోశాలలో గో మాత కు పూజ నిర్వహించి గోవులకు పళ్లు తినిపించి తదనంతరం మక్తల్ పట్టణం లో వెలసిన శ్రీ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం లో పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ కూడలి లో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అన్నదాన వితరణ చేయ డం జరిగింది.ఈ సందర్భం గా కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు.పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారా నికి, ప్రజా సంక్షేమానికి పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన ఆశ యాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాల ని పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రం లో స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో జనసేనపార్టీ కోస్గి విష్ణువర్ధన్ రెడ్డి గుడిసె నర సింహ బాలు అంబికా మెగా అభిమానుల ఆధ్వ ర్యం లో నిర్వహించిన రక్తదానశిబిరంవిజయవంతం అయింది.ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు అరుణ్ కుమార్ గౌడ్ డీకే అశోక్ కుమార్ కృష్ణ వెంకట్ , కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. కార్యక్రమం అనంతరం ప్రజలకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో మక్తల్ నియోజకవర్గ జన సైనికులు కె రామన్ గౌడ్ గౌడి బాల్ రెడ్డి బాదేపల్లి నరేష్ గౌడ్ ఉమేష్ భీమేష్ కావలి ప్రవీణ్ కృష్ణ గౌడ్ కమ్మరి శ్రీను రవి కుమార్ చిట్యాల్ నరసింహ శ్రీను వెంకటేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:10.పవన్ కు పాలాభిషేకం చేసిన అభిమానులు

## ఈ నెల 4న కోర్టు సముదాయ నిర్మాణ స్థల పరిశీలన



**నారాయణపేట సెప్టెంబర్ 2:** నారాయణపేట జిల్లా ఎస్సీ ఎస్టీ,జిల్లా కోర్టు భవన సముదాయాల నిర్మాణం కోసం ఈ నెల 4న పోర్టు పోలియో జడ్జి అనిల్ జూపట్టి వస్తున్నారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డితెలిపారు.బుధవారం జడ్జి అనిల్ కుమార్ జూపట్టి నీ కలిసి సన్మానిం చారు.ఈ పరిశీలనలో న్యాయవాదు లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నారాయణ,భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్,:11.జడ్జి అనిల్ కుమార్ ను సన్మానించి బార్ అసోసియేషన్ సభ్యులు

## హామీలు నెరవేర్చలేక చేతులెత్తేసిన కాంగ్రెస్!

100 రోజుల హామీ ఎక్కడ?.. వెయ్యి రోజులు దాటినా 6 గ్యారెంటీలు, 420 హామీల అమలేది? -- మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా





**కామేపల్లి , సెప్టెంబర్ 2, లోకల్ గైడ్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు గడిచినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా ఆరోపించారు. కాంగ్రెస్ పాలన ప్రజలను వంచించిన దగా పాలనగా మారిందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఆదేశాల మేరకు నిర్వహించిన "కాంగ్రెస్ 1000 రోజుల వంచక, దగా పాలన -- 6 గ్యారెంటీలు, 420 హామీల మోసాలపై పోరుబాట" కార్యక్రమంలో భాగంగా ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టాయి. కరెంట్ ఆఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ధర్నా నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు బాకీ పడిన హామీలను ప్రతిబింబించే "బాకీ కార్డులు" ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే 420 అడుగుల ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు అందించే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే హరిప్రియకు మద్దతు తెలిపారు. మాజీ మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, కాట్రాల రాంబాబు, సమా మోహన్‌రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాస్, కామేపల్లి గ్రామశాఖ నాయకులు కన్నమాల రాంబాబు, అజ్మీరా కుమార్, మంచ్చల వెంకన్న, బియ్యనీ వినయ్, మంద మధు, చిప్పలపల్లి శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## గురుకుంట గ్రామంలో వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 2 :** జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల పరిధిలోని గురుకుంట గ్రామపంచాయతీలో వై ఎస్ ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురుకుంట సర్పంచ్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్ఆర్ తీసుకొచ్చిన జలయజ్ఞం ఒక పథకం కాదు, కోట్లాదిమంది రైతన్నల బతుకులకు కొత్త ఊపిరి అని, మరియు నీటి చుక్కతో నవ్య చరిత్ర రాసిన జల ప్రదాత వైఎస్సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజశేఖర్, టిపిసిసి కోఆర్డినేటర్ ధారాభాస్కర్, కిసాన్ సెల్ అధ్యక్షులు రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, గోపాల్, నరసింహులు, శ్రీహరి, ప్రసాద్, కేశవులు, సత్యం, రాములు, వెంకటయ్య, గోపాల్ రెడ్డి, రాజు, శ్రీకాంత్, గిరి, రాములు, శ్రీను, మరియు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మరణ ధృవీకరణ పత్రాన్ని అందజేసిన సర్పంచ్ కనికిరెడ్డి సతీష్



**పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 2:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అల్లం దిలీప్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్, వారి ఇంటికి స్వయంగా వెళ్లి మరణ ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. మృతుని తల్లిదండ్రులు సత్తయ్య, రజితతో పాటు సోదరులు చందు, సందీప్‌లను సర్పంచ్ పరామర్శించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తాము విషాదంలో ఉన్న సమయంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, పాలకవర్గ సభ్యులతో కలిసి తమ కుటుంబాన్ని పరామర్శించడమే కాకుండా, స్వయంగా ఇంటికి వచ్చి మరణ ధృవీకరణ పత్రాన్ని అందజేయడం తమకు ఎంతో ఆత్మస్థైర్యాన్ని కలిగించిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించేందుకు సర్పంచ్ స్వయంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్, వార్డు సభ్యులు దూలం సదానందం, అల్లం సతీష్, రామినేని రాయమల్లు, రాజీరు, మృతుని బంధువులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యలో ప్రమాణాలు మరింత మెరుగుకు సమష్టి కృషిచేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా







**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :** ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి చేర్చేందుకు అధ్యాపకులు సమష్టిగా బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ విద్యా శాఖ ఆధ్వర్యంలో డి.ఏ.ఎం.సి, డి.ఆర్.పిలు, క్లస్టర్ కన్వీనర్లు, సభ్యులు, ప్రభుత్వ జూనియర్ కలశాల ప్రిన్సిపాల్స్‌తో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు మరింత మెరుగైన బోధన అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, ప్రీ-టెస్ట్, పోస్ట్-టెస్ట్ శిక్షణలను రెండు విడతలుగా విజయవంతంగా నిర్వహించిందని వెల్లడించారు. విశేషంగా డిగ్రీ కళాశాలల ప్రొఫెసర్లను రిసోర్స్ పర్సన్లుగా పిలిపించి లెక్చరర్లకు ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరిగిందని, దీనివల్ల బోధనా పద్ధతుల్లో సత్ఫలితాలు వస్తున్నాయని వివరించారు. అయితే, సమీక్షలో భాగంగా ఐ.ఎఫ్.పి ప్యానెల్ వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు సైతం ఎంసెట్, నీట్ వంటి ప్రవేశ పరీక్షలకు రెసిడెన్షియల్ స్థాయిలో ప్రత్యేక కోచింగ్ అందేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సిలబస్ సకాలంలో పూర్తి కావడంతో పాటు, నెమ్మదిగా అభ్యసించే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి కళాశాలలోనూ విద్యార్థుల హాజరు శాతాన్ని నూటికి నూరు శాతం సాధించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ అధ్యాపకులకు ఓరియెంటేషన్ శిక్షణ అందించిన జిల్లా రిసోర్స్ పర్సన్ లకు ప్రశంస పత్రాలను అందజేశారు ఈ సమీక్షలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, డి.ఏ.ఎం.సి, డి.ఆర్.పిలు, క్లస్టర్ కన్వీనర్ సభ్యులు, ప్రభుత్వ జూనియర్ కలశాల ప్రిన్సిపాల్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎన్పీడీసీఎల్ తొలిసారిగా ఖమ్మంలో మిస్ యుల ద్వారా ఆన్‌లైన్ మొబైల్ కలెక్షన్ ప్రారంభం



**ఖమ్మం: లోకల్ గైడ్ :** తెలంగాణ ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో మొబైల్ కలెక్షన్ సేవలను మరింత టిబలోపేతం చేసే దిశగా, ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్ల ద్వారా ఆన్‌లైన్ మొబైల్ కలెక్షన్ విధానాన్ని తొలిసారిగా ఖమ్మం జిల్లాలో ప్రారంభించారు. ఈ రోజు ఉదయం ఖమ్మం టౌన్-××× కలెక్షన్ సెంటర్‌లో గౌరవనీయులైన సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారి చేతుల మీదుగా ఆన్‌లైన్ మొబైల్ కలెక్షన్ విధానాన్ని ప్రారంభించడంతో పాటు, పి సి ఏ ద్వారా తొలి ఆన్‌లైను జారీ చేశారు. ఈ విధానంలో కలెక్షన్ ఏజెంట్లు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినియోగదారుల నుంచి నగదు స్వీకరించిన వెంటనే, అక్కడికక్కడే ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్ ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు రసీదును జారీ చేయడం జరుగుతుంది. దీంతో వినియోగదారులు తమ చెల్లింపుకు తక్షణమే రసీదు పొందే అవకాశం ఉంటుంది. ఇతర పేమెంట్ యాప్‌ల ద్వారా చెల్లింపులు చేసే సందర్భంలో ఉండే అదనపు వినియోగదారు ఛార్జీలు ఈ విధానంలో ఉండవు. తద్వారా వినియోగదారులపై అదనపు ఆర్థిక భారం తగ్గడంతో పాటు, చెల్లించిన మొత్తం సంస్థకు వెంటనే జమ అయ్యేలా ఈ విధానం దోహదపడుతుంది. మొబైల్ యాప్‌లు లేదా ఇతర డిజిటల్ పేమెంట్ విధానాల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించలేని వినియోగదారులకు ఈ విధానం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులు తమ వద్దనే నగదు చెల్లించి, అదే సమయంలో ఆన్‌లైన్ రసీదు పొందే అవకాశం కలుగుతుంది. ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ గారు మాట్లాడుతూ, మొబైల్ కలెక్షన్ వ్యవస్థ ద్వారా వినియోగదారులకు విద్యుత్ బిల్లుల చెల్లింపు సేవలను మరింత సులభంగా, వేగవంతంగా అందించడంతో పాటు, రెవెన్యూ వసూళ్ల సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. మొబైల్ కలెక్షన్ సమయంలోనే ఆన్‌లైన్ రసీదు జారీ చేయడం ద్వారా వసూళ్ల ప్రక్రియలో పారదర్శకత మరియు జవాబుదారీతనం పెంపొందించవచ్చని పేర్కొన్నారు. స్తంభాద్రి ఎలక్ట్రిసిటీ మ్యాచువల్లీ ఎయిడెడ్ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం వారి సమన్వయంతో ్రాజూాల సేవలను వినియోగిస్తూ ఈ ఆన్‌లైన్ మొబైల్ కలెక్షన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ జి. శ్రీధర్, డి ఎన్. రామారావు, రెవిన్యూ ఆఫీసర్ ఇవ్వకె. శ్రీధర్, ఈడి అర్బన్ రూరల్ రూరల్సిబ్బంది మరియు లు పాల్గొన్నారు. టిజిఎన్పీడీసీఎల్ పీసీఎల్ ద్వారా ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్లతో ఆన్‌లైన్ అమొబైల్ కలెక్షన్ విధానాన్ని తొలిసారిగా ఖమ్మం జిల్లాలో ప్రారంభించడం ద్వారా, వినియోగదారులకు సులభమైన, వేగవంతమైన మరియు పారదర్శకమైన బిల్లు చెల్లింపు సౌకర్యాన్ని అందించడంతో పాటు, సంస్థకు రెవెన్యూ తక్షణంగా అందేలా చేసే వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లయింది.

# మెదక్‌లో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు విస్తృత పర్యటన

**లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, పెన్షన్ చెక్కుల పంపిణీ**


**ప్రజా సంక్షేమమే లక్ష్యం.. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రోహిత్‌రావు ప్రాధాన్యత**



**మెదక్, సెప్టెంబర్ 2( లోకల్ గైడ్ ) :** మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు బుధవారం తన షెడ్యూల్ ప్రకారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటనలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రయోజనాలను అందించే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాపన్నపేట మండలం అరికెల గ్రామంలో ×+ూ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అదేవిధంగా పాపన్నపేట మండలంలోని అరికెల, నాగ్సన్‌పల్లి, నర్సింగ్రావుపల్లి గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు మీూూ ఆధ్వర్యంలో తన సొంత నిధులతో బోర్‌వెల్స్ ఏర్పాటు చేయించి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలను నిరంతరం చేపడతామని ఆయన తెలిపారు. పాపన్నపేట మండలం ఫూఙూ కార్యాలయ ఆవరణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. జవీ=ఖీ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మెదక్ పట్టణం ని కన్వెన్షన్ మెదక్ మండలానికి సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. అదే సమయంలో జవీ=ఖీ చెక్కులను కూడా పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదేవిధంగా హవేలీ ఘన్‌పూర్ మండలంలోని రైతు వేదిక వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అర్హులైన లబ్ధిదారులకు కార్డులను ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉపయోగపడుతున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎమ్మెల్యే తన పర్యటనలో భాగంగా నాగ్సన్‌పల్లి గ్రామ సర్పంచ్ కుమారుడి హాజరై నూతన వధూవరులను, కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు తాగునీరు, రేషన్, పెన్షన్ వంటి ప్రాథమిక అవసరాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరచేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు పేర్కొన్నారు. ప్రజల సహకారంతో మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వై ఎస్ ఆర్ 17వ వర్ధంతి

**దివంగత ముఖ్యమంత్రి సేవలు స్మరించుకునీ,నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు :**




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :** ఉట్నూర్: దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా అధ్యక్షులు,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారి ఆదేశాల మేరకు ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేడు డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి ఆదిలాబాద్ జిల్లా మరియు ఉట్నూర్ మండల కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రజలకు అందించిన సేవలను, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. ప్రజల హృదయాల్లో వైఎస్సార్ గారు చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి చంద్రయ్య,సయ్యద్ ఇక్బాల్,బిరుదుల లాజర్,ఆర్టీఏ సభ్యులు దూట రాజేశ్వర్ ఉట్నూర్ పట్టన అధ్యక్షుడు నిసార్,జైనూర్ మార్కెట్ వైస్ చైర్మన్ జైవంత్,పాక్స్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు అరకిల్ల పరమేశ్వర్ రావ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మహేందర్,నాయకులు రాములు,కోడి ప్రభాకర్,స్వామి,కైసర్,రాజు,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి కాంగ్రెస్ కార్యాలయ ఆవరణలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి బెల్లంపల్లి చైర్ పర్సన్ దావ స్వాతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పేదల పక్షపాతి పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసిన వైఎస్ఆర్ చిరస్మరణీయుడు అని అన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరంఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని బూత్ నెంబర్ 50,51సంబందించి సిఎస్ఐ పాఠశాలలో నిర్వహించిన హియరింగ్ కార్యక్రమంలో పాల్గొని నోటీసులు వచ్చినవారు ఎలక్షన్ కమిషన్ సూచించిన ధృవ పత్రాలను అందజేయాలని సూచించారు. అదేవిదంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు10వ వార్డులో 5లక్షల సిఎస్ఆర్ ఎమ్మెల్యే గ్రాంట్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు చింతల వసంత,డీకొండ పద్మావతి,వంశీ కృష్ణ,ప్రణీత,జంగం కల్పన,నాయకులు దావ రమేష్,కంకటి శ్రీనివాస్,హరీష్,పీక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళలకు ఆర్థిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందిస్తుంది. రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్.

**అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుంది - ప్రభుత్వ చీఫ్ విప్ పి. మహేందర్ రెడ్డి. మైనార్టీ మహిళల ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం అందించే 50,000 ఎంతో మేలు చేస్తాయి - రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్.**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): మైనార్టీ మహిళల ఆర్థిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన' పథకంలో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం మైనార్టీ మహిళలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేంద్ర నియోజకవర్గం లోని 95 మంది మైనార్టీ మహిళలకు రూ 50, 000 చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర మైనార్టీ శాఖమంత్రి శ్రీ అజారుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్ పి మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే మైనార్టీ మహిళలకు ఒక్కొక్కరికి 50,000 చొప్పున 50 వేల రూపాయలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ పథకంలో తన రాజేంద్రనగర్ నియోజకవర్గానికి ప్రాముఖ్యతనివ్వడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఈ ఆర్థిక సహాయంతో మైనార్టీ సోదరీమణులు తమ ఆర్థిక ప్రగతికి ఎంతో దోహదపడుతుందన్నారు. లబ్ధిదారులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, శేరిలింగంపల్లి ఎమ్మెలే అరికెపూడి గాంధీ, జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మైనార్టీ మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి: శ్రీహరి రావు

**ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా తొలగిపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు కోరారు. బుధవారం లక్ష్మణ చాందా మండలంలోని పొట్టపెల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలకు ఆయన హాజరై మాట్లాడారు. ముసాయిదా జాబితాలో పేర్లు, వివరాల్లో తప్పులు ఉన్నా, ఇతర సమస్యలు ఉన్నా సంబంధిత ఆధారాలతో అధికారులను సంప్రదించి సరిచేసుకోవచ్చని తెలిపారు. ఓటర్లెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రజలకు అందుబాటులో ఉండి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. బీఎల్‌వోల ద్వారా నోటీసులు అందుకుంటున్న ఓటర్లకు అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సరైన సమాచారం లేకపోతే అర్హులైన వారి ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరేష్ రెడ్డి, సోమ భీమ్ రెడ్డి ఈటెల శ్రీనివాస్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 2. :** స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని, జడ్చర్ల మున్సిపాలిటీలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్ఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్మెంట్ వంటి సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వైయస్సార్ చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వైయస్సార్ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి....

**మంచిర్యాల డిసిసి భాస్కర్.**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలు,విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న సైబర్ జాగరూకత దివస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో సైబర్ మోసాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని అందుకే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని,ఓటీపీ,ఏటీఎం పిన్,పాస్‌వర్డ్,బ్యాంకు ఖాతా వివరాలు,వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయకూడదని విద్యార్థులకు సూచించారు. అనుమానాస్పద కాల్స్,మెసేజ్‌లు,లింకులు సోషల్ మీడియా ఖాతాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. రానున్న వినాయక చవితి,గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ఆన్‌లైన్ విరాళాల పేరుతో జరిగే మోసాలు,నకిలీ లింకులు,ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు,డిజిటల్ చెల్లింపుల మోసాలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రత్యేకంగా రూపొందించిన సైబర్ అవగాహన పోస్టర్లను విడుదల చేశారు. ఉత్సవాల సమయంలో ప్రజలు ఆన్‌లైన్ చెల్లింపులు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని,ధృవీకరించని వ్యక్తులు,ఖాతాలకు డబ్బులు పంపవద్దని సూచించారు. ఈ అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎసిపి రంగారెడ్డి డిజిటల్ మోసాలు,పెట్టుబడి మోసాలు,ఆన్‌లైన్ మోసాలు తదితర సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. అప్రమత్తతే సైబర్ నేరాలకు అడ్డుకట్ట అనే సందేశాన్ని ప్రతిఒక్కరు పాటించి,ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సిఐ శ్రీనివాస్,ఆర్ఐ సంపత్,ఎస్ఐ మధుసూదన్,విద్యార్థులు,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ కోశాధికారినీ సన్మానించిన పిఆర్టియు



**నారాయణపేట సెప్టెంబర్ 2:** పదోన్నతి పొందిన నారాయణపేట ప్రభుత్వ కోశాధికారి రాజగోపాల చారి నారాయణపేట జిల్లా ఏటిఓ గా ఇన్చార్జ్ డిటిఓ గా నేడు బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో ఆయనకు మొక్కను అందజేసి ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై జనార్ద న్ రెడ్డి మాట్లాడుతూ గతంలో డిటిఓ కార్యాల యంలో ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని కార్య క్రమాలను ఏ విధంగా పరిష్కరించారు అదేవి ధంగా జిల్లాలో అందరం కలిసి పని చేద్దామని కోరగా జిల్లా అధికారి సానుకూ లంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఓ హరికృష్ణ, సీనియర్ అకౌంటెంట్ సంతోష్ నారాయణపేట పి ఆర్టియు మండల అధ్యక్షులు రఘు వీర్ ఉట్కూరు మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి నాయకులు గోపాల కృష్ణ ,దత్తు రావు అబ్దుల్ సలాం వెంకటప్ప జైరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:12.డి టి ఓ ను సన్మానించిన పి ఆర్ టి యు నాయకులు

## విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి

**నారాయణపే సెప్టెంబర్ 2,:** నారాయణపేట మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో పాము కాటుకు గురై మృతి చెందిన విద్యార్థి రంజిత్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి బుధవారం పరామర్శిం చారు. గత నెల 6వ తేదీన ఎక్లాస్పూర్ గ్రామంలోని పాఠశాల తరగతి గదిలో రంజిత్ పాము కాటుకు గురయ్యాడు. అనంతరం నారాయణపేట జిల్లా ఆసు పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘట నపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ఎక్లాస్పూర్ గ్రామానికి వెళ్లి మృతుడు రంజిత్ తల్లిదండ్రులు సంగీత, గుండప్పలను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదా ర్చి, ఈ విషాద సమయం లో వారికి అండగా ఉంటా మని భరోసా కల్పించారు. మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. విద్యార్థి పాఠశాలలో పాము కాటు కు గురై మృతి చెందడం అత్యంత బాధాకరమైన ఘటన అని పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాల ని ఆయన కోరారు.

ఫోటో రైట్ అప్:13.విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## 4న భక్త మార్కండేయ పద్మశాలి కళ్యాణ మండ పం ప్రారంభ మహోత్సవం



నారాయణ పేట సెప్టెంబర్ 2:నారాయణపేట పట్టణం లోని సుభాష్ రోడ్ లో వెలి సిన శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వ ర్యంలో ఈనెల సెప్టెంబర్ 4వ తేదీన శుక్రవారం నూత నంగా నిర్మించిన భక్త మార్కండేయ పద్మశాలి కళ్యాణ మండపం మధ్యా హ్నం 3 గంటలకు ప్రారంభ మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షు లు డాక్టర్ క్యాతన్ రఘు నాథ్ బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ ప్రారంభ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ కొండ శ్వేత సత్య యాదవ్, కౌన్సిలర్లు అరుణ మనోహర్ గౌడ్, సత్య రఘుపాల్ రెడ్డి హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహి స్తారని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి పద్మశాలి కుటుంబ సభ్యులు, పద్మశా లి సంఘం యువకులు, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఫోటో రైట్ అప్:14.ప్రారంభానికి ముస్తాబైన కళ్యాణ మండపం

## కేసీఆర్ ప్రతి పక్ష నాయకుడిగా రాజీనామా చేయాలని కాంగ్రెస్ బైక్ ర్యాలీ..





**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 2:** వనపర్తి తాలూకాలోని సోలాపూర్ గ్రామం నుంచి ఖిల ఘనపురం మండల కేంద్రం వరకు బుదవారం కేసీ ఆర్ ప్రతి పక్ష నాయకుడుగా రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో బైక్ ర్యాలీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వెయ్యి రోజులలో ఒక్కరోజు కూడా ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి రాని కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సోలిపూర్ నుంచి బైక్ నడుపుతూ ఖిల ఘనపూర్ చౌరస్తా వరకు వెళ్లి అక్కడ అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి ప్రసంగించారు.

మహానేత వై ఎఎస్ ఆర్ ను స్మరించుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి మహానేత చేసిన సేవలను స్మరించుకున్నారు. పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు, 108 అత్యవసర సేవలు, పింఛన్ల విస్తరణ, జలయజ్ఞం వంటి ప్రతిష్ఠాత్మక పథకాలను ప్రవేశపెట్టి, వాటిని ప్రజలకు చేరువ చేసిన ఘనత వైఎస్సార్‌కు దక్కిందన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడం, పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తు చేశారు. మహానేత ఆశయాలను స్మరించుకుంటూ ఆయన పవిత్ర స్మృతికి గౌరవపూర్వకంగా నివాళులు అర్పించారు.

## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్
## ఉపసంహరించుకోవాలి: నిర్మల్ జిల్లా కాంగ్రెస్ డిమాండ్



**ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 :** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను బేషరతుగా ఉపసంహరించుకోవాలని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుతో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరి రావు నాయకత్వంలో నిర్మల్ పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చారు.మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం అక్కడి నుంచి నిర్మల్ ఆర్డీవో కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం సమర్పించారు. ఆగస్టు 8న ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో నిర్వహించిన సభ అనంతరం కొందరు వ్యక్తులు సభా ప్రాంగణాన్ని గంగాజలంతో సంప్రోక్షణ చేసి శుద్ధి చేయడాన్ని రాహుల్ గాంధీ తప్పుబట్టారు. ఈ వ్యాఖ్యలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ప్రజాస్వామ్య హక్కులను అణిచివేసే చర్యగా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏంబడి రాజేశ్వర్, ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ,చీఖ× నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓదెల ఫ్లైఓవర్ నమూనా మార్చాలి

**తారకరామ కాలనీ వద్ద టీ-బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్‌కు వినతి.....**




**పెద్దపల్లి, సెప్టెంబర్,2 : (లోకల్ గైడ్) :** ాఓదెల: ఓదెల గ్రామంలో నిర్మించనున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి నమూనాను మార్చి, ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉండే విధంగా టీ-బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని శాసనసభ్యులు విజయరమణారావు దృష్టికి కూడా తీసుకెళ్లి, ప్రతిపాదిత మార్పు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రస్తుతం డి-86 కెనాల్ నుంచి రైల్వే ట్రాక్ మీదుగా హైస్కూల్ రోడ్డులోని పెంట ఐలయ్య ఇంటి వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రతిపాదన ఉన్నట్లు తెలిపారు. అయితే ఈ నమూనాలో మార్పులు చేసి తారకరామ కాలనీ గేట్ సమీపంలోని అప్రోచ్ రోడ్డును పల్లె ప్రకృతి వనం వద్ద ఫ్లైఓవర్‌కు అనుసంధానం చేసే విధంగా నిర్మాణం చేపట్టాలని కోరారు. తారకరామ కాలనీ గేట్ వద్ద టీ ఆకారంలో బ్రిడ్జిని నిర్మిస్తే అక్కడ ప్రత్యేకంగా అండర్ బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరం ఉండదని, అలాగే బ్రిడ్జి కింద నుంచి ప్రత్యేక రహదారి ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉండదని వివరించారు. దీంతో నిర్మాణ వ్యయం, స్థల వినియోగం తదితర అంశాల్లో కూడా ప్రయోజనం చేకూరే అవకాశం ఉందన్నారు. జిల్లా కేంద్రం వైపు నుంచి తారకరామ కాలనీ వద్ద నేరుగా టీ-బ్రిడ్జి నిర్మిస్తే భవిష్యత్తులో రైల్వే గేట్ వద్ద ఎలాంటి అడ్డంకులు లేకుండా జమ్మికుంట వైపు రాకపోకలు సాగించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే మండల కేంద్రానికి వెళ్లే ప్రజలు కూడా సులభంగా, నేరుగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన ఫ్లైఓవర్ కంటే టీ-బ్రిడ్జి నమూనా ఓదెల మండల ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యవంతంగా ఉంటుందని, భవిష్యత్తులో పెరిగే ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని ఇప్పుడే తగిన విధంగా నిర్మాణ నమూనాను రూపొందించాలని కోరారు.ఈ అంశంపై శాసనసభ్యులు విజయరమణారావు, జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని టీ-బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి**



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 2 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి మండల స్థాయి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. మండల స్థాయి అధికారులు తమకు కేటాయించిన 3,408 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రతిపాదనలను సెప్టెంబర్ 4వ తేదీలోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే రెండో విడతలో మంజూరైన 1,704 గృహాలకు వెంటనే మార్కౌట్ ఇవ్వడంతో పాటు, లబ్ధిదారులు నిర్మాణ పనులను ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశలో మంజూరైన ఇళ్లలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను ప్రత్యేకంగా పర్యవేక్షించి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ ఎన్.వై. గిరి సూచించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం ద్వారా అందుతున్న సహాయాన్ని సకాలంలో అందిస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుని సొంతింటి కలను సాకారం చేసే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ (గృహములు), ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ నిర్మల్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని రమేష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి ఆసుపత్రుల్లో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్న ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బాధితులను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు పరామర్శించారు. ఖానాపూర్ మండలం సుర్జాపూర్ గ్రామానికి చెందిన జంగిలి సత్తయ్యతో పాటు సోమర్‌పేట్ గ్రామానికి చెందిన బిక్కు నాయక్ కుమారుడు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గారు వారిని స్వయంగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి బాధితులకు అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్యులను ఎమ్మెల్యే గారు కోరారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## నారాయణ పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు కళలు , క్రీడల్లోనూ ప్రతిభ



**ఖమ్మం, సెప్టెంబర్,2: లోకల్ గైడ్:** ఖమ్మం : నారాయణ పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు కళలు , క్రీడల్లోనూ ప్రతిభ చాటుతూ పాఠశాలకు గర్వకారణంగా నిలుస్తున్నారు . హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి సంగీత , నృత్య పోటీలలో దారా అక్షర గోకుల మరియు రాయబారపు యశశ్రీ భరతనాట్యం విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానం సాధించారు . అలాగే , ఏ సి ఇ పి ఆర్ ఓ ఇన్విటేషన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ రాష్ట్ర స్థాయి పోటీలలో అండర్ - 14 విభాగంలో ఏ. భానుతేజ సిల్వర్ మెడల్ సాధించి మరోసారి తమ ప్రతిభను నిరూపించారు . ఈ విజయాలు విద్యార్థుల క్రమశిక్షణ , కృషి మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది . ఈ సందర్భంగా విజేతలను పాఠశాల ప్రిన్సిపాల్ జి.నవీన్ కుమార్ అభినందించి , భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు . విద్యార్థుల విజయాలు నారాయణ పాఠశాల ఖ్యాతిని మరింత పెంచాయని తెలిపారు .

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే రోహిత్‌రావు





**మెదక్ సెప్టెంబర్ 2 (లోకల్ గైడ్ ) :** పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. బుధవారం మెదక్ మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకులు అందించడంతో పాటు, ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు మెదక్ జిల్లా నాయకులు బండ్ల రమేష్ మెదక్ మండల్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మార్గం నాగరాజు వివిధ గ్రామాల సర్పంచులు తోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జిల్లా సివిల్ సప్లై ఉన్నతాధికారులతో నియోజక వర్గం రేషన్ డీలర్ల సమావేశంలి

**గోడౌన్ నుండి వచ్చే బియ్యం తరుదుదల వల్ల నష్టపోతున్న రేషన్ డీలర్లు..**

**బియ్యం తరుగుదలపై తమను న్యాయం చేయాలని అధికారులకు మొర పెట్టుకున్న డీలర్ల సంఘం నేతలు..**





**లోకల్ గైడ్ న్యూస్ 02 కొందుర్గ్:** రంగారెడ్డి జిలా షాద్ నగర్ నియోజక వర్గంలో నీ స్టేజ్ వన్. డౌన్ నుండి.ప్రతి నెలనియోజక వర్గంలోని 149 రేషన్ దుకాణాలకు ప్రతి రెండు మూడు క్వింటాల. బియ్యం తరుగుదల వస్తుందని చాలా కాలం నుండి. రేషన్ డీలర్లు జిల్లా స్థాయి పౌర సరఫరాల అధికారులకు బియ్యం తరుగుదలను నివారించాలని గ్రామాల్లోని పేద ప్రజలకు సక్రమంగా. బియ్యం పంపిణీ చేయాలంటే గోడౌన్ నుండి వచ్చే బియ్యం తరుగుదలను అరికట్టి. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు వారి విన్నపాలు విన్న జిల్లా పౌర సరఫరాలఅధికారి వనజాత మేడం ,,జిలా డి యం. అధికారులు నేడు నేరుగా షాద్ నగర్ స్టేజ్. ఓన్ గోడౌన్ కు చేరుకొని.అక్కడ రేషన్ డీలర్ల సమస్యలు పూర్తిగా తీర్చే ప్రత్మయత్నం చేశారు.షాద్నగర్ గోడౌన్ అధికారి రాజు కు పూర్తి సమస్యని వివరించి రేషన్ దుకాణాలకు ప్రతి నెల పూర్తి బరువు తో తూకం వేసి బియ్యం బరువుతో కలిపి గోనె సంచి. బరువు ను వేరుగా కలిపి పంపాలని బియ్యం ఎట్టి పరిస్థితులలో తరుగుదల.లేకుండా సరఫరా చేయాలని వారు అక్కడికి అక్కడే తెలిపారు..

ఈకార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు పి వెంకటేష్ , శివకుమార్, లక్ష్మీ నారాయణ....కొందుర్గ్ కొత్తూరు కేశంపేట ఫరూక్ నగర్ ,నందిగామ, జిల్లేడు చౌదరిగూడెం మండలాల రేషన్ డీలర్ల నాయకులు పాల్గొన్నారు..

# సీసీ రోడ్డుతో 11వ వార్డుకు ముస్తాబు

**రూ.కోటి వ్యయంతో 11వ వార్డులో సీసీ రోడ్డులు పనులకు శ్రీకారం**

**ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతాం: పత్యా నాయక్**



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 2:** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా 11వ వార్డులో రూ.కోటి అంచనా వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డులు నిర్మాణ పనులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ శ్రీకారం చుట్టారు. స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ మేనేజర్ ఆంజనేయులు, స్థానిక కౌన్సిలర్ సునీత ప్రశాంత్, కోఆప్షన్ సభ్యులు ఖాదర్, హలీమా బేగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మంగ్లీరాములు తదితరులతో కలిసి పత్యా నాయక్ పనులను ప్రారంభించారు. స్థానిక నాయకులు కరీం, పెద్దయ్య, ఆనంద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్యా నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ ఆమనగల్లు మున్సిపాలిటీని సర్వసుందరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వార్డుల వారీగా అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పత్యా నాయక్ తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ ఆమనగల్లు అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని చెప్పారు.

# పార్టీలో పనిచేసిన వారికి గుర్తింపు

**కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ నూతన ఉపాధ్యక్షుడిగా మల్కాపురం మల్లేష్ ముదిరాజ్ ఎన్నిక**

**ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలి**

**పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి**



**కొత్తూరు సెప్టెంబర్ 02 (లోకల్ గైడ్) :** కాంగ్రెస్ పార్టీని కంచుకోటగా మార్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా పిలుపునిచ్చారు.బుధవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నూతన ఉపాధ్యక్షుడిగా మల్కాపురం మల్లేష్ ముదిరాజ్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్టీలో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని,కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని వారు కోరారు. నిత్య కృషీవలుడు,అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి షాద్నగర్ నియోజకవర్గాన్ని ప్రగతి వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చూపిన మార్గంలో నడుద్దాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబర్ ఖాన్,గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష

**అదనపు కలెక్టర్ విక్టర్**



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 2 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026 ప్రక్రియను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ తెలిపారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్-2026 పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఓటర్లకు నోటీసుల జనరేషన్, నోటీసుల జారీ, విచారణల పురోగతిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు తుది ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో అర్హత లేని, మరణించిన లేదా ఇతర కారణాలతో తొలగించాల్సిన పేర్లను నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నామని అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపు, వివరాల సవరణకు సంబంధించిన ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 5, 6 మరియు 12, 13 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కొత్తగా అర్హత పొందిన వారు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అర్హత లేని లేదా మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపునకు ఫారం-7, ఓటరు పేరు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు, సవరణలకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ విక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, ప్రొ. డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తాగునీటి పథకాన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్షాల కుట్ర.

**- ప్రజల అవసరాలకు మద్దతుగా నిలవాల్సింది పోయి.**

**- వాటిని అడ్డుకోవడం సిగ్గుచేటు**

**- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.**



**లోకల్ గైడ్/తాండూర్:** తాండూర్ పట్టణానికి శాశ్వతంగా తాగునీరు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కాగ్నా తాగునీటి పథకాన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆరోపించారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఆయన సూచించారు. బుధవారం తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజబాల్ రెడ్డి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు.కాగా 18 అంశాలతో కూడిన ఎజెండాపై కౌన్సిల్ సభ్యులు చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషితో తాండూర్ పట్టణానికి శాశ్వతంగా తాగునీరు అందించేందుకు రూ.110 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే తాగునీటి పథకానికి ప్రతిపక్షాలు మద్దతు ఇవ్వాల్సింది పోయి అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటని విమర్శించారు. గత 30 ఏళ్లుగా కాగ్నా నీరు కొడంగల్ ప్రాంతానికి వెళ్తోందని, తాండూర్ తాగునీటి పథకం మరింత మెరుగుపడేలా ప్రభుత్వం ద్వారా అదనపు నిధులు తీసుకొచ్చామని చెప్పారు. తాండూర్‌లో నిర్మించాల్సిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎక్కడికీ వెళ్లలేదని, తాండూర్‌లోనే నిర్మించి చూపిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విద్యా రంగంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏటీసీ (ాుజ) సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించిన అల్పాహార పథకం ఇందుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి విషయంలో కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో కుమ్మక్కై కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత పదేళ్ల పాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీయూ యూనిట్ ఏర్పాటు చేయలేకపోయారని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే కాంట్రాక్ట్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందించడంతో పాటు వారి ఉద్యోగ భద్రతకు కూడా సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కౌన్సిల్ సమావేశాలు ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారాలు కనుగొనే వేదికగా ఉండాలని, విమర్శలు--ప్రతివిమర్శలతో కాలయాపన చేసే వేదికగా మారకూడదని ఎమ్మెల్యే అన్నారు. గతంలో ఎన్నికల సమయంలో శిలాఫలకాలు వేయడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శిలాఫలకాల కంటే అభివృద్ధి పనులకే అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆ అభివృద్ధి పనులు ప్రస్తుతం ప్రజల కళ్లముందే కనిపిస్తున్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ సభ్యుల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుంటూ తాండూర్ పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఆదర్శవంతమైన తాండూర్ పట్టణాన్ని నిర్మించడమే లక్ష్యంగా కౌన్సిలర్లు పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజబాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్‌కు సులువైన రాకపోకలు..
# రింగురోడ్డు, వంతెన నిర్మాణానికి చర్యలు



**ఆదిలాబాద్ ఖానాపూర్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2:** ఖానాపూర్ పట్టణం నుంచి గోదావరి రెండో పుష్కర ఘాట్ వరకు రింగురోడ్డు నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి పనులు చేపడతామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు తెలిపారు. రింగురోడ్డు నిర్మాణంలో భాగంగా బస్టాండ్ సమీపంలోని జనావాసాల మధ్య ఉన్న సదర్‌మట్ కాల్వపై వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులను పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి తీసుకురానున్న రూ.20 కోట్ల నిధుల్లో నుంచి కేటాయిస్తామని చెప్పారు. బుధవారం మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారి ప్రతిపాదిత రింగురోడ్డు, వంతెన నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రజల అవసరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రింగురోడ్డు, సదర్‌మట్ కాల్వపై వంతెన నిర్మాణంతో పట్టణ ప్రజలతో పాటు గోదావరి రెండో పుష్కర ఘాట్‌కు వెళ్లే భక్తులకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. నిర్మాణ పనులకు సంబంధించిన ప్రతిపాదనలు, అంచనాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి వెంటనే పంపించాలని అధికారులను ఆదేశించారు. ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు పేర్కొన్నారు.

## గుప్త నిధుల పేరుతో మోసాలకు పాల్పడేందుకు ప్రయత్నించిన నలుగురు అరెస్ట్

ఉట్నూర్ కోటలో గుప్త నిధుల కోసం తవ్వకాలకు యత్నం

4 సెల్‌ఫోన్లు, ఆయుర్వేద మందులు/వస్తువులు, కారు స్వాధీనం

ఉట్నూర్ ఎస్హెచ్ఓ జి విజయ్



ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 2 : ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపి, వాటికి సంబంధించిన వీడియోలను చూపిస్తూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని ఉట్నూర్ ఎస్హెచ్ఓ గుంపుల విజయ్ తెలియజేశారు. వివరాలలో సోమవారం ఉట్నూర్ మండలం కొత్తగూడ చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో జన్నారం వైపు నుంచి ఉట్నూర్ వైపు వస్తున్న మహీంద్రా ఆఖు 500 వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో నలుగురు వ్యక్తులు ఉన్నారు. అనుమానాస్పదంగా ఉన్నటువంటి వారిని, వారి సెల్‌ఫోన్లను పరిశీలించగా భూమిని తవ్వుతున్న వీడియోలు గుర్తించడంతో పోలీసులు విచారించారు. విచారణలో వారు గత కొంతకాలంగా గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. ఉట్నూర్ కోటలో గుప్త నిధులు ఉన్నాయని నమ్మించి, తవ్వకాలకు సంబంధించిన వీడియోలను చూపిస్తూ కొంతమంది వ్యక్తులను మోసం చేసి వారి నుంచి డబ్బులు పొందాలనే ఉద్దేశంతో ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అదేవిధంగా తమ వద్ద ఉన్న ఆయుర్వేద మందులు/వస్తువులను వివిధ ఆరోగ్య సమస్యలకు ఉపయోగపడతాయని నమ్మించి డబ్బులు తీసుకునేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు: A1 కెమెర కిషన్ (50) -- ముత్యంపల్లి, కాసిపేట మండలం, మంచిర్యాల జిల్లా A2 దుర్గం లింగయ్య (53) -- కొత్తవారిపేట, కాసిపేట మండలం, మంచిర్యాల జిల్లా A3 దుర్గం ప్రవీణ్ (27) -- కొత్తవారిపేట, కాసిపేట మండలం, మంచిర్యాల జిల్లా A4 దాసరి యసుబాబు (58) -- సిద్దిపేట జిల్లా స్వాధీనం చేసుకున్న వస్తువులు: 4 సెల్‌ఫోన్లు -- ఆయుర్వేద మందులు/వస్తువులు ఒక మహీంద్రా ఆఖు 500 కారు నిందితులను అదుపులోకి తీసుకుని స్వాధీనం చేసుకున్న వస్తువులతో సహా ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. గుప్త నిధులు ఉన్నాయంటూ నమ్మించి ప్రజలను మోసం చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి మోసపూరిత ప్రచారాలను నమ్మవద్దని పోలీసులు సూచించారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా....

జనసేనలోకి నాగ స్రవంతి ....

సెప్టెంబర్ 5న ఇల్లందులో జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు పర్యటన

జనసేనలో భారీ సంఖ్యలో చేరనున్న పవన్ కళ్యాణ్ అభిమానులు



ఇల్లందు: స్థానిక సిపిస్సి బస్తీ కమ్యూనిటీహాల్ నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో నాగ స్రవంతి మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున ఇల్లందు ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆమె వృత్తిగత కారకారణాల రీత్యా కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉన్నని.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏపీలో చేపట్టిన అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలకు ఆకర్షితురాలై, ఆగస్టు 8న ఆయన సమక్షంలో జనసేన పార్టీలో చేరినట్లు ఆమె వెల్లడించారు.పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నేను ఏజెన్సీ ప్రాంతలో మీదిపురంపేట గ్రామంలోని పాఠశాల మరియు ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు నాగ స్రవంతి తెలిపారు. సెప్టెంబర్ 5వ తేదీన జరగనున్న ఇల్లందు నియోజకవర్గ స్థాయి కార్యక్రమానికి తెలంగాణ మాజీ హెల్త్ డైరెక్టర్, జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి జనసైనికులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులందరూ పెద్ద ఎత్తున హాజై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసే నాయకులు మద్ది సాయి కుమార్ బన్ను రవిష్, , శ్రావణ్ కుమార్, ముత్యాల వీరబ్రహ్మం, యాకుబ్ , హేమంత్, పాయం శాంతిరాజ్, శ్రావణి, హైమావతి, మధు, కురాకుల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు


### తాటి మెడికల్ రాజును ఫోన్ ద్వారా పరామర్శించిన షబ్బీర్ అలీ



కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 2 లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన బీజేపీ కార్యదర్శి సభ్యులు తాటి మెడికల్ రాజు మాజీ ఎంపీటీసి కుటుంబంలో చోటుచేసుకున్న తీవ్ర విషాదం స్థానికంగా కలచివేసింది. మెడికల్ రాజు స్వయానా సోదరుడు తాటి శ్రీనివాస్ ఆకాల మరణం చెందారన్న వార్త తెలుసుకున్న ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ క్రమంలో ఆయన సోమవారం నేరుగా తాటి మెడికల్ రాజుకు, కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. సోదరుడి ఆకస్మిక మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని ఆయన ఓదార్చారు. శ్రీనివాస్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడు ఆ కుటుంబానికి తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.కాగా, అంతకుముందు జిల్లా టీజేపీ అధ్యక్షులు సునీల్, కోశాధికారి శ్రీధర్, రామారెడ్డి టీజేపీ సభ్యులు ఎల్లయ్య, నవీన్, భైరయ్య, రామ్మూర్తి తదితరులు నేరుగా మండల కేంద్రంలోని మెడికల్ రాజు నివాసానికి వెళ్లి పరామర్శించిన విషయం తెలిసిందే. తాజాగా రాష్ట్ర స్థాయి నాయకులు స్వయంగా ఫోన్ చేసి పరామర్శించడం పట్ల టీజేపీ నాయకులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంతాప కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

## హైదరాబాద్ లో అంకురా-- న్యూ హారిజన్స్ బాలల అభివృద్ధి కేంద్రాలు ప్రారంభం....





లోకల్ గైడ్ గచ్చిబౌలి : చిన్నారులకు సమగ్ర అభివృద్ధి సేవలు అందించేందుకు అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ & చిల్డ్రన్, న్యూ హారిజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా గచ్చిబౌలి, కేపీహెచ్‌బీ యూనిట్లలో ఏర్పాటు చేసిన నూతన బాలల అభివృద్ధి కేంద్రాలను ప్రముఖులు అల్లు స్నేహా రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అంకురా హాస్పిటల్స్ ఎండీ డా. కృష్ణ ప్రసాద్ రావు వున్నం, న్యూ హారిజన్స్ వ్యవస్థాపకులు డా. సమీర్ దల్వాయి పాల్గొన్నారు. 2003లో ముంబైలో ప్రారంభమైన న్యూ హారిజన్స్ సంస్థ ఆటిజం, ఏ డీ ఎచ్ డీ , సెరెబ్రల్ పాల్సీ, డౌన్ సిండ్రోమ్ తదితర అభివృద్ధి సంబంధిత సమస్యలు ఉన్న చిన్నారులకు ప్రత్యేక సేవలు అందిస్తోంది. ఈ భాగస్వామ్యంతో డెవలప్‌మెంటల్ పీడియాట్రిషియన్లు, స్పీచ్ థెరపిస్టులు, సైకాలజిస్టులు, ఫిజియోథెరపిస్టుల సేవలు ఒకే వేదికపై అందుబాటులోకి రానున్నాయి. చిన్నారుల శారీరక, మానసిక, భావోద్వేగ అభివృద్ధికి అవసరమైన సేవలను ఒకే చోట అందించడమే కేంద్రాల ప్రధాన లక్ష్యమని ఈ కేంద్రాలు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## "అంబేద్కరా.. మా ఆకలి బాధలు తీర్చవయ్యా!"

9 నెలలుగా జీతాలు లేక మున్సిపల్ కార్మికుల ఆవేదన



ఖమ్మం జిల్లా ప్రతినిధి కల్లూరు సెప్టెంబర్ 02 : లోకల్ గైడ్: తొమ్మిది నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మున్సిపాలిటీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి మొరపెట్టుకున్నారు. నిరవధిక సమ్మెలో భాగంగా ఐదో రోజు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. "అంబేద్కరా.. మా ఆకలి బాధలు తీర్చవయ్యా" అంటూ కార్మికులు నినాదాలు చేస్తూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ.. ఈ నెల 16వ తేదీ నుంచి మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె చేపడుతున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలను పలుమార్లు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరినా ఫలితం లేకుండా పోయిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో తొమ్మిది నెలలుగా జీతాలు అందక కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ జీతాలను విడుదల చేసి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపాలిటీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెకేటియాల్, నాయకులు సుజాత, రాము, మనోజ్, జగతి, అర్జున్, జగదీష్, దామాల దయాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల, జీజీహెచ్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి

ఈ నెల 17న నర్సింగ్ కళాశాల, హాస్టల్, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

సింగూర్ కాలువల లైనింగ్, కట్ట మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలి

మంత్రి దామోదర రాజనర్సింహ



లోకల్ గైడ్/ సంగారెడ్డి: జిల్లాలో వైద్య, ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్), నర్సింగ్ కళాశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలను కల్పించి ప్రజలకు, విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అధికారులను ఆదేశించారు.బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ మెడికల్ కళాశాల, సంగారెడ్డి, జోగిపేట నర్సింగ్ కళాశాలలు, ఆర్అండ్‌బీ, నీటిపారుదల శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, అందుబాటులో ఉన్న పరికరాలు, నిర్వహణ, పెండింగ్ పనులు, భవిష్యత్ అవసరాలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, గర్ల్స్, బాయ్స్ హాస్టళ్లలో అవసరమైన సౌకర్యాలు, పరికరాలు, చేపట్టాల్సిన అదనపు పనులపై కళాశాల ప్రిన్సిపాల్‌ను మంత్రి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసానికి అనుకూలమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. జీజీహెచ్‌లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, వాటి నిర్వహణ, భవన నిర్వహణ, రోగుల సంరక్షణ, పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల, హాస్టళ్లు, జీజీహెచ్‌కు సంబంధించిన వార్షిక నిర్వహణ అవసరాలను కళాశాల ప్రిన్సిపాల్, జీజీహెచ్ అధికారులతో సమన్వయం చేసుకుని, ఒక్కో అంశాన్ని గుర్తించి అవసరమైన పనులకు ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను ఆదేశించారు. జీజీహెచ్ భవన నిర్వహణ, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, బయోమెడికల్ వేస్ట్ నిర్వహణ, మెడికల్ కళాశాల శానిటేషన్, సెక్యూరిటీ, ఎస్‌టీపీ నిర్వహణ, పీజీ గర్ల్స్ హాస్టల్, ఆడిటోరియం తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.మెడికల్ కళాశాల, జీజీహెచ్ నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న అన్ని ఏజెన్సీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పనుల నిర్వహణపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని వైద్య పరికరాలకు సంబంధించిన పూర్తి వివరాలు, వాటి పనితీరు, మరమ్మతులు, అవసరమైన అదనపు పరికరాలపై సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాల వివరాలను తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు నిరంతరాయంగా, నాణ్యతా ప్రమాణాలతో అందించాలని సూచించారు. మెడికల్ కళాశాలలో ఆడిటోరియం నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని కళాశాల ప్రిన్సిపాల్‌ను మంత్రి ఆదేశించారు.సంగారెడ్డి, జోగిపేట నర్సింగ్ కళాశాలల అభివృద్ధి పనులు, నర్సింగ్ హాస్టల్ పురోగతి, విద్యార్థుల సంఖ్య, టీచింగ్ ఫ్యాకల్టీ, అవసరమైన పరికరాలు, వసతి సౌకర్యాలు తదితర అంశాలపై సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లను మంత్రి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన పరికరాలు, మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేలా నర్సింగ్, మెడికల్ కళాశాలల్లో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ నెల 17న సంగారెడ్డి నర్సింగ్ కళాశాల, నర్సింగ్ హాస్టల్, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవితో జిల్లాలో పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పీహెచ్‌సీలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తదితర వైద్య సంస్థలపై మంత్రి సమీక్షించారు. ఆయా ఆసుపత్రుల్లో మిగిలిన చిన్నచిన్న పనులు, పరికరాల ఏర్పాటు, సిబ్బంది, ఇతర అవసరాలను వెంటనే పూర్తి చేసి ఈ నెలాఖరులోగా ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులతో సింగూర్ ప్రాజెక్టు పరిధిలోని కాలువల లైనింగ్ పనులు, కట్ట మరమ్మతులు, ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్‌ఫ్లో, డెడ్ స్టోరేజ్, సగటు నీటిమట్టం, నీటి నిల్వ సామర్థ్యం, పూడికల పనులు, ఇంకా అవసరమైన నిధులపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. కాలువల లైనింగ్, కట్ట మరమ్మత్తు పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన ఆస్తుల ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి సంరక్షించాలని సూచించారు. కాలువల పరిరక్షణకు అవసరమైన చర్యల్లో భాగంగా పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. కాలువల పనులు, అవసరమైన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపించి అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనులన్నీ త్వరితగతిన పూర్తయ్యేలా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, మెడికల్ , నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఆర్అండ్‌బీ, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకులు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించాలి

అర్హులైన రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలి

అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎస్.వై. గిరి






కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 2 లోకల్ గైడ్ : కామారెడ్డి కలెక్టరేట్‌లో జూన్ 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎస్.వై. గిరి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళిక పురోగతిని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ సమీక్షించారు. వ్యవసాయ రంగానికి మరింతగా రుణాలు అందించాలని, పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేయడంతో పాటు అర్హులైన రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగానికి నిర్దేశించిన రుణ లక్ష్యాలను కూడా నిర్ణీత సమయంలో సాధించాలని సూచించారు.ఎన్నీ యాక్షన్ ప్లాన్, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల పథకం, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాల కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి అర్హులకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బ్యాంకు అనుసంధానాన్ని మరింత పెంచడంతో పాటు మంజూరైన రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లకు సూచించారు.బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని రెవెన్యూ కేంద్రాలను గుర్తించి, అవసరమైన ప్రాంతాల్లో కొత్త బ్యాంకు శాఖలు లేదా బ్యాంకింగ్ కరస్పాండెంట్ పాయింట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖాతాదారుల పునకేవైసీ కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు.జిల్లాలోని గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ శాశ్వత భవన నిర్మాణానికి కనీసం ఒక ఎకరం స్థలం కేటాయించే అంశంపై సమావేశంలో సానుకూలంగా చర్చించారు.సమావేశంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్, భారతీయ రిజర్వ్ బ్యాంకు ప్రతినిధి, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి

సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్స్, అభ్యంతరాలు దాఖలు చేసుకోవాలి

అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగస్వామి కావాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



లోకల్ గైడ్/ సంగారెడ్డి : భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగు తున్నందున, అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, ఓటరు జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.ఎస్ఐఆర్ షెడ్యూల్‌లో భాగంగా 2026 ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని తెలిపారు. ముసాయిదా జాబితాలో తమ పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు, మార్పులు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే నిర్ణీత గడువులోగా సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) వద్ద క్లెయిమ్స్, అభ్యంతరాలు దాఖలు చేయాలని కోరారు. క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు గడువు సెప్టెంబర్ 16 వరకు ఉందని తెలిపారు. అర్హత కలిగిన పౌరులు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు, వివరాల సవరణ తదితర అంశాలకు సంబంధించిన క్లెయిమ్స్, అభ్యంతరాలను సంబంధిత ఈ ఆర్ ఓ వద్ద నిర్దేశిత విధానంలో సమర్పించవచ్చని పేర్కొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా స్వీకరించిన క్లెయిమ్స్, అభ్యంతరాల జాబితాలను ప్రజల సమాచారార్థం అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత ఈ ఆర్ ఓ ల ఈ జాబితాలను వారానికి ఒకసారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందజేస్తారని పేర్కొన్నారు. జాబితాలో చేర్చిన ఏదైనా క్లెయిమ్‌పై అభ్యంతరం ఉన్న పౌరులు నిర్దేశిత విధానాన్ని అనుసరించి సంబంధిత ఈ ఆర్ ఓ ను సంప్రదించవచ్చని తెలిపారు.క్లెయిమ్ లేదా అభ్యంతరంపై సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ( ఈ ఆర్ ఓ ) తీసుకున్న నిర్ణయంపై సంతృప్తి చెందని వారు మొదట అప్పీల్ అధికారిగా జిల్లా మేజిస్ట్రేట్ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, మొదటి అప్పీల్ అధికారి ఇచ్చిన నిర్ణయంపై సంతృప్తి చెందని వారు రెండవ అప్పీల్ అధికారిగా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ( సి ఈ ఓ ) కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించిన సమాచారం ప్రతి అర్హత కలిగిన పౌరుడికి చేరేలా ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు.అర్హత కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని, అవసరమైతే చేట క్లెయిమ్ లేదా అభ్యంతరాలను నిర్దేశిత గడువులోగా దాఖలు చేసుకుని ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.

## ఘనంగా వైఎస్ఆర్ 17వ వర్ధంతి వేడుకలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైయస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ వైయస్ఆర్ ప్రజల కష్టాలను తెలుసుకోవడానికి పాదయాత్ర చేసిన నాయకుడని,అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కష్టాలకు పరిష్కారం చూపిన ప్రజా నాయకుడని అందుకే వైయస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు1,500కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టి రైతులు,కూలీలు, పేదలు,మహిళలు,యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారని,ఆ పాదయాత్ర వైయస్ఆర్ రాజకీయ ప్రయాణంలో కీలక మలుపుగా నిలిచిందని అన్నారు.2004లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్14వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైయస్ఆర్ 2009లో మరోసారి కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించిన గొప్ప నాయకుడు అని అన్నారు.సాగునీటి విస్తరణ కోసం జలయజ్ఞం కింద అనేక భారీ, మధ్యతరహా,చిన్నతరహా నీటిపారుదల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని,వ్యవసాయ రంగం,గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిన వైయస్ఆర్ పాలనలో రైతు సంక్షేమం ప్రధాన అంశంగా నిలిచిందని,పేదల ఆరోగ్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేద కుటుంబాలకు ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించే వ్యవస్థను తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.108,104,పెన్షన్ పెంపు మహిళా సాధికారిక పథకాలు, పావలా వడ్డీ రుణాలు ఇందిరమ్మ ఇళ్ల పథకం,రైతులకు సాగునీటి సరఫరా లాంటి పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసిసి మంచిర్యాల జిల్లా కన్వీనర్ దేవసాని ఆనంద్,ఎస్ఐఆర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ భూసా,వాజిద్,అలీ,యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్



తుర్కపల్లి, సెప్టెంబర్ 02 (లోకల్ గైడ్) : తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి బి జి రామ్ జి పథకం లో భాగంగా 10 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జిట్ట బాలకృష్ణ, వార్డు సభ్యులు పాల హరీష్, గుండ రజని ప్రభాకర్, నల్ల రాజు, గుండి రాజు, దాసబోయిన నవీన్, కొండబోయిన పావని పరమేష్, దాసబోయిన రాణి పోచయ్య, దేవరుప్పుల ఐలయ్య, దేవరుప్పుల మల్లేష్, వీరం రాజయ్య,గొప్ప కొండల్ రెడ్డి, గుండి ఉప్పలయ్య, పాల బాల్ శెట్టి, దాసబోయిన ఉపేందర్,ఎద్దు నరేష్, ఎరుకల లింగమ్మ, సత్తమ్మ,గొప్ప లక్ష్మి, కనకమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎరుకల స్వామి గౌడ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌తో వ్యక్తి ప్రాణాలు కాపాడిన వైద్య దంపతులు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్12వ డివిజన్ పరిధిలోని గర్మిళ్ల ప్రాంతంలో మల్లేష్ అనే వ్యక్తి బైక్‌పై వెళ్తుండగా అకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో రోడ్డుపై ఒక్కసారిగా కుప్పకూలిపోయారు.అదే సమయంలో ఆయన వెనుక కారులో వస్తున్న వైద్య దంపతులు డాక్టర్ ఎగ్గన శ్రీనివాస్,డాక్టర్ సునీత లు వెంటనే స్పందించి ఆయనకు యుద్ధ ప్రాతిపదికన సీపీఆర్ చేసి మల్లేష్ ప్రాణాలను కాపాడారు.సకాలంలో స్పందించి ఓ నిండు ప్రాణాన్ని నిలబెట్టిన వైద్య దంపతుల మానవత్వం అందరి ప్రశంసలు అందుకుంది.అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ఎంత కీలకమో మరోసారి నిరూపితమైందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా వైద్య దంపతులను బీజేపీ కార్పొరేటర్లు ముఖేష్ గౌడ్,కస్తూరి నాగరాజు, బొల్ల అనిత,సత్యం అభినందించి ఘనంగా సత్కరించారు.


Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499